శ్రీమతే నారాయణాయ నమః



శ్రీమతే రామానుజాయ నమః

69 సం॥ల నుండి భగవద్బంధువులు ఆదరిస్తున్న...

ఆధ్యాత్మిక మాసపత్రిక

# భక్తినివేదన








సంపుటి 69

ఏప్రియల్ 2015
శ్రీమన్మథనామ సంవత్సర చైత్రమాసము

సంచిక - 1

## ముఖచిత్ర పరిచయము

### శుభాహ్వానము

శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామివారి శతాబ్ది సందర్భంగా శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామివారు ప్రతిష్ఠించి, అర్పించిన దేవాలయమే ఈ "దివ్యసాకేతం".

అన్ని దివ్యదేశాలనుండి సేకరించిన మట్టితో నిర్మితమైన ఇక్కడి రంగనాథుని సందర్శిస్తే అన్ని దివ్యదేశాలు సందర్శించినంత పుణ్యం లభించేట్లు చేసారు మన శ్రీస్వామివారు. ఇక్కడ ప్రదక్షిణ గావిస్తే 108 దివ్యదేశాలని ఒక్కసారిగా ప్రదక్షిణ చేసే ఫలితాన్ని అందించారు.

క్రమంతప్పక, నిత్యం యథావిధిగా జరిగే ఇక్కడి కార్యక్రమాలు, తిరునక్షత్రాలు, తిరుమంజనాలు, నిత్యకళ్యాణాలు, నిత్య సుదర్శన హోమాలు ఇలా ఎప్పుడూ కార్యక్రమాల పరంపరగా సాగే ఇలాంటి దేవాలయంలోని బ్రహ్మోత్సవాల సందర్శన వైకుంఠంలో మనం చేయలేని స్వామికి ఇక్కడి వైకుంఠనాథునికి చేసుకునే భాగ్యాన్ని కలిగించారు.

దివ్యసాకేత రామునికి ఇప్పటికి 5నిండి 6వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఏప్రియల్ 27 నుండి మే 3వరకు జీవా ప్రాంగణం, శ్రీరాంనగర్‌లో వార్షిక మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. భగవద్బంధువులకు స్వాగతం పలుకుతోంది దివ్యసాకేతం. ప్రస్తుత ముఖచిత్రం దివ్యసాకేత రామునిది.

వ్యవస్థాపకులు
పరమహంస పరివ్రాజకాచార్య
శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ
రామానుజ జీయరుస్వామివారు

సంపాదకులు
శాస్త్రరత్నాకర, శాస్త్రవిద్వన్మణి
శ్రీఉ.వే.శ్రీమాన్ డా॥ S.V. రంగరామానుజాచార్యులు

ఉప సంపాదకులు
శ్రీమతి డా॥ T.K. చూడామణి

D.T.P & Design by:
పరిశోధనాలయం - సీతానగరం.
పరిశోధన-ప్రకాశన విభాగం
జీవా - శ్రీరాంనగర్

చందావివరాలు :-
సంవత్సరచందా రూ.225/-
విదేశాలకు సంవత్సరచందా $30/-

మీ సేవలో....
భక్తినివేదన, సీతానగరం - 522 501,
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 08645 272929.
E-mail : **jetsitanagaram@yahoo.com**
Internet : www.chinnajeeyar.org

## విషయసూచికా

| | |
|---|---|
| కాలస్వరూపుడైన భగవానునికి అక్షర నీరాజనం (సంపాదకీయం) | 4 |
| కళ్యాణ శ్రీనివాస వైభవం | 5 |
| శ్రీభాష్య మంగళాచరణ శ్లోకము | 6 |
| శ్రీరామానుజ శతకమ్ | 6 |
| నమ్మాళ్వార్ల కృష్ణానుభవము | 7 |
| అమ్మా! మన్నుతినంగనే శిశువనో! | 8 |
| యథార్థవిద్య | 8 |
| సత్కథా కాలక్షేపం | 9 |
| మాస పంచాంగం | 11 |
| సుందరకాండము శ్రీరామపరతత్త్వ నిరూపణము | 12 |
| ఇరామానుశ నూత్తందాది | 14 |
| శ్రీహరి క్షమాగుణ వైభవము | 15 |
| మత్స్యావతార ప్రశస్తి | 16 |
| ఎంబార్ ముక్తకము | 17 |
| సకల జీవ సంజీవనము | 19 |
| నేర్చుకుందామా! | 20 |
| అహోభారతం | 21 |
| ఉపనిషత్ కథలు - 3 | 23 |
| శ్రీవేంకటాచల 'చిత్రే'తిహాసమాల | 25 |
| శ్రీరామానుజ చిత్రకథ | 27 |
| స్వర్ణోత్సవ చిత్రాలు | 31 |
| ఆళ్వార్ల వైభవము | 34 |
| ప్రచారవార్తలు | 36 |
| వికాసదర్శిని | 47 |
| ఆరోగ్యవికాస్ | 51 |
| పరమపదవార్తలు | 53 |
| మెదడుకు మేత | 54 |

*Printed & Published by* : H.H. Tridandi Chinna Srimannarayana Ramanuja Jeeyar Swamiji on behalf of **Jeeyar Educational Trust**
*Printed & Published at* : **Srijman Printers & processors** : C/o JET, Sitanagaram - 522 501, Guntur Dist., Andhra Pradesh.
*Editor* : Sriman **S.V. Rangaramanujacharyulu** S/o. Lakshmanacharyulu, JIVA, Sriramnagar, Shamshabad, R.R.Dist. Andhra Pradesh.

# కాలస్వరూపుడైన భగవానునికి అక్షర నీరాజనం

సంపాదకీయం

భారతీయులు జరుపుకొనే ఏపండుగైనా కాలంతో ముడిపడి, ఉత్తమసందేశాన్ని ఇచ్చేదిగా ఉంటుంది. దసరా, సంక్రాంతి, జన్మష్టమీ, శ్రీరామనవమి ఆయా ప్రశస్త కాలాలతో సంబంధించి ఉన్నవే. ఇక్కడ ఆరాధింపబడే దైవతతత్త్వంతోపాటు ఆదైవత తత్త్వానికి చెందిన ఒక రూపమైన కాలంకూడా స్మరింపబడుతుంది. మనుష్యమానంలో సంవత్సరం అనేది ఒక ప్రశస్త కాలమానం అయితే దానికారంభం 'ఉగాది' అని పంచాంగకర్తలు వ్రాస్తున్నారు. 'ఉగాది' అంటే 'యుగాది', యుగాది సృష్టికి ఆరంభం. సృష్టి అనేది ప్రకృతి పరిణామానికి నాంది. అలాంటి ప్రకృతి పరిణామంలోని అందాలను పరిణామ క్రమంలోని వికాసాన్ని మనం చూచే కాలమే చైత్రమాసం. ఈ మాసాన్నే వైశాఖంతో కలిపి వసంత ఋతువు అని వ్యవహరిస్తున్నాం. ఫాల్గుణమాసంలో చెట్లు ఆకులురాల్చి మోడువారిన దశనుండి పుష్పించి, చిగిర్చి క్రమంగా ఫలోన్ముఖమైన దశ వసంత ఋతువుతో ఆరంభమవుతుంది. కనుకనే చైత్ర ఆరంభంలో చతుర్ముఖ బ్రహ్మ సృష్టి ఆరంభించాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ సంవత్సరం వసంతునికి మిత్రుడైన మన్మథుని పేరుతో వ్యవహరింపబడుతోంది. వసంతము, శరత్ అనేవి ఋతుక్రమంలో నిర్మలత కలిగి, మనస్సును ఉల్లాసరిచే కాలాలు. ఈ కాలాలలో ప్రాణుల మనస్సుల్లో భోగప్రవణత, సుఖానుభవ కామన విజృంభించడం సర్వ సాధారణం. కనుక శరత్ వసంతాలు రెండింటిని యముని కోరలని నిర్దేశించాయి పురాణాలు. ఆకోరలలో చిక్కుకోకుండా ఉండటం కోసం మనస్సు పోకడలను నియమించి, జీవన విధానాన్ని క్రమబద్ధం చేసుకోవడంకోసం నవరాత్రోపాసనలు జరుపుకుంటారు. వసంత నవరాత్రాలకు ఒక విశేషం ఉంది. ఇవి శ్రీరామనవమి వరకు సాగుతాయి కనుక శ్రీరామ ఉపాసన, రామాయణ పారాయణాదులద్వారా విశేషంగా సాగుతుంది. కాలగతి మహిమను లోకానికి చాటినవాడు శ్రీరామచంద్రుడు. కాలం ఎవరికైనా అనివార్యమని, కాలంవలన ఏర్పడే పరిణామాలు ఎవరైనా అనుభవించక తప్పదని రాముడు ప్రతిబోధించాడు.

**నకర్తాకస్యచిత్ కశ్చిత్ నియోగే నాపిచేశ్వరః ।**
**స్వభావే వర్తతే లోకః తస్యకాలః పరాయణం ॥**
**నకాలఃకాలమత్యేతి నకాలః పరిహీయతే ।**
**స్వభావంచ సమాసాద్య నకశ్చిదతివర్తతే ॥**
**నకాలస్యాస్తి బంధుత్వం న హేతుర్నపరాక్రమః ।**
**నమిత్ర జ్ఞాతి సంబంధః కారణం నాత్మనో వశః ॥**
**కింతుకాల పరిణామో ద్రష్టవ్యస్సాధు పశ్యతా ।**

దేనికీ ఎవడూ కర్తకాదు. ఎవడూ మరొకనికి నియామకుడు కాదు ఈలోకమంతా దాని స్వభావాన్ని అనుసరించి ప్రవర్తిస్తుంది. దానికి కాలమే పరాయణం. కాలము కాలగతిని దాటదు. కాలానికి ఏ లోటు లేదు. తమ తమ స్వభావాన్ని పొంది ఏ ఒకటి దాన్ని దాటలేదు. కాలానికి బంధుత్వం లేదు. ఏ నిమిత్తాన్ని అపేక్షించదు. పరాక్రమాదులు, దానికి నిమిత్తం కాదు. మిత్రులు, జ్ఞాతులు, మొదలైన సంబంధాలేవి కాలానికి నియామకాలు కావు. కాలానికి చెందిన కారణం ఏది మన వశం లో లేదు. కేవలం కాల పరిణామాన్ని మంచిని కోరినవాడు, వీక్షించటం తప్ప ఏమీ చేయలేదు. అంతేకాదు. ధర్మము, అర్థము, కామము, మొదలైన పురుషార్థాలన్నీ, కాలక్రమం వల్లనే ఏర్పడతాయి. **ధర్మశ్చార్థశ్చ కామశ్చ, కాలక్రమ సమాహితాః** అని రాముడంటాడు. ఈ మాటను బట్టి ఈప్రాకృతిక జగత్తులో జరిగే అన్ని పరిణామాలకు కారణం కాలం ఒక్కటే. పుట్టుక, నిలకడ, ఉనికి, వృద్ధిక్షయాలు, మార్పులు, నాశనము, ఇవన్నీ కాలగతిలోని విభిన్న దశలు. కనుకనే కాలాన్ని దైవస్వరూపంగా మన పెద్దలు అభివర్ణించారు. దైవం అనుల్లంఘనీయం (దాటరానిది) అయినట్లే, కాలం కూడా అనూల్లంఘనీయమే. భగవచ్ఛాసనం ఏదైనా, కాల మూలంగానే ప్రకృతిపై తమ ప్రభావాన్ని చూపిస్తుంది. ఎండలు, వానలు, వాయువిలయాలు, సముద్రపుపొంగులు, భూకంపాలు, గ్రహశకలాల పతనం, ప్రాణుల సుఖదుఃఖాలు, ఇవన్నీ కాలం చేతనే నియమింపబడుతూ ఉంటాయి. కనుక, ఉగాది పర్వముఖంగా తెలుగువారు కాలోపాసనను ఆరంభిస్తారు. కాలగతిని, లభించే రుచులను, సమ్మిళితంచేసి ఆస్వాదిస్తారు. ఈ ఋతులకు చేదు, నాయకత్వాన్ని వహించడం విశేషం. వేపపువ్వులోని చేదు తనం, క్రొత్తచింతపండులోని పులుపు, క్రొత్తబెల్లంలోని తీపి, నేతిలోని కమ్మదనం, ఇవన్నీ కలసి, ఉగాది పచ్చడై, ప్రాణుల జీవన విధానంలోని, కష్టసుఖాల కలయికలను, వివిధానుభవాల, వైచిత్రిని, మనముందు ఉంచుతుంది. కాలాన్ని దైవ నిర్ణయంగా విశ్వసించి, ఆరాధించి, దైవానుగ్రహాన్ని పొందుదాం. పంచాంగ కర్తలు వ్రాసిన సంవత్సర ఫలాలను తెలుసుకొని, కృంగు పొంగులకు లొంగకుండ ధైర్యంతో, ముందుకు సాగుదాం. ఈ సంవత్సరంలో మన పెద్దలు ఏర్పరచిన శాంతిసుందరంలాంటి, కార్యక్రమాల గురించి, తెలుసుకొని, అన్వయించి, శుభసంతతులను పొందుదాం. భక్తినివేదన మన పాఠకులకు, అభిమానులకు, మన్మథనామ సంవత్సర శుభకామనలు అందిస్తోంది.

**వేంకట రంగరామానుజాచార్య**

# కళ్యాణ శ్రీనివాస వైభవం

(మైహోమ్స్ కంస్ట్రక్షన్స్, మహాశక్తి సింమెంట్స్ మొదలైన మహాసంస్థలను స్థాపించినవారు, జీవాప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నవారు, అయిన శ్రీమాన్ డా॥ రామేశ్వరరావు–శ్రీకుమారి దంపతులు చేస్తున్న ఆధ్యాత్మిక ప్రచారం విశేషంగా చెప్పదగినది. వారు చేసిన ప్రతి నిర్మాణంలోను తప్పనిసరిగా ఆగమ విధాన సిద్ధమైన సుందరమైన ఆలయం ఉండి తీరుతుంది. ఇదే క్రమంలో మేళ్ళచెర్వులోని సిమెంట్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో శ్రీ, భూ, గోదా సమేతుడైన కళ్యాణ శ్రీనివాసుని ఆలయాన్ని నిర్మించి, బ్రహ్మోత్సవాంగంగా 14.03.2015 ఉదయం పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారు మంగళాశాసనాలతో ప్రత్యక్ష పర్యవేక్షణలో కళ్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఆ సందర్భంగా భక్తినివేదన సంపాదకులు, జీవా డైరెక్టర్, శాస్త్రరత్నాకర, శాస్త్రవిద్వన్మణి డా॥ ఎస్.వి రంగరామానుజాచార్యస్వామి ఈ క్రింది శ్లోకాలను స్వామి సన్నిధిలో సమర్పించారు.)

**శ్లో॥ కళ్యాణ శ్రీనివాస! ప్రదిశ శుభమతిం విశ్వకళ్యాణ దీప్త్యై ।**
**శ్రీగోదా భూమిదేవీ పరికలితతనుః సర్వ సంసేవ్యరీతిః ।**
**రామస్త్వం కృష్ణభావ ప్రకటిత మహిమా, దార సన్మాత్రభీష్టం**
**ప్రాపయ్యాత్మానమత్ర ప్రాకటయ ఇతి ప్రీతితః సంస్మరామః ॥**

ఓ కళ్యాణ శ్రీనివాసా! ఈ ప్రపంచానికి కళ్యాణం ప్రకాశించేలా మాకు మంచి ఆలోచనను ఇవ్వు. శ్రీదేవి, భూదేవి, గోదాదేవులతో కూడి అందరికీ సేవించదగిన రీతిలో అనుగ్రహిస్తున్న నీవు రాముడవు. కృష్ణునిగా నీ మహామహిమను ప్రకటించావు. రామావతారంలో నీ పత్ని అయిన సీతమ్మకిచ్చిన మాటను, కృష్ణావతారంలో యశోదకిచ్చిన మాటను నెరవేర్చడానికి ఈ భూమిమీద నీవు శ్రీనివాసునిగా అవతరించావని ప్రీతితో పురాణగాధను స్మరిస్తున్నాం.

**శ్లో॥ రామత్వే సీతయాత్వం ప్రవిమలమనసా ప్రార్థితో వేదవత్యాః**
**పాణేః సంగ్రాహణేచ్ఛా కుతుకిత సుధియా తద్వచో మానయిత్వా।**
**శ్రీమత్ కృష్ణావతారే పరిణయ విభవంద్రష్టుకామాం యశోదాం**
**సమ్మాన్య శ్రీనివాసో ననువిభవవపుః భ్రాజసే త్వద్విభూత్యామ్ ॥**

స్వామీ! నీ రామావతారంలో స్వచ్ఛమనస్సుగల సీతమ్మ తనకు మహోపకారం చేసిన వేదవతిని పత్నిగా పరిగ్రహింపుమని కోరినప్పుడు ఆమాటను పూర్తి చేస్తానని వాగ్దానం చేశావు. అలాగే కృష్ణావతారంలో కృష్ణపరిణయాన్ని చూడాలని కోరిన యశోదకు ఆముచ్చట తీరుస్తానని వాగ్దానం చేశావు. ఈ రెంటిని నెరవేర్చడానికే నీవు నీ లీలావిభూతిలోని వేంకటాద్రిలో శ్రీనివాసుగా ఆవిర్భవించావు.

**శ్లో॥ శ్రీభూగోదాదినామస్వతుల విభవతస్త్వంతరా యా చకాస్తే।**
**లక్ష్మీః సర్వోచ్చలక్ష్మ పథితబహుగుణా పద్మతీర్థేవ తీర్ణా ।**
**పద్మావత్యాఖ్యభావాత్ తవ లలితగళభ్రాజితే స్వర్ణహారే**
**ద్వైభుజ్యంప్రాప్య లక్ష్మీరితియతిపతినా భూషితా తోషితాభూత్ ॥**

శ్రీభూగోదాది నామాలంన్నింటిలోను ఏ తల్లి భాసిస్తున్నదో సర్వత్తమ లక్షణాలతో బహుగుణ పూర్ణయైన్నదో ఆ లక్ష్మి పద్మతీర్థంలో ఆవిర్భవించి, సర్వసంపత్సమృద్ధ అయి పద్మావతి అనే పేరున వెలసి ఉన్నది. ఆ తల్లిని ద్విభుజ వ్యూహ లక్ష్మిగా శ్రీనివాసుని కంఠసీమను స్వర్ణహారంలో భగవద్రామానుజులు కుదురుగోల్పి అలంకరించగా ఆమె సంతోషంతో లోకాలను అనుగ్రహిస్తున్నది.

**శ్లో॥ మేళ్ళచెర్వు శుభాఖ్యాతే ప్రదేశే మహిషీయుతః**
కళ్యాణశ్రీనివాసస్త్వం స్వామిన్ నః పరిపాలయ ॥

**మేళ్ళచెర్వు అనే శుభప్రదేశంలో దేవేరులతో పరివేష్టితుడవై కళ్యాణ శ్రీనివాసుడవైననీవు మమ్ములను పరిరక్షించు.**

## ప్రియమైన భక్తినివేదన పాఠకులకు

### విశేష సూచన

మన భక్తినివేదనను బహుకాలంగా ఆదరిస్తున్న మీకు మా ధన్యవాదాలు. మీ అభిప్రాయాలను స్పష్టంగా క్రింది ఇచ్చిన చిరునామాకు లేఖల ద్వారా తెలియపరచండి. పత్రికలోని వ్యాసాలకు సంబంధించిన విషయాలను గురించి తప్ప మరే ఇతర సమాచారం సంపాదకులను కోరవద్దు. దానికోసం వేరే ఫోన్ నెంబర్లు ఇచ్చాం వాటినే వినియోగించండి.

రచయితలు కూడా ఈక్రింది అడ్రస్సుకే వ్రాయండి. మీ చిరునామా స్పష్టంగా ఉండాలి.

సంపాదకుడు.

చిరునామా :
సంపాదకుడు, భక్తినివేదన, శ్రీరామనగర్, ముచ్చింతల్, పాలమాకుల(పో), 509325 రంగారెడ్డి జిల్లా, తెలంగాణా.



# శ్రీభాష్య మంగళాచరణ శ్లోకము.

డా. తె.కం.వెం. అయ్యంగార్ (వరంగల్లు)

(గత సంచిక తరువాయి)

'మోక్షము" ఈ లయములో అంతర్భావము చెందదు అని తెలుపడానికి సుదర్శనసూరి పూర్వాచార్యుల మరియు భాష్యకారుల యొక్క శ్రీసూక్తులను ఉదహరిస్తారు.

యామునాచార్యులవారు తమ స్తోత్రరత్నంలో

**త్వదాశ్రితానాం జగదుద్భవస్థితి**
**ప్రణాశ సంసార విమోచనాదయః**
**భవన్తి లీలా విధయశ్చ వైదికాః**
**త్వదీయగంభీరమనోను సారిణః**

అన్న శ్లోకంలో జగదుద్భవ స్థితి ప్రణాశం తో సృష్టి, స్థితి, లయములతోపాటు ప్రత్యేకంగా సంసార విమోచనము (మోక్షమును) తెలుపడం మనం గమనించవచ్చు.

**"జగజ్జన్మ స్థితిధ్వంస మహానందైక హేతవే**
**ఉద్భవస్థితి ప్రళయ సంసార నివర్తనైక హేతుభూతః**
**నిఖిల జగదుదయ విభవలయ మహానందైక కారణం"**

అన్న భాష్యకారుల శ్రీసూక్తాలవల్ల, మోక్షము లయములో అంతర్భావము చెందదని మనం గ్రహించవచ్చును.

ఇంతవరకూ మనము "అఖిల భువన జన్మస్థేమ భంగాది" వరకు వివరించుకున్నాము.

లీలే అను పదమును, మిగిలిన శ్లోక భాగాన్ని పై సంచికలో వివరించుకుందాము. స్వస్తి.

*(సశేషం)*

రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన
"అజంతా"
పసుపు, కారం, ధనియాలపొడి మరియు సేమియానే ఎల్లప్పుడు వాడండి
రవికుమార్ అండ్ కంపెని - చెన్నై
044 25204046, 26171341
Vijay Ads




**కవితాశక్తుడుగాక సాంఖ్యమును యో ♦ గంబున్గనన్ లేక త**
**ర్కవిదగ్ధత్వములేక భట్టగురు తం ♦ త్రాఖ్యానమున్నాని శ**
**బ్దవిచారంబున బాహ్యుడైనను భవ ♦ త్సందృబ్ధ భాష్యప్రబం**
**ధవిశేషార్థ మెరుఙుంగ నెవ్వనికి ♦ సాధ్యంబౌను రామానుజా॥**

**అరుణౌ,శంఖరథాంగ కల్పపవికే ♦ త్వం భోజ నల్లాంఛనా**
**భరణౌ,కూరపతి ప్రధాన శరణౌ, ♦ పద్మద్యుతిస్ఫారణౌ,**
**చరణౌ,తే శరణంప్రజామియను వా ♦ క్సంసిద్ధి నీ పాదదా**
**స్యరతిన్నాకొదువంగజేయుము పెరుం ♦ బూదూరు రామానుజా॥**

టీ॥ అరుణౌ=ఎఱ్ఱనైనవి, రథాంగ=చక్రము, శంఖ=శంఖము, కల్ప=కల్పవృక్షము, పవి=వజ్రాయధము, కేతు=ధ్వజము, అంభోజ= పద్మము ఈరూపమైన, సల్లాంఛన= మంచి చిహ్నములు (రేఖలు) ఆభరణౌ=ఆభరణములుగా గలవి, కూరపతి=కూరనాథులకు, ప్రధానశరణౌ = ముఖ్యరక్షకములు, పద్మద్యుతిస్ఫారణౌ=విస్తారమైన పద్మకాంతిగలవియునగు, తేచరణౌ=నీపాదములను శరణంప్రజామి =శరణుపొందుచున్నాను. అనువాక్సంసిద్ధి= అనెడుమాట సిద్ధించు నీయొక్క పాదదాస్య=పాదకైంకర్యమందు, రతిన్=ఆసక్తిని, నాకు=నాకు, ఒదవంగన్= కలుగునట్లు, పెరంబూదూరు రామానుజా =శ్రీ పెరంబూదూరు నందుదయించిన రామానుజా! చేయుము=ఒనర్పుము.

తా॥ ఎఱ్ఱనివి శంఖచక్రాది రేఖాలాంఛితములు కూరత్తాళ్వారుకు ముఖ్యరక్షకములు నగు నీ తిరువడిగళ్లను శరణుబొందుచున్నాను. నాకు నీ పాదకైంకర్యాసక్తి గలుగునట్లు కటాక్షింపవలెను. *(సశేషం)*

# నమ్మాళ్వారుల కృష్ణానుభవము



ఉ.వే.శ్రీమాన్
వంగల వేంకటాచార్యస్వామి
నరసాపురం

భగవంతుని పరిపూర్ణమైన కటాక్షమును పొంది తద్వారా అద్భుతమైన గొప్ప జ్ఞానము పొంది భగవతత్త్వమును ఉన్నదానిని ఉన్నట్లుగా దర్శించి తెలుసుకున్నవారు ఆళ్వార్లు. అట్టి ఆళ్వార్లులో ప్రధానులు మిగిలిన వారికి అంగి అయినవారు నమ్మాళ్వార్లు. ఆయా ఆళ్వార్లకు పొయిగై, పూదత్త, పేయాళ్వార్ తిరుమఝిశై, కులశేఖరాళ్వార్, తొండరడిప్పొడియాళ్వార్, తిరుప్పాణాళ్వార్ అని పేర్లు కలవు. కానీ ఈ ఆళ్వార్లకు నమ్మాళ్వార్లు అని పేరు. జగన్నాధుడైన రంగనాధుడు వీరిని మన ఆళ్వార్ (నమ్మాళ్వార్) అని పిలిచి తమవారిగా అభిమానించుట చేత వీరికి నమ్మాళ్వారని పేరు వచ్చింది.

వీరు నాలుగు వేదముల సారముగా 1.తిరువిరుత్తమ్ 2 .తిరువాశిరియమ్ 3. పెరియతిరువందాది 4.తిరువాయిమొఝి అను నాలుగు దివ్య ప్రబంధములను ద్రవిడభాషలో అనుగ్రహించిరి. వీరు ప్రపన్నులైన మనకందరకును మన సాంప్రదాయమునకు మూలపురుషులు. అందుకే ఈ నమ్మాళ్వార్లను ప్రపన్నజన కూటస్థులు అని పిలిచెదరు. మన ఆళ్వారులలో కరడుగట్టిన కృష్ణభక్తులు కొందరు కలరు. వారిలో ప్రథమగణ్యులు మన నమ్మాళ్వార్లు. కృష్ణావతారమన్న, వీరు తమను తాము మరిచిపోయి పరవశించిపోవుదురు. అందుకే మన పూర్వాచార్యులలైన పరాశర భట్టారకులవారు వీరికి "కృష్ణతృష్ణాతత్త్వము" అని పేరు పెట్టిరి. వీరికి కృష్ణపరమాత్మయనిన వల్లమాలిన ప్రేమ. ప్రపంచంలో కృష్ణుని యందు గల ఆశనంతటిని ఒకచోట చేర్చినచో అది నమ్మాళ్వార్లు అగును. అందులచే పరాశరభట్టారకులు నమ్మాళ్వార్లను "కృష్ణతృష్ణాతత్త్వం" అని పిలిచిరి. ఇట్టి ప్రత్యేకతకల నమ్మాళ్వార్ల కృష్ణానుభవము అతి మధురము విలక్షణము. కృష్ణరసాయనము నమ్మాళ్వార్ల అనుభవములో అతృప్తామృతము అయినది.

"కృష్ణ తృష్ణ" అనగా నమ్మాళ్వార్ల ఆశ అని ఒక అర్థము. కృష్ణుని యొక్క ఆశయని మరియొక అర్థము. మొదటి అర్థమున నమ్మాళ్వార్లకు కృష్ణుని యందుగల ఆశ తెలుపబడినది. రెండవ అర్థమున కృష్ణునికి నమ్మాళ్వార్ల యందుగల ఆశ తెలుపబడినది. నమ్మాళ్వార్లకు కృష్ణావతారము నందు గల ఆశను వారే తమ తిరువాయిమొఝిలో "ఉణ్ణుమ్ శోఱు పరుగు నీర్ తిణ్ణుం వెత్తిలైయుమ్ ఎల్లామ్ కణ్ణన్" తిను అన్నము, తాగు మంచినీరు భోగ్యతకై స్వీకరించు తాంబూలము అన్నియు తమకు కృష్ణపరమాత్మయే అని తెలిపిరి.

ఇక కృష్ణ పరమాత్మకు నమ్మాళ్వార్లయందు గల ఆశను నమ్మాళ్వార్లే తమ తిరువాయ్‌మొఝిలో మొదటి పత్తులో 9వ దశకంలో సర్వేశ్వరుడు తమను ఎట్లు సర్వాంగసంశ్లేషము చేసిరో తెలిపిరి. కృష్ణపరమాత్మ ఆళ్వార్ల కోరికపై దర్శనమును అనుగ్రహించెను. ఆళ్వార్లు సర్వేశ్వరుని చూసి నేను నీతో కలిసిన నీ గొప్పతనము మాసిపోదా (ఉన్‌తొల్ పుకఝ్ మాశూణాదో) అని దూరముగా జరిగిరి. నిత్యసంసారినైన విషమువంటి నేను, అతృప్తామృతమైన దేవరవార్లతో కలిసిన అమృతములో విషముకలసినట్లు (అమృతత్తిలే నంజు కలందాప్పోలే) నీ వైభవమునకు చేటు కలుగునని ఆళ్వార్లు స్వామి దరికి చేరక దూరముగా నుండిపోయెను. అప్పుడు స్వామి "ఆళ్వీర్" (ఆళ్వార్లకు సర్వేశ్వరుడు పెట్టుకొన్న ముద్దుపేరు) మీరు దూరముగానే ఉండి పోవుదురా అని అడిగిరి. దానికి అళ్వార్లు అవును నాతో కలయుటవల్ల మీకు చెడ్డ పేరు వచ్చును. నేను మీతో కలసి మీకు చెడ్డపేరు తెచ్చుటకంటే మీకు దూరముగానుండుటే మంచిదికదా! కావున నేను దూరముగానే ఉందును అని సమాధానము చెప్పిరి. అప్పుడు స్వామీ మీరు నా దరిచేరిన యెడల సర్వేశ్వరుడు సర్వసులభుడు అందరికీ ఆశ్రయణీయుడు అని అందరికీ తెలియును, దానివలన నాకు లాభమే కలుగును అని పలుకుచూ ఆళ్వార్లను మాటలలోకి దింపెను. ఓ ఆళ్వీరే! మేము వామనావతరం ఎత్తి యోగ్యతాయోగ్యతలు చూడక అందరి శిరస్సులపై మా పాదమునుంచితిమి చాశారా అని తమ వామనావతారంలోని సౌలభ్యముని చూపిరి. ఈ వామనావతార సౌలభ్యమును చూసి ఆళ్వార్లు తమ దరికి చేరుదురని భావించెను స్వామి. కానీ ఆళ్వార్లు ఇట్టి నిత్యసంసారినైన నా వల్ల వచ్చు గొప్పతనము స్వామికి వద్దు అని మరలా దూరముగా జరగగా, సర్వేశ్వరుడు మీవల్ల వచ్చు గొప్పతనమే నాకు కావలెను. మీరు దూరముగ జరిగిన యెడల నా స్వరుపమునకే హాని వచ్చును. మీరు నా దరి చేరిన యెడల నా స్వరూపము నిలచును. ఆళ్వీరే మీరు మిమ్ములను అయోగ్యులుగా భావించి దూరముగా జరుగుటకన్నా, నా దగ్గరకు చేరుట రేపల్లెలోని వెన్న వలె నాకు ధారకము అని సర్వేశ్వరుడు ఆళ్వార్లకు తెలిపెను. అయినను ఆళ్వార్లు వినకపోవుటచే సర్వేశ్వరుడు ఓ ఆళ్వీరే మీరు గనుక దూరముగా జరిగిన యెడల రేపల్లెలో కృష్ణావతారంలో నా చేతిలోని వెన్నను లాక్కొన వాళ్ళు చేసిన పాపము మీరు చేసినవారగుదురు అని ఆళ్వార్లను బుజ్జగించి, తన దరిచేర్చుకొని, ఆళ్వార్ల ఒడిలోనికి చేరి, మనసులోనికి చేరి, భుజాలపైచేరి, నాలుకపైచేరి, నేత్రాలలోనికి చేరి, ఫాలభాగముపై చేరి చివరకు ఆళ్వార్ల తిరుముడి (శిరస్సు)పై చేరి, క్రమముగా ఆళ్వార్ల సర్వాంగ సంశ్లేషమును తాను పొంది, తనకు తాను కృతార్థుడైనట్లుగా భావించెను స్వామి. ఇది ఆళ్వార్ల విషయములో కృష్ణుని యొక్క ఆశ.

*(సశేషం)*




వివరణ, చిత్రం: డా॥ చెలికాని మురళీకృష్ణారావు, బొబ్బిలి

## అమ్మా! మన్ను దినంగనే శిశువనో....!

**పోతన భాగవతం (10-339)**

**అమ్మా! మన్ను దినంగనే శిశువనో యాకొంటినో? వెఱ్ఱినో?**
**నమ్మంజూడకు వీరిమాటలు మదిన్, నన్నీవుగొట్టంగ వీ**
**రిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు, కాదేనిన్ మదీయాస్యగం**
**దమ్మాఘ్రాణము సేసినావచనముల్ దప్పైన దండిపవే.**

వ్రేపల్లెలో బలరామకృష్ణులు గోప బాలకులతో, వీధి వీధి తిరుగుచూ అనేక ఆగడాలు చేసేవారు. ఒకనాడు బలరాముడూ, మిగిలిన గోపబాలకులూ, కృష్ణుణ్ణి యశోదవద్దకు తీసుకొనివచ్చి, మన్ను తింటున్నాడని చెప్పేరు. యశోద చిన్ని కృష్ణుని చేయి పట్టుకొని కోపంగా– "చిన్నికన్నా! మన్నెందుకు తిన్నావు? నేను చెప్పిన జాగ్రత్తలు నీవు పాటించడంలేదా! తల అడ్డంగా ఊపకు! నీ అన్నగారు, నీ స్నేహితులు చెబుతున్నారు కదా! అయినా మన్ను తినవలసిన కర్మ నీకేమి పట్టింది?" అని యశోద అడగగా, చిన్ని కృష్ణుడు గడుసుగా ఇలా సమాధానం చెప్పాడు. "అమ్మా! మన్ను తినడానికి నేను పసిపాపనా? ఇప్పుడేకదా పాలు త్రాగివెళ్ళేను. నాకు ఆకలి ఎందుకు వేస్తుంది? నేనేమైనా, వెఱ్ఱివాడననుకొన్నావా? వీళ్ళమాటలు నమ్మకమ్మా! నీచేతనన్ను తన్నించాలని వీళ్ళు ఎత్తువేశారు. పోనీ నా మాటమీద నీకు నమ్మకం లేకపోతే నా నోరు వాసన చూడు అమ్మా! నేను చెప్పింది అబద్ధమైతే నీవు తప్పక నన్ను దండించవచ్చు" అని కన్నయ్య యశోదతో అన్నాడు.



మధురస్మృతులు- సంపుటి.4
నందననామసం॥, ఆశ్వయుజమాసం
50సంవత్సరాల పూర్వపు భక్తినివేదన నుండి

## యథార్థవిద్య

1952 జనవరి, సంచిక- 2
"ఆచి శ్రీమన్నారాయణాచార్యస్వామి"

(గత సంచిక తరువాయి)

**మరిఒక సన్నిధిస్వామి:** మా తప్పు క్షమించవలెను. ఎన్నాళ్ళకు,ఎన్ని మారులు వినినా తత్త్వ–హిత–పురుషార్థముల స్వరూప స్వభావముల తెలుసుకొన లేకపోయిన తర్వాత ఎందులకీ జన్మ ఎందులకీ చదువు, ఎందులకీ జ్ఞానము, ఎందులకీ వేషభాషలు ఇస్సీ.

**మరిఒక సన్నిధిస్వామి:** స్వామి క్షమించవలె. చేసిన మా యపరాధముల క్షమించవలె. క్షమించి రక్షించువరకు దేవరవారి శ్రీపాదముల వదలము, బుద్ధి వచ్చినది (అని తిరిగి లెంపలు వాయించుకొని భట్టరువారి పాదములపై పడుదురు. భట్టరువారు వారినందరను నెమ్మదిగ లేవనెత్తుదురు).

**భట్టరువారు:** అయ్యా దేవరవార్లందరు క్షమార్పణ వేడవలసినది నన్నుకాదు. అరుగో ఆ నరసింహాచార్యస్వామివారిని మనమందరము వారి విషయములో అపచార మొనర్చితిమి.

**నరసింహాచార్యులువారు:**

అయ్యో అయ్యో దాసుణ్ణి అలా అనతగదు. (అని ఆయన అందరికి సాష్టాంగపడుదురు.) స్వాములందరు నరసింహాచార్యులువారికి సాష్టాంగ పడుదురు.

భట్టరువారు అందరిని లేవనెత్తుదురు

**భట్టరువారు:**

**శ్లో॥ చతుర్వేదధరో విప్రో వాసుదేవం నవిందతి ।**
**వేదభారభరాక్రాన్తః స వై బ్రాహ్మణగర్దభః ॥**

**శ్లో॥ శాస్త్రజ్ఞానం బహు క్లేశం బుద్ధేశ్చలన కారణం ।**
**ఉపదేశాద్ధరిం బుద్ధ్వా విరమేత్ సర్వకర్మసు ॥**

# సత్కథా కాలక్షేపము 2

కీర్తిమూర్తులు, కవికళానిధి, కవిశేఖర, పండితరత్న,
'విద్వత్ కవిశేఖర' కవిరత్న,
**ఉ॥ వే॥ శ్రీమాన్ గుదిమెళ్ళ రామానుజాచార్యస్వామి (కవిగారు)**

(గత సంచిక తరువాయి)

**ఆ రామానుజుడు – యాదవరక్షకుడైన**
**మీ రామానుజుడు – యాదవరక్షకుడే**
**ఆ రామానుజుడు – మంత్ర రాజప్రకాశకుడైన**
**మీ రామానుజుడు – మంత్ర రాజప్రకాశకుడే**
**ఆ రామానుజుడు – సాక్షాత్తు హరియైన**
**మీ రామానుజుడు – సాక్షాత్తు హరియే**
**ఇతడు నాభాగినేయుడగుట నాభాగ్యమని చెప్పి యూరకుండెను.**
**పుణ్యాంభోజ వికాసాయ, పాపధ్వాంతక్షయాయ చ ।**
**శ్రీమానావిరభూద్భూమౌ రామానుజ దివాకరః ॥**

అంతరిక్షమున మన కొక సూర్యుడు ప్రత్యక్షముగా గనిపించుచున్నాడు. కాని అతని రాక కన్ని పద్మములు వికసింపవు. కొన్ని మొగములు ముడుచుకొనియే యుండును. అతడెంత తేజోరాశియైనను అంతర తమనస్సును నిరసింపజాలడు. బాహ్యాంధకారమైనను తానున్నంత వరకు బ్రక్క ప్రక్కల దాగి సమయము వచ్చినప్పుడొక్కసారి మనపై విరుచుకుబడును. సూర్యుడంతవానికి కొన్ని దుర్దినములున్నవి. వానికి గ్రహబాధ తప్పలేదు. అతని రాకపోకలైన నొకరీతి నుండవు. ఒకనాడుత్తర ధ్రువము. మరొకనాడు దక్షిణ ధ్రువము. ఇతని స్వరూప స్వభావములు కొక నియతి లేదు. ఒకప్పుడు ప్రసన్నుడగా నుండును. మరి యొకప్పుడు మండిపడును. ఒకనాడు మిత్రుడు. మరియొకనాడు చంద్రుడు. ఇతనికి పంకజమన్న ప్రీతి. కువలయమన్న కోపము. మరి యితడేమి లోక బాంధవుడు? ఇతడు ప్రజలకేమి యుపకరించును? ఉపకరింపడని యే కాబోలు మన కిచట మరియొక సూర్యుడుదయించినాడు. అతడే రామానుజ దివాకరుడు. ఇతడు లోక బాధవుడుగా ప్రసన్న తేజమున వసుధపై నవతరించెను. ఇతని తేజః ప్రసారముచే అశేష లోక బాంధవుడుగా ప్రసన్న తేజమున వసుధపై నవతరించెను. ఇతని తేజఃప్రసారముచే అశేష జన హృదయాంతరాళములో నణగియున్న అజ్ఞాన రూపమైన అంధకారము పటాపంచలైనది. పుణ్యాంభోజములన్నియు ఒక్కసారిగా వికసించినవి. బౌద్ధ, చార్వాక దుర్వాదదుర్దినము లన్నియుఁదొలగి పోయినవి. ఇతని తేజము ప్రొద్దుగ్రుంకగాఁ బోవునది కాదు. అది సార్వకాలికము ఇతనికి గ్రహ బాధ లేదు. సరికదా ఇతని పేరుతో గ్రహబాధలు తొలగును. నడకలో ఒడుదుడుకులు లేవు. ఇతనిని సేవించుటకు సమయా సమయములు లేవు. ఆ సూర్యునకు మన మెత్తిన అంజలి అతని శత్రుపీడా వినాశమున కుపకరించును. కాని మనకేమున్నది. ఈ సూర్యునకు మనమిచ్చిన అంజలియే ఐహికముగా సౌఖ్యమిచ్చును. ఆముష్మికమున మోక్షమిచ్చును. ఈ సూర్యులిరువురిలో ఏ సూర్యుడు మన కుపాస్యుడు? అంతరిక్షమందున్న అతడా! అవని యందున్న ఇతడా! యోజింపుడు యోజించియే శ్రీమానావిరభూద్భూమౌ రామానుజ దివాకరః అను గాఢ విశ్వాసముతో శ్రీరామానుజ చరిత్ర నీనాడు మరల సౌమ్యలో సాగింప సమకట్టితిని.

ఏవం విధముగా శ్రీకేశవసూరి కుమారునకు రామానుజయను నామకరణోత్సవమైనది. శ్రీశైలపూర్ణులు భాగినేయుని పరిపూర్ణావతార ప్రయోజనమును తమ ప్రత్యగ్దృక్కుతో భావించి తదనంతరముచే పులకిత గాత్రులై ఆనందాశ్రువు లక్షులనిండ శిశువును తమ శ్రీహస్తములతో నెత్తి తనివిదీర ముగ్ధ శిరము నాఘ్రాణించి యాచిన్నారి చిన్నవాని శ్రీపాదములను శిరసా వహించి ధన్యోస్మియని తృప్తిబడి చెల్లెలి శిరముపైఁ జేయివైచి దువ్వుచు అమ్మా! కాంతిమతీ! ఎంత ధన్యురాలవమ్మా! యని యభినందించి బావయగు కేశవయజ్వను గాఢాతిగాఢముగ గౌగలించుకొని 'బృందావనం భగవతా కృష్ణేనా క్లిష్టకర్మణా' యనురీతిగా భూతపురి యానాటికి శ్రీరామానుజ

అదృష్ట రత్నాలు ధరించండి ! అనుకున్నది సాధించండి !
శ్రీ సాయి
పవిత్ర డైమండ్స్
4/7, బ్రాడీపేట, ఖజానా జ్యుయలర్స్ ప్రక్కన, గుంటూరు. సెల్: 9246410099, ఫోన్ : 2262626.
బి/3, జైహింద్ కాంప్లెక్స్, గ్రౌండ్‌ఫ్లోర్, యాక్సిస్‌బ్యాంక్ ప్రక్కన, గవర్నర్‌పేట, విజయవాడ. సెల్ : 9246310099, ఫోన్ : 6665011.
సంపూర్ణ జ్యోతిష్యం చూడబడును
నాణ్యమైన జాతిరత్నాలు
జెమ్ టెస్టింగ్ ల్యాబ్
కెంపులు పచ్చల పూసలు
మంచి ముత్యములు, పగడములు
శివస్వరూపమైన రుద్రాక్షలు
స్పటికమాలలు
1 గ్రామ్ గోల్డ్ ఇమిటేషన్ జ్యూయలరి

మహోదయముచే పుణ్యక్షేత్రమయ్యెనని తద్వీధీ రజఃకణమును శిరసావహించి మరునాడు అరుణోదయమున తిరుమలకు ప్రయాణమయ్యెను. బాలుడింటిలో ప్రతిదినము బాల సూర్యునివలె ప్రకాశించుచు ప్రవర్ధమానుడగుచుండెను.

ఇంతలో శ్రీపెరంబుదూరు నందు సన్నిధిలో శ్రీకేశవ స్వామివారు తిరుక్కళ్యాణోత్సవ మారంభమయ్యెను. ఈ సమయములో వేదాంత వివాదములు విరివిగా జరుగునని కొందరు, కళ్యాణోత్సవమును కనులారా సేవింపకొందరు, బహుదూరదేశముల నుండి మఠాధిపతులు, జియ్యరులు, పండితులు, భక్తులు కైంకర్యనిష్ఠులు, ప్రబంధవేత్తలు, వైదికులు, తాత్వికులు, వైయాకరుణులు, మీమాంసకులు, పాషండులు, చార్వాకులు, బౌద్ధులు, జైనులు, మాయావాదులు, భగవద్విషయవేత్తలు, కవులు, గాయకులు, వేదాంతులు, విద్యార్థులు, విదుషీమణులు, తైర్థికులు, తండోపతండములుగా విచ్చేసిరి.

శ్రీవైష్ణవశ్రీతో శ్రీభూతపురి చిందులు త్రొక్కుచుండెను. అది వసంత ఋతువు పరిణామ రమణీయములైన దినములు. నిత్యసూరి పరిషత్తువలె నేత్రానందకరముగానున్న శ్రీవైష్ణవ స్వాముల గోష్ఠి శోభతో మల్లెపువ్వుల మాలికలతో మామిడి పండ్లతో, మంచిగంధపు వాసనలతో, మంచి వజ్రాల కమ్మలతో, మడిచీరె కట్టుతో, చరణారవింద శింజాతి మంజు మంజీర ఝుళాఝుళ రావమ్ములతో కోనేరు గట్టునుండి కుంభకోణ బిందెలు కటిమీదఁ బెట్టుకొని అందమొలకించు అమ్మవార్లవయ్యారి నడకలతో శ్రీభూతపురి వాసంతదివాంతవేళలో నెంతయో ఆసేచనకముగా నుండెను. ప్రాతస్సాయములందు భగవదాలయ ప్రాంగణములో పండిత సభలు జరుగుచున్నవి. పండిత సభలో వాద ప్రతివాదములు ప్రారంభమయ్యెను. పరబ్రహ్మ మెవ్వరనువాదము. ఎవరివాదము వారిది. బౌద్ధజైనవాదములు ప్రబలముగా నున్నవి. వారి నెదురించు శక్తి వైదికులకు లేకున్నది. వీరియందరి కన్న మాయావాది విపరీతముగా విజృంభించినాడు. పరమవైదిక సిద్ధాంత శుద్ధాంతములో వంచకుడు మాయావాది ప్రవేశించినాడు. ఈ శుద్ధాంతము నాదేయనుచున్నాడు. అడ్డగించువారిని సోహమను శూలము నెత్తిపోడవబోవుచున్నాడు. వాని ధాటికి తట్టుకొనలేక దాసోహమని వారు దాటు కొనుచున్నారు. ఏమిగతి? పరమవైదిక సిద్ధాంత ప్రవక్త యిక లేడా? రాడా? ఈ పాషండ చార్వాక బౌద్ధజైన యాదవ కుదృష్టి దుర్వార దుర్వాసనలిఁక భరింపలేము. కేశవస్వామీ! యని కింకర్తవ్యతామూఢులై వైదికులు స్వామియెదుట సాష్టాంగపడిరి. కేశవస్వామి గల గల నవ్వినట్లు విన్పించెను.

నాడు తిరుత్తేరి ఉత్సవము శ్రీకేశవస్వామి తమ ఫిరాట్టిమారులతో పరమ విలక్షణముగా తిరుత్తేరిపై వేంచేసియున్నాడు. తిరువీధి మహోత్సవము మహా వైభవముగా సాగుచున్నది. ముందు ప్రబంధగోష్ఠి వెనుక వేదగోష్ఠి మధ్యలో పండితుల తర్కవితర్కములు అడుగుడుగునకు హారతులు ఆరగింపులు జరుగుచున్నవి. ఇంతలో తేరు ఆసూరి కేశవసూరి గారి తిరుమాళిఘ ప్రాంగణమునకు విచ్చేసినది. కాంతిమతీ కేశవసూరి దంపతులు సాదరముగా స్వామికి కర్పూర నీరాజనమిచ్చి మంగళాశాసనము గావించిరి. ఇక తేరుకదలవలెను. కదలలేదు. కదిలించుటకు విశ్వప్రయత్నములు చేసిరి. లాభము లేకపోయెను. గోవిందా యని ప్రజలొక్క పెట్టున కేకలు వైచుచు రథపు త్రాటిని లాగిరి. కాని తేరు కదలలేదు కారణమేమో తెలియదు. శ్రీకేశవస్వామి తిరుత్తేరుపై నుండి గంభీరాంభస్సముద్భూత సుమృష్ట నాళ రవికర వికసిత పుండరీక దళాయతామలేక్షణములతో శ్రీఅసూరి వారింటి వైపు తదేకదీక్షగా కటాక్షింపసాగెను. అర్చకస్వాములీరహస్యమును గ్రహించిరి. వెంటనే అసూరిదంపతులకేమో చెప్పిరి. ఇంటిలో నున్న బాలును దెచ్చి శ్రీకేశవస్వామికిఁ జూపిరి. అర్చకస్వాములు శ్రీస్వామివారి నిర్మాల్యమును శ్రీశఠారిని తిరుత్తుళాయిని శ్రీపెరియ ఫిరాట్టిమార్ ప్రసాదముగా శ్రీచూర్ణమును బాలునకు కృపచేసిరి. అర్చకస్వాములు గావించిన ఈ అంతరంగ కైంకర్యమునకు శ్రియఃపతి చిరునవ్వు నవ్వి క్రీగంటి ప్రసారముచే శిశువునకు సేవ సాయించి సంతృప్తిపడెను. తరువాత రామానుజడిటు కదలెను. రథమటు కదలెను.

శ్రీకేశవస్వామి చూపిన యీ చిత్రాతిచిత్ర ఘటన కశేషజనము వింతపడెను.

భగవత్కటాక్ష సాధనకు భక్తిప్రపత్తులు సాధనములు కావనినమ్మిరి. సాధనత్వబుద్ధిని సవాసనగా విడిచిరి. ఈ బాలుడేమి కర్మయోగము చేసెను? ఏమిజ్ఞానయోగము చేసెను? ఏమిభక్తియోగము చేసెను? ఏమిప్రపత్తియోగము చేసెను? మరివీనిపై ఆకస్మికముగా భగవత్కటాక్షమెట్లుసోకినది. ఏమో శ్రియఃపతి చిద్విలాస మెవ్వడెఱుగును. *(సశేషం)*

| 2015<br>మార్చి 21 నుండి<br>ఏప్రియల్ 18 వరకు | శ్రీ మన్మథ నామ సం॥ర ఉత్తరాయణము, వసంత ఋతువు<br>**చైత్రమాసము-2015**<br>సౌరమానము పంగుని- మీనమాసము, చిత్రి-మేషమాసము | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|
| | | 21 | 6-21 | 6-27 |
| | | 28 | 6-14 | 6-29 |
| | | 4 | 6-8 | 6-30 |
| | | 11 | 6-4 | 6-31 |
| శ్రీ నమ్మాళ్వార్ శకం 5115 | శ్రీ రామానుజ శకం 997 / జీయర్ శకం-106 | 18 | 5-59 | 6-33 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రా.కా.సా.4-30మొ6-0<br>దు.సా.4-24మొ5-12 | పండుగలు:<br>21. నూతనవత్సరాది, ఉగాది<br>22. పెరియపెరుమాళ్‌తిరు<br>24. మత్స్యజయంతి, లక్ష్మీపంచమి<br>25. నంబెరుమాళ్‌తిరు<br>28. సర్వేషాం శ్రీరామనవమి భద్రాచలాది సమస్త శ్రీ వైష్ణవ క్షేత్రముల యందు శ్రీ సీతారామ కళ్యాణోత్సవము.<br>29. శేల్వపిళ్ళై తిరు,<br>30. మేల్కోటతిరునారాయణ పెరుమాళ్ వైరముడి సేవ, రేవతి కార్తి<br>31. సర్వేషామేకాదశి<br>1. అనంగ త్రయోదశి<br>3. శ్రీరంగనాచ్చియార్‌తిరు<br>4. హనుమద్విజయోత్సవము సంపూర్ణ చంద్ర గ్రహణము<br>14. అశ్వినికార్తి మేష సంక్రమణము ప.3-13తమిళ వత్సరాది<br>12. విశాఖ యలమంచిలి మహాసిమేంటు ప్రాంగణములో వ్యూహాలక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవారంభము<br>15. సర్వేషామేకాదశి<br>16. అవమతిథి<br>17. మాసశివరాత్రి<br>18. పిండపితృయజ్ఞము అమావాస్య. | **22**<br>విదియ ఉ. 11-14<br>రేవతి ఉ. 9-16<br>వ.రా. 4-15 మొ 5-46 | **29**<br>దశమి పూర్తి<br>పునర్వసు ఉ. 8-36<br>వ.సా. 5-12 మొ 6-55 | **5**<br>బ॥పాడ్యమి సా. 6-1<br>చిత్త రా. 12-41<br>వ.ఉ. 7-15 మొ 6-55 | **12**<br>అష్టమి సా. 4-20<br>ఉత్తరాషాఢ రా. 2-32<br>వ.ఉ. 11.12మొ12.44 |
| **MON సోమ**<br>రా.కా.ఉ.7-30మొ9-0<br>దు.ప.12-24మొ1-12వ<br>పు.దు.ప.2-48మొ3-36 | | **23**<br>తదియ ఉ. 9-17<br>అశ్విని ఉ. 8-1<br>వ.సా. 5-15 మొ 6-47 | **30**<br>దశమి ఉ. 6-55<br>పుష్యమి ఉ. 10-22<br>వ.రా.8-43మొ10-28 | **6**<br>విదియ రా. 7-15<br>స్వాతి రా.తె. 2-22<br>వ.ఉ. 6-38మొ8-23 | **13**<br>నవమి ప. 2-25<br>శ్రవణం రా. 1-16<br>వ.ఉ. 6-20మొ 7-51<br>పున వ.రా.తె. 5-1 మొ |
| **TUE మంగళ**<br>రా.కా.ప.3-0మొ4-30వ<br>దు.ఉ.8-24మొ9-12వ<br>పు.దు.రా.10-48మొ11-36వ | | **24**<br>చవితి ఉ. 7-37<br>భరణి ఉ. 7-3<br>వ.రా. 6-46మొ 8-19 | **★31**<br>ఏకాదశి ఉ. 8-27<br>ఆశ్లేష ప. 12-30<br>వ.రా. 1-43మొ 3-29 | **7**<br>తదియ రా. 8-1<br>విశాఖ రా.తె. 3-35<br>వ.ఉ. 8-15మొ 9-56 | **14**<br>దశమి ప. 12-16<br>ధనిష్ఠ రా. 11-42<br>శే.వ.ఉ. 6-31 కు |
| **WED బుధ**<br>రా.కా.ప.12-0మొ1-30వ<br>దు.ఉ.11-36మొ12-24వ | | **25**<br>పంచమి ఉ. 6-17<br>షష్ఠి రా.తె. 5-20. కృత్తిక ఉ. 6-27. రోహిణి రా.తె. 6-6.వ.రా.10-13మొ11-47 | **1**<br>ద్వాదశి ఉ. 10-19<br>మఖ ప. 2-55<br>వ.రా. 11-47మొ 1-33 | **8**<br>చవితి రా. 8-13<br>అనూరాధ రా.తె.4-20<br>వ.ఉ. 7-42మొ 9-21 | **★15**<br>ఏకాదశి ఉ. 9-58<br>శతభిషం రా. 10-6<br>వ.ఉ.6-25మొ 7-55<br>పునవ.రా.తె.4-3మొ5-32 |
| **THU గురు**<br>రా.కా.ఉ.1-30మొ3-00వ<br>దు.ఉ.10-0మొ10-48వ<br>పు.దు.ప.2-48మొ3-36వ | | **26**<br>సప్తమి రా.తె. 4-55<br>మృగశిర పూర్తి<br>వ.ఉ. 11-46మొ 1-24 | **2**<br>త్రయోదశి ప. 12-24<br>పుబ్బ సా. 5-31<br>వ.రా. 1-30మొ 3-16 | **9**<br>పంచమి రా. 7-57<br>జ్యేష్ఠ రా.తె. 4-31<br>వ.ఉ. 11.31మొ 1-8 | **16**<br>ద్వాదశి ఉ. 7-32<br>త్రయోదశి రా.తె. 5-8<br>పూర్వాభాద్ర రా. 8-24<br>వ.రా.తె. 5-21 మొ |
| **FRI శుక్ర**<br>రా.కా.ఉ.10.30మొ12.0వ<br>దు.ఉ.8.24మొ9.12వ<br>పు.దు.ప.12.24మొ1.12వ | | **27**<br>అష్టమి రా.తె. 5-1<br>మృగశిర ఉ. 6-32<br>వ.ప. 3-13మొ 4-52 | **3**<br>చతుర్దశి ప. 2-27<br>ఉత్తర రా. 8-7<br>వ.రా.తె. 5-22 మొ | **10**<br>షష్ఠి రా. 7-9<br>మూల రా.తె. 4-14<br>వ.రా. 2-40మొ 4-15 | **17**<br>చతుర్దశి రా. 2-42<br>ఉత్తరాభాద్ర రా.6-46<br>శే.వ.ఉ. 6-51 కు |
| **SAT శని**<br>రా.కా.ఉ.9.00మొ10.30వ<br>దు.ఉ.6.0మొ6.48వ<br>పు.దు.ఉ.6.48మొ7.36వ | **21**<br>చైత్రశు॥పాడ్యమిప. 1-26<br>ఉత్తరాభాద్ర ఉ. 10-45<br>వ.రా. 10-1 మొ 11-32 | **28**<br>నవమి రా.తె. 5-37<br>ఆర్ద్ర ఉ. 7-20<br>వ.రా. 7-58మొ9-39 | **○ 4 ◐**<br>పూర్ణిమ సా. 4-24<br>హస్త రా. 10-32<br>శే.వ.ఉ. 7-8 కు | **11**<br>సప్తమి సా. 5-56<br>పూర్వాషాఢరా.తె.4-34<br>వ.ప. 1-34 మొ3-7 | **●18**<br>అమావాస్య రా. 12-28<br>రేవతి సా. 5-14<br>వ.ఉ. 6-0మొ7-30 |

# సుందరకాండము, రామపరత్వనిరూపణము

శ్రీమాన్ డా॥ టి.పి. శ్రీనివాసరామానుజమ్, సింహాచలం

శ్రీరామయణం పరమోపాదేయగ్రంథం. శ్రీరామాయణ పారాయణం లేనిచో మన అనుష్ఠానం పూర్తికాదు. అంత ప్రాముఖ్యం ఉంది. శ్రీరామాయణానికి. అంతగా మన జీవితంలో పెనవేసుకొనిపోయిన మరో గ్రంథం కానరాదు. ఎక్కడ ఏ ఉదాహరణ ఇవ్వాల్సివచ్చినా – రామాయణ సందర్భాలు, రామాయణ పాత్రలూ మననోటివెంట వస్తాయి. అంతటి ప్రభావాన్ని శ్రీరామాయణం మనపై ప్రసరింపచేస్తూంది. గాయత్రీమంత్రగర్భితమైనది. శ్రీరామాయణం.

శ్రీరామాయణానికి మన సంప్రదాయంలో శరణాగతి శాస్త్రంగా, దీర్ఘశరణాగతిగా పరమాదరమున్నది. మంగళాశాసన మంజూషగా మన్నిక గన్నది. ద్వయమంత్రోపబృంహకముగా మన పూర్వాచార్యులు దీనిని ప్రస్తుతించారు. తనిశ్లోకము గోవింద రాజీయము వంటి విలక్షణవ్యాఖ్యాలములే కాక, రహస్యగ్రంథముల కాలక్షేపావసరముల పెద్దలు అనుగ్రహించిన స్వాపదేశముల, కావించిన రసఘననిర్వాహములు కొల్లలుగా ఉన్నవి. వావివలననే శ్రీరామాయణం దాక్షిణాత్య శ్రీవైష్ణవుల సొత్తుగా ప్రథకెక్కినది. రామాయణాన్ని వ్యాఖ్యానించాలంటే, వివరించాలంటే – శ్రీవైష్ణవులే కావించవలె నన్న ఖ్యాతిని వీరికి కట్టబెట్టినది.

శతకోటి ప్రవిస్తరమైన రామకథ ఈ లోకములనకు వచ్చేసరికి, చతుర్వింశతి సాహస్రిక అయింది. ఆ 24000 శ్లోకములు చదవడం కష్టం అనుకోనేవారికి సులభమైన తరణోపాయాన్ని అనుగ్రహించారు. సుందరకాండము పారాయణమువలన సమగ్రమైన రామాయణపారాయణ ఫలాన్ని పొందవచ్చునని అభ్యనుజ్ఞనిస్తూ! అయితే, మన సంప్రదాయములన శ్రీరామాయణము ఉపదేశగమ్యము. ఆచార్య శ్రీచరణసమాశ్రయముద్వారానే రామాయణ పారాయణను కావించుట కానీ, శ్రీరామాయణ రహస్యార్థములను పొందుటకానీ, ఇది సంప్రదాయము, కావున, ఆచార్యానుగ్రహమును పొందిన సంప్రదాయపరులు ముందుగా సమగ్రమైన శ్రీరామాయణమును పారాయణచేసి, ఆ పిమ్మటనే కేవల సుందరకాండ పారాయణను కావించుట పరిపాటి. అట్టి పారాయణము సమగ్రఫలదాయకమని మరివారి విశ్వాసము.

"ఋషులు అందరు ఒక ఎత్తు, అగస్త్యుడు ఒక ఎత్తు" అని సామెత. అలాగే రామాయణంలోని కాండలన్నీ ఒక ఎత్తు, సుందరకాండ ఒక్కటే ఒక ఎత్తు. అసలు, కాండలపేర్లలోనే ఈ తేడా గమనించవచ్చు. అన్ని కాండలపేర్లూ వాటిలోని కథాగతిని సూచించేవి కాగా, సుందరకాండ అన్న పేరు మాత్రం చాలా భిన్నంగా ఉంది. కథా సౌకర్యం, కథనసౌందర్యం, రామసౌందర్యం, సీతాసౌందర్యం, హనుమత్సౌందర్యం ఇందులో ప్రస్ఫుటాలు! పైపెచ్చు తత్త్వప్రతిపాదన సౌందర్యం ఇందులోనే ఉన్నదని అభిజ్ఞుల అభిసంధి.

**సుందరే సుందరో రామః సుందరే సుందరీ కథా,**
**సుందరే సుందరీ సీతా సుందరే సుందరం వనమ్,**
**సుందరే సుందరం కావ్యం సుందరే సుందరః కపిః**
**సుందరే సుందరో మంత్రః సుందరే కిం న సుందరమ్?**

రామసౌందర్యవర్ణనం హనుమ కావించాడు. సీతాసౌందర్యం చెప్పనలవికానిది, ఎంతగా వాల్మీకి వర్ణించినా, ఎంతగా హనుమ ప్రస్తుతించినా! మిగిలినవన్నీ సహృదయులకు పరిచితములే. మంత్రశాస్త్రవిషయాలు ప్రయత్నగోప్యాలు.

శ్రీరామాయణంలో ఏడుకోట్ల మంత్రాలున్నవని పెద్దలుచెప్తారు. సుందరకాండమును ప్రతిపదమంత్ర నిక్షిప్తంగా పేర్కొంటారు. కనుకనే దానికి అంత ప్రశస్తి. అంతటి ప్రసిద్ధి.

సుందరకాండలోని శ్రీరామపరత్వమును ప్రస్తుతించడానికే ఈ ప్రసంగం పరిమితం. కనుక దానిని మీ ముందుంచే ప్రయత్నం చేస్తాను.

శ్రీరామాయణం శరణాగతి ప్రతిపాదకం అన్నది స్పష్టం. 'శరణు, అన్నవాడిని రక్షిస్తాను. ఇది నా వ్రతం' అన్నాడు శ్రీరాముడు. రక్షించేవానికి సామర్థ్యం ఎంత అవసరమో, శరణుకోరేవానికి విశ్వాసం అంత అవసరం. ఆయన సమర్థుడే. ఆ సామర్థ్యాన్ని ప్రతిపాదించేదే, పరత్వం, సమర్థుడైనంత మాత్రాన సరిపోతుందా? మనం ఆయన దగ్గరకు చేరగలగవద్దూ? అంటే ఆయన అప్రధృష్యస్వభావుడు కాక, ఆతడు, పరమసౌమ్యుడు కావాలి. అలాంటి ఆయన గుణాలను నిరూపించేదే శ్రీరామాయణం, శరణాగతికి సోపానపరంపరను ఏర్పరుస్తూ – శ్రీరామని యొక్క సౌలభ్య, పరత్వాలను నిరూపిస్తూంది.

శ్రీరామతత్త్వం– సకలకళ్యాణగుణధామగా, సౌలభ్యపర సీమగా మనకు తెలుసు. **"ఆత్మానం మానుషం మన్యే"** అని ఆయన అన్నందువల్లనో ఏమో – పరత్వం పైకి కనరాక "ఆకుచాటు పిందెలా" దోబూచులాడుతుంది. కొన్నిచోట్ల ఆధాటుగా బైటపడవిన దాఖలాలు

ఉన్నాయి. శ్రీకూరనాథులు అతిమానుషస్తవంలో నిలబెట్టి నిగ్గదీస్తారు, కూడా!

**"కోయం గుణః కతరకోటిగతః కియాన్ వా? కస్య స్తుతేః పద మహో! బత కస్యభూమిః?"**

ఆశ్రితకార్యాపాదకములు, ఆశ్రయణసౌకర్యాపాదకములు అని రెండురకాలుగా పరమాత్మగుణాలను వర్గీకరించారు. తనను ఆశ్రయించినవారియొక్క కార్యమును నెరవేర్చే గుణాలుకొన్ని, వాటినే ఆశ్రితకార్యాపాదకములు అన్నారు. ఈయన మనకి సులభుడు, అందుబాటులో ఉంటాడు అని ఆశ్రయించడానికి అనువుగా ఆయనను అందించేగుణాలుకొన్ని. వాటిని ఆశ్రయణ సౌకర్యాపాదకములు అన్నారు. వీటినే పరత్వమని, సౌలభ్యమని వ్యవహారం. ఇవి ఊరకనే మనకి అర్థమవడంకోసం చేసిన వింగడింపు. ఆయన గుణాలు వేదాలకే అలవికానివి కదా! అందుచేతనే ఒక్కొక్కప్పుడు ఆయన చేష్టలూ అర్థం కావు. కనుకనే తికమకపడతారు, పరమసన్నిహితంగా పరమాత్మని గమనిస్తున్న భక్తులు, చనవున మనవిచేసే మనసుగల వారుకావడంచేత ఆయననే అడుగుతాను. స్వామీ! ఏం గుణమయ్యా, ఇది అని!

ఇపుడు, పరత్వప్రతిపాదనం సుందరకాండలో ఎలా ఉందో గమనిద్దాం.

హనుమ, సీతాన్వేషణకి బయలుదేరాడు. ఆకాశంలో ఎగరాలి. సముద్రంపైన ఎగరాలి. ఎలా వెళ్ళాలి! తనను గరుత్మంతుడుగా సంభావించాడు. బాగున్నది, బాగున్నది, గరుడుడు పక్షి. ఆకాశగమనం ఆయనకు సహజం. తానూ అలా వెళ్ళాలి అని హనుమ భావన. ఇది ఖేచరీవిద్యోపాసకులు తమయందు గరుత్మదావహనను కావించుకొనుటను సూచించుచున్నదని పెద్దలు వివరించారు. హనుమ అక్కడితో ఆగలేదు. తనను రామబాణంలో పోల్చుకొన్నాడు. బాణం ఎలా రామాధీనమో, తానూ అలాగే రామాధీనుడనని తాత్పర్యం. రామాబాణప్రయోగం ఎలా వ్యర్థంకాదో, తన గమనమూ అలాగే వ్యర్థం కాదని ధ్వని. శ్రీరామునికి హనుమ అచేతనమువలె పరతంత్రుడన్నది దీని వలన తెలుస్తుంది. పార్యంతికముగా శ్రీరాముడే తనకు శరణ్యుడని ఆయన పరత్వమును ప్రశంసించాడు. హనుమ మొదటిసారి చూచినపుడే శ్రీరాముడు దివ్యపురుషునిగా దర్శనమిచ్చాడు. కనుక ఆయన శ్రీమన్నారాయణుడు అనే భావనతో ప్రవర్తించాడు. బాగుంది. కానీ, రావణుడు కూడా, రాముని పరత్వాన్ని ప్రస్తుతిస్తాడు.

(సశేషం)

## చిన్నారులే స్ఫూర్తిదాతలు



విజయవాడ- రామవరప్పాడుకు చెందిన శ్రీమాన్ ఆర్. కామేశ్వరరావుగారి కుమారుడు చి॥ ఆర్. శ్రీరామ్. ఇతను విజయవాడ ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటి దగ్గర గల నారాయణ ఇ.టెక్నోలో 9వ తరగతి చదువు చున్నాడు. 2014 నవంబర్, పి.డబ్లు.డి.గ్రౌండ్సులో జరిగిన 'శ్రీయాగం'లో మన శ్రీస్వామి విశాఖపట్నం వారిజ ఆశ్రమం నుండి వచ్చిన నేత్రాలయ విద్యార్థులు స్పోర్టులో బంగారు పతకములను గెల్చుకున్నా వారిని పరిచయం చేస్తూ, 'వీళ్ళందరూ 80% మార్కులు సాధిస్తున్నవారు' అని చెప్పినారు. ఆ మాటలు విన్న ఈ చిన్నారికి కలిగిన ప్రోత్సాహమే ఈ కైంకర్యం. గత 2సంవత్సరములుగా దాచుకున్న పాకెట్‌మనీని రూ.10.000 (పది వేలు రూపాయలు) నేత్రవిద్యాలయ విద్యార్థులకు ఉపయోగపడాలని కైంకర్యముగా సమర్పించాడు. శ్రీస్వామివారు అనేక మంగళాశాసనాలు అనుగ్రహించారు.

## శ్రీరామానుజ సహస్రాబ్ది - 2016 - 17

ప్రియ భగవద్బంధువులారా! మీరంతా ఎంతో ఉత్సాహంతో భగవద్రామానుజ విగ్రహ నిర్మాణానికి మీమీ ద్రవ్యాన్ని వినియోగింపదలచడం చాలా ముదావహం.

ఈక్రింది అకౌంట్లకు తమ ద్రవ్యాన్ని నేరుగా జమచేయవచ్చును.

1. ఆంధ్రాబ్యాంక్: శ్రీరాంనగర్ బ్రాంచి
   209710100000007
   IFSC Code ANDB – 0002097

2. యాక్సిస్ బ్యాంక్ - శంషాబాద్ బ్రాంచి
   Ac No- 914010046595367
   IFSC Code - UTIB 0000867

మీరు ఈ అకౌంట్లకు వేరే బ్యాంకులనుండి ద్రవ్యం జమచేసినపుడు మాత్రమే IFSC Code వినియోగింపవలసి ఉంటుంది. మీద్రవ్యం జమచేసిన తరువాత ఈక్రింది అడ్రస్సుకు కౌంటర్ ఫైల్ కాపీ, జమచేసిన బ్యాంకుతేదీ వివరాలు పంపండి. లేదా ఫోనులో చెప్పండి.

శ్రీరామానుజ సహస్రాబ్ది కార్యనిర్వాహక సమితి,
8333078468 - 9553549971/72,
శ్రీరామానుజ సహస్రాబ్ది, జీవా, శ్రీరామనగర్, ముచ్చింతల్(గ్రా),
పాలమాకుల(పో), శంషాబాద్ (మం), రంగారెడ్డి జిల్లా -509325
Email -contact@sriramanujasahasrabdi.org

తిరువరంగత్తముదనార్లు అనుగ్రహించిన ప్రపన్నగాయత్రి

# ఇరామానుశనూత్తన్దాది

గత సంచిక తరువాయి

శ్రీమతి డా॥టి.కె. చూడామణి-సికింద్రాబాద్

## 63వ పాశురము

పిడియై త్తొదరుమ్ కళిఱెన్న, యానున్ పిఱజ్గియ శీర్
అడియై త్తొదరుమ్బుడి నల్కవేణ్డుమ్, అఱు శమయ
చ్చెడియై త్తొదరుమ్ మరుళ్ శెఱిన్దోర్ శితైన్దోడ వన్ది
ప్పుడియై త్తొదరుమ్, ఇరామానుశ ! మిక్క పణ్డితనే

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| అఱు శమయమ్ | = | వేద బాహ్యాలైన ఆఱుమతాలు అనే |
| శెడియై | = | ముళ్ళపొదలలో |
| తొదరుమ్ | = | చిక్కుకోవడానికి కారణమైన |
| మరుళ్శెఱిన్దోర్ | = | అజ్ఞానులైన మూర్ఖులు |
| శితైత్తు ఓడ | = | అవమానాన్ని పొంది భయంతో పరుగులుపెట్టేలా |
| వన్దు | = | ఈ భూమిపై వచ్చి అవతరించి |
| ఇప్పడియై | = | ఇలా ఈ భూమిలోని వారిని |
| తొదరుమ్ | = | అనుసరించే |
| మిక్క పండితన్ | = | మహాపండితులైన |
| ఇ రామానుశ | = | భగవద్రామానుజా! |
| పిడియై | = | ఆడ ఏనుగును |
| తొదరుమ్ | = | వెంబడించే |
| కలిఱువిన్న | = | మగ ఏనుగువలె |
| యాన్ | = | దాసుడనైన నేను |
| శీర్ పిరజ్గియ | = | కళ్యాణ గుణాలు ప్రకాశించే |
| ఉన్ అడియై | = | దేవరవారి శ్రీచరణాలను |
| తొదరుమ్బుడి | = | అనుసరించేటట్లు |
| నల్కవేణ్డుమ్ | = | కృపచేయాలి |

**తాత్పర్యం :**

రామానుజా! లోకంలో మగ ఏనుగు ఆడ ఏనుగును ప్రేమించి దానినే అనుసరించి పోతూ దాని చుట్టూనే తిరుగుతూ ఉంటుంది. నేనూ అంతే మీ శ్రీచరణాలనే ఆశ్రయించి ఉన్నా, నన్ను అను గ్రహించండి.

ఉజ్జీవించవలసిన మనిషి ముళ్ళలాంటి అపసిద్ధాంతాలలో చిక్కుకొని మూర్ఖంగా వాదిస్తోంటే వారిని ఓడించి పరుగులు పెట్టించిన మహాపండితులు, ఈ లోకంలో అవతరించిన రామానుజులు. మనవంటి మూర్ఖులను వెదకి, తమ బోధనలతో యదార్ధ జ్ఞానాన్ని కలిగించే మహనీయులు – మహాపండితులు.

## 64వ పాశురము

పణ్డరు మాఱన్ పశున్దమిక్, ఆనందన్ పాయ్ మతమాయ్
విణ్డిడ వెంగళి రామానుశముని, వేదమ్, మేయిమ్మై
కొణ్డ నల్వేత క్కొదున్దణ్డ మేన్ది క్కువలయత్తే
మణ్డి వన్దేన్దత్తు, వాత్తియర్కాళ్ । ఉజ్గళ్ వాఴ్గ్వఴ్గిత్తే ॥

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| ఎజ్గళ్ | = | మాకు లొంగయున్న |
| ఇరామానుశముని వేదన్ | | శ్రీరామానుజులనే మదగజం |
| మాఱన్ | | నమ్మాళ్వార్లు |
| పణ్ | | రాగాలలో |
| తఱు | | అనుగ్రహించిన |
| పశుమ్ తమిడ్ | | అందమైన తమిళములోని తిరువాయ్మొళ్ళి వలన కలిగిన |
| ఆనందమ్ | | సంతోషము |
| పాయ్ | | ప్రవహించే |
| మతమ్ ఆయ్ | | మదజలమై |
| విణ్డిద | | ప్రవహించగా |
| మేయిమ్మై క్కొంద | | సత్యవాది అయిన |
| నల్ వేదమ్ | | గొప్పవేదమనే |
| శెఝ్ఱు తణ్డమ్ | | గట్టిదండాన్ని |
| ఏన్ది | | ధరించి |
| కువలయత్తే | | ఈ భూమండలములో |
| మణ్డి వన్దు | | మిమ్ముల్ని సమీపించి వచ్చి |
| ఏన్దతు | | మీపై పడబోతున్నది |
| వాదియర్కాళ్ | | కుత్సితవాదాలు చేసేవారా! |
| ఉజ్గళ్ | | మీయొక్క |
| వాఝ్ఱువు | | ఉజ్జీవనం |
| అఝ్ఱుత్తు | | నశించిపోయినది |

**తాత్పర్యం :**

"ఓ దుర్వాదులారా! ఇంక మీకు ఉజ్జీవించేమార్గం లేదు. ఏమంటారా? రామానుజులనే మదగజం మిమ్ముల్ని శిక్షించడంకోసం పెద్ద దండాన్ని పట్టుకొని మీకు దగ్గరగా వచ్చేస్తోంది. దానిని తప్పించుకొనడం మీవల్లకాదు" అంటున్నారు అముదనార్లు.

(సశేషం)

# శ్రీహరి క్షమాగుణ వైభవము

శ్రీమాన్ సముద్రాల శఠకోపాచార్యస్వామి-వరంగల్

దయాశతకంలో వేదాంతదేశికులు వేంకటేశ్వర స్వామి యొక్క దయను కోరుతున్నారు

**అహమస్మి అపరాధ చక్రవర్తీ**
**కరుణే త్వం చ గుణేషు సార్వభౌమీ ।**
**విదుషీ స్థితిం ఈదృశీం స్వయం మాం**
**వృషశైలేశ్వర పాదసాత్ కురు త్వమ్ ॥**

దయాదేవి! నేనేమో పాపాలకు చక్రవర్తిని, నీవేమో పరమాత్మకు ఉండే గుణాలలో గొప్పదానవు. ఇటువంటి నా స్థితిని తెలిసినట్టి నీవు నన్ను స్వయంగా శ్రీవేంకటేశ్వరుని పాదాలచెంతకు చేరునట్లు చేయుము అని వేంకటేశ్వరస్వామి గుణాలలో ప్రధానమైన దయాగుణాన్ని ప్రార్థించారు. అపుడే దయాగుణానికి సార్థకృత. భగవంతునికి కూడా పాపాత్ముడి దుఃఖాన్ని చూసి దుఃఖించాల్సిన పరిస్థితి ఏర్పడదు.

జగన్నాథపండితుడు కరణాలహరి అనే స్తోత్రంలో – **"అయ మత్యధమోఽపి నిర్గుణో – దయనీయో భవతా దయానిధే!"** ఓ కరుణాసముద్రా! నేను గుణహీనుడను. మానవాధముడను. అయినా నేను దయకు పాత్రుణ్ణి తప్పక కాగలను. నీ దయాగుణం ఎంతటి పాపిష్ఠినైనా చేరదీసి రక్షిస్తుంది అని పేర్కొన్నారు.

**దేవ! త్వాం శరణం ప్రపన్నమపి మాం దుఃఖాన్యనన్యాశ్రయం**
**బాధంతే యది, సర్వపాపనివహాత్ త్వాం మోక్షయిష్యామ్యహమ్ ।**
**ఇత్యుక్తం తవ వాక్యమర్థవిధురం జాయేత, యద్వాభవాన్**
**తత్రాశక్త ఇతి ప్రథేతి హి, తతో మాం రక్షతు త్వత్క్షమా ॥**

ఓ రంగనాథా! నాకు నీవు తప్ప వేరే గతి లేదు అనే భావంతో శరణజొచ్చాను. నీ ప్రభావంవల్ల నా కష్టాలు పోతాయి. బాధలుండవు అనుకున్నా. విశ్వాసంతో నిన్ను ఆశ్రయించినాను. అయినా నాకు ఈ కష్టాలు తప్పడంలేదేమి? శ్రీకృష్ణావాతార సమయంలో అర్జునునితో నీవు పలికిన **"మామేకం శరణం వ్రజ! అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః ॥"** అనే మాట అబద్ధమేనా!

శ్రీరామావతారంలో –

**సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతిచ యాచతే ।**
**అభయం సర్వభూతేభ్యో దదామ్యేతత్ వ్రతం మమ ॥**

నన్నాశ్రయించిన వ్యక్తి ఒకసారి నేను నీవాడను, నన్ను రక్షించమని కోరగానే అతనికి అభయమిచ్చి రక్షిస్తాను. ఇది నా ప్రతిజ్ఞ అని తెలిపావు. ఈ రెండూ యుద్ధభూమిలో యుద్ధానికి ముందు చేసిన ప్రతిజ్ఞలే. అట్లే కృష్ణావతారంలో ద్రౌపదితో నీవు–

**ద్యౌః పతత్ పథివీ శీర్యత్ – హిమవాన్ శకలీ భవేత్ ।**
**శుష్యేత్తోయనిధిః కృష్ణే! న మే మోఘం వచో భవేత్ ॥**

మిన్ను విరిగిపడిన పడుగాక, భూమి బ్రద్దలైన అవ్వచ్చుగాక. హిమవత్పర్వం ప్రేలిపోయి ముక్కలైనా అవ్వచ్చుగాక. సముద్రం ఇంకిపోయినా పోవుగాక. ఎట్టి పరిస్థితుల్లో ఆడిన మాటను తప్పను అని ప్రతిజ్ఞ చేశావు. ఆ ప్రతిజ్ఞ కూడా అబద్ధమౌతుంది. నా కష్టాలు తీరకపోతే నీకు నన్ను రక్షించే అంతటి శక్తి లేదని బట్టబయలౌతుంది. కావున క్షమించి నన్నాశ్రయించినవారికి ఎన్నటికీ దుర్గతి రాదు అనే మాటను ఋజువు చేసుకో అని వేదాచార్యులువారు రంగనాథస్వామి 10వ శ్లోకంలో ప్రార్థించారు.

**న త్వం కామ్యసి చేత్ ఇదం మమకృతం నాస్త్యత్ర కాచిత్ క్షతిః**
**పూర్వం యత్సమభూత్ తదేవ హి పునర్జాయేత్ తజ్జాయతామ్ ।**
**యద్వా స్యాదధికం చ, సో పి సుమహాన్ లాభోస్తు మే తాదృశః**
**స్వామిన్ దాసజనస్తవాయమధికం స్వైరేణ దూరీ భవేత్ ॥**

శ్రీరంగేశ్వరా! నేను ఎంత బ్రతిమిలాడినా నీవు స్వతంత్రుడివై నందున కోపావేశంలో "నిన్ను క్షమించడం నావల్ల కాదు, పాపాలకు తగిన శిక్ష విధిస్తాను" అని నీవు అన్నా నాకేమి నష్టంలేదు. కొత్తగా ముంచుకువచ్చే ప్రమాదమేదీ లేదు. అన్ని రకాలైన నరక దుఃఖాలు అనుభవించడం ఎన్నోసార్లుగా నాకు పూర్వమే అలవాటైంది. మళ్ళీ నీవు అదే కదా విధించేది. నేను సిద్ధమే! నీవు మరీ రోషంతో నన్ను మోక్షానికి రాకుండా శాశ్వతంగా నరకకూపంలోనే ఉంచినా సరే. మరీ మంచిది. ఉంటా. ఎప్పటిలాగా స్వతంత్రుడనై నీ వశంలోకి రాకుండా తిరుగుతా. కానీ కౌస్తుభరత్నం లాంటి కుమారుణ్ణి అయిన నన్ను దూరం చేసుకున్న నీకు మాత్రం శాశ్వత దుఃఖం తప్పదు.



జై శ్రీమన్నారాయణ
తీర్థయాత్ర
ముక్తినాథ్ యాత్ర కలదు.
22-12-2013 విజయవాడ నుండి బయలుదేరును
108 శ్రీ వైష్ణవ దివ్య దేశములలో 95 తమిళనాడు మరియు కేరళలోని శ్రీ వైష్ణవ దివ్య దేశముల 16 రోజుల తీర్థయాత్ర
తొండైనాడు - 22
నడునాడు - 2
చోళనాడు - 40
పాండ్యనాడు - 18
మలైనాడు - 13
క్షేత్రములు 95
వివరములకు : విష్ణు వందన ట్రావెల్ సర్వీసెస్ సెల్: 09290574187 09032935316

లోకంలో తండ్రికి ఎంతమంది కుమారులున్నా వారిలో ఒక కుమారుడు దూరమైతే తండ్రికి పుత్రశోకం ఏర్పడునే కాని సంతోషం కలుగదు కదా! నీకు అట్టి స్థితి రాకుండా ఉండాలంటే తక్షణం నన్ను క్షమించి అక్కున చేర్చుకో అని 11వ శ్లోకంలో విన్నవించారు.

**అల్పం చేత్ అనవేక్షణీయ సరణావారోప్యతాం మత్కృతం**
**కించిద్భూరి భవేదిదం యది గరూన్ సంప్రేక్ష్య మే త్యజ్యతామ్ ।**
**యద్వానంతం, అనంతవైభవజుషో రంగక్షమావల్లభ**
**త్వత్ క్షాంత్యాః ఖలు లక్ష్యతామనుగుణామ్ ఆనీయతాం తత్త్వయా ॥**

శ్రీరంగాధిపతీ! నా తప్పులు కొంచెమే కదా అనుకుంటే అట్లయినా క్షమించి నన్ను వదిలిపెట్టు. నావి అపచారాలు పెద్దవే అనుకుంటే, మా పూర్వులైన ఆచార్యుల సంబంధాన్ని బట్టి క్షమించి వదిలిపెట్టు. యామునాచార్యులు స్తోత్రరత్నంలో – **"పితామహం నాథమునిం విలోక ప్రసీద మద్వృత్తమచింతయిత్వా"** అన్నారు. నేను శ్రీరామానుజుల శిష్యపరంపరలో చేరాను. కూరత్తాళ్వాన్ మా వంశ పూర్వపురుషులు. నీ సిద్ధాంతాన్ని బాగుగా ప్రచారం చేసిన మహావంశంలో జన్మించాను. కావున వీడు మావాడు అనే అభిమానంతో కాపాడు. క్షమింపరాని ఘోర అపచారాలు చేసాడు అంటావా. నన్ను క్షమిస్తేనే కదా నీ కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. నావంటి పాపిష్ఠి వేరొకడు దొరకడు. కాబట్టి ఎట్లాగైనా కాపాడాల్సిందే అని క్షమాషోడశి స్తోత్రంలోని చివరి శ్లోకంలో రంగనాథస్వామిని వేదాచార్యులవారు వేడుకున్నారు.

పరమాత్మ సంతానమైన మనము మనకు రక్షకుడైన శ్రీమన్నారాయణుని యొక్క సన్నిధిలో ఇదివరకు మేం చేసిన దోషాలను చూసి దోషానుభవం కొరకు జన్మపరంపరను ఇవ్వకు స్వామీ,. మమ్ములను నీ క్షమాగుణానికి పాత్రులనుగా చేసుకో అని ప్రార్థిద్దాం. కొత్తగా దోషాలను చేయకుండా జాగ్రత్త పడుదాం. ఎన్ని తప్పులు చేసినా క్షమించే పరమాత్మ ఉండనే ఉన్నాడు. ఇక బయలుదేరు. రోజుకు ఒక రకంగా కొత్తకొత్త దోషాలను చేద్దాం అనే వింత వాదనను చేయకుండా సత్సాంగత్యాన్ని ఏర్పరచుకొని భగవద్భాగవతాచార్యుల కృపకు పాత్రులమై ఈ మానవ జీవితానికి సార్థకతను చేకూర్చుకుందాం. *(సశేషం)*

# మత్స్యావతార ప్రశస్తి

**శ్రీమాన్ ఎ. పద్మనాభం, హైదరాబాద్**

శ్రీమన్నారాయణుడు దాల్చిన మత్స్యావతారం మానవాళికి దివ్య సందేశాన్ని అందించింది.



మత్స్యావతారానికి అంటే చేపకు ప్రధాన అవయవం దాని విశాల నేత్రం. ఏ విషయాన్నైనా సమగ్రమైన కుశాగ్ర దృష్టితో లోతుగా పరికించి విషయాన్ని గ్రాహ్యం చేసుకొమ్మని చేపకన్ను సూచిస్తుంది.

అగాధమైన జలనిధిలోని అపూర్వ విజ్ఞానరాశిని మత్స్యావతారి తన బృహత్తర ప్రయత్నం మనకు అందించడం అనే విషయం అర్థమౌతుంది.

ప్రగతి అన్వేషణలో నడిచేబాటలో కంటకాలు, ఆటంకాలు ఉంటాయి. ఎనలేని సహనంతో మొక్కలోని పట్టుదలతోనే వాటిని తట్టుకొని ముందుకు సాగగల మనేది సారాంశము.

ఏ యుగంలోనైనా జీవులలో తమోగుణం పెరిగి ధార్మిక భావన తొలగినప్పుడు దుర్గుణాలను నశింప జేయడానికి పరబ్రహ్మ అవతరిస్తాడని భాగవత ప్రవచనం.

వేదమయుడైన నారాయణుడే వేద రక్షకుడై, మీనలోచనుడై నిలబడిన అవతారం. విష్ణువు దశావతారాలలో మొట్టమొదటిది మత్స్యావతారం. జ్ఞాన సాధనకు పట్టం ఈ అవకాశం.

మన్వంతర ప్రారంభానికి ముందు సముద్రాలన్నీ కలగలసి ఏకార్ణవమై ఉప్పొంగినపుడు విష్ణువు మత్స్యావతారం ధరించి ప్రళయపయోధి జలంలో వైవస్వత మనువును, వేదాలనూ, సప్త ఋషులనూ, ఔషధాలను, ఆహారపదార్థ బీజాలను నౌకలో ఎక్కించుకొని రక్షించాడని పురాణాలు విశదీకరిస్తున్నాయి.

మహా భాగవత ప్రథమస్కంధంలో మరొక ఐతిహ్యం ప్రకారం ప్రళయకాలంలో చతుర్ముఖుడైన బ్రహ్మముఖం నుండి చతుర్వేదాలను సోమకారుడు అపహరించుకుపోయాడు. వాటిని సముద్రంలో లోతుగా దాచిపెట్టాడు. అప్పుడు శ్రీమన్నారాయణుడు భారీ సోమకారుని సంహరించి వేదాలను సృష్టికర్తయైన బ్రహ్మదేవుని పరం చేశాడని కథ. విష్ణువు సకల జీవరక్షకుడు.

ఈ మత్స్యావతార విశిష్టతను తిలకించే క్షేత్రం నాగులాపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి అధ్వర్యంలో ఉన్న వేదనారాయణ పెరుమాళ్ళుగా శ్రీదేవి, భూదేవి సమేతంగా సేవలు అందుకొంటూ కొలువై ఉన్నాడు. ఈ పురాతన క్షేత్రం. శ్రీకృష్ణదేవరాయులచే పెద్దపెద్ద ప్రాకారాలతో ఎత్తైన 600 మీటర్లు గోపురంతో పశ్చిమ దిశగా నిర్మాణమైంది.

ప్రతి సంవత్సరం శుక్ల ద్వాదసి, త్రయోదశి, చతుర్దశినాడు (మార్చినెల ఆఖరివారం) సూర్యకిరణాలు వేదనారాయణుని పాదలను, శరీరాన్ని, ముఖాన్ని మూడు రోజులు స్పృశించడం ఈ ఆలయంలో విశేషం.

తిరుమల నుండి ప్రతీ రోజూ ఈ క్షేత్రాన్ని దర్శించే అవకాశం టి.టి.డి. కల్పించింది. దర్శించి తరించండి. శ్రీమాన్ రామేశ్వరరావుగారు నిర్మించిన శ్వేతద్వీపంలో కూడా మత్స్యావతార దర్శనం మనం భాగ్యనగరంలోనే చేసికోవచ్చు.

# ఎమ్బార్ ముక్తకం

పండితరత్న,
ఉ.వే. శ్రీమాన్ ఈ.ఎ. సింగరాచార్య స్వామి తిరుపతి

**వేదోత్తంసగుహావిహారపటునా శ్రీశైలశృంగోల్లసన్ -**
**మాయాకేసరిమానితేన గహనన్యాయాటవీచారిణా ।**
**గంభీరేణ పరాత్మభేదనమహానాదేన నాథేన మే**
**గుప్తోఽహం యతిసార్వభౌమహరిణా వర్తే భృశం నిర్భయః ॥**

ఇది శ్రీరామానుజుల విషయంగా ఎమ్బార్ అనుగ్రహించిన ముక్తక శ్లోకం. ఈ శ్లోకంలో భగవానునకు, భగవద్రామానుజులకు మధ్య సామ్యంతోపాటు, శ్రీరామానుజుల ఆధిక్యం స్ఫురిస్తున్నది. అది యథామతి వివరింపబడుతున్నది.

**(వేదోత్తంసగుహావిహారపటునా)** - వేదాంతాలనే గుహలలో సంచరించ గల్గిన సమర్థులు - అని దీని తాత్పర్యం. వేదాలు ఆకారంలోను, అర్థంలోను చాలా ఉన్నత మైనవి. పర్వతం కూడా ఆకారంలో ఉన్నతమైనది. తైత్తిరీయ యజుర్బ్రాహ్మణంలో కాఠకమనే ఒకభాగం ఉన్నది. దానిలోని మొదటి ప్రశ్నలో భరద్వాజమహర్షికి సంబంధించిన ఒక ఉపాఖ్యానం ఉన్నది. అందులో ఇంద్రుడు మూడు వేదాలను మూడు పర్వతాలుగా చేసి భరద్వాజ మహర్షికి చూపిన సందర్భం ప్రసిద్ధం. ఈవిధంగా వేదాల పర్వతరూపణం వేదసిద్ధం. ఇటువంటి వేదాల ఉత్తంసాలు - అంటే - అగ్రభాగాలు - అంటే - వేదాంతాలు, ఈ వేదాంతాలలో విహరించగల్గిన సామర్థ్యాన్ని కలవాడు, భగవానుడైన శ్రీమన్నారాయణుడే. **"వేదైశ్చ సర్వై రహ మేవ వేద్యః"** అని, **"సర్వే వేదా యత్పద మామనంతి, సర్వే వేదా యత్రైకం భవంతి"** అని కదా ప్రమాణ ప్రసిద్ధి. **"శుడర్మికు శురుదియుళ్ ఇవై యుణ్ణ శురనే"**, **"వేదాంత విழுప్పొరుళిన్ మేలిరున్ద విళక్కు"** అని ఆళ్వార్లసూక్తి.

ఈ విశేషణాన్ని ఇంకొక రీతిలో కూడా వివరించవచ్చు. **'వేద'** శబ్దానికి జ్ఞానులనే అర్థాన్ని గ్రహించినపుడు (**ధరతీతి ధరః** - అనే రీతిలోనే **"వేత్తీతి వేదః"** అనే వ్యుత్పత్తిని పచాద్యచ్ ప్రత్యయాన్ని చేర్చడం ద్వారా గ్రహించవచ్చు కదా!) జ్ఞానులలో గొప్పవారైన మహనీయుల హృదయాలనే గుహలలో సంచరించకల్గిన సమర్థుడు - అనే అర్థాన్ని ఈ విశేషణానికి చెప్పవచ్చు. **"గహ్వరేష్ఠం పురాణమ్"** (జ్ఞానుల హృదయ కుహరాలలో ఉండేవాడు, సనాతనుడు) అని వేదం, **"కొణ్డల్ వణ్ణన్ శుడర్ముడియన్ నాన్గుతోళన్ కునిశార్జ్గన్ ఒణ్శఙ్గదై వాళాழியాన్ ఒరువన్ అడియేనుళ్ళానే"** అని నమ్మాழ்వార్లు పలికారు కదా. ఈ సందర్భంలో **"పర్వతాదివ నిష్క్రమ్య సింహో గిరిగుహాశయః"** అని వాల్మీకి, తిరుప్పావై ప్రబంధంలో **"మారి మలై"** అనే పాశురంలో గోదాదేవి **"శీరియశిఙ్గమ్"** అని భగవానుని స్తుతించిన వైనం కూడా స్మరణీయం.

శ్రీరామానుజులు కూడా ఇటువంటివారే. **"వేదోఽఖిలో ధర్మమూలమ్"** అని వేదం ధర్మప్రతిపాదకం. ఈ ధర్మంయొక్క తత్త్వం చాలా నిగూఢమైనది. **"ధర్మస్య తత్త్వం నిహితం గుహాయామ్"** ఇత్యాది సూక్తులవల్ల వేదప్రతిపాదితమైన ధర్మాలలోని తత్త్వం చాలా నిగూఢమైనది. ఈ పరమగుహ్యమైన, **"ఆలోడ్య సర్వశాస్త్రాణి విచార్య చ పునః పునః, ఇదం మేకం సునిష్పన్నం ధ్యేయో నారాయణః సదా"** అనే సారమైన అర్థం వేదాలనే పర్వతాల గుహలలో గుప్తంగా నిక్షిప్తమై ఉన్నది. దీనిని విశేషంగా గ్రహించగల్గినవారు, శ్రీరామానుజులు. **"విశేషేణ హరణం విహరణమ్ - విహరణమేవ విహారః, తస్మిన్ పటుః విహారపటుః"** అనే వ్యుత్పత్తి **"విహారపటు"** శబ్దానికి చెప్పవచ్చు. ఇంతేగాక, ఎమ్బార్, కూరేశులు, దాశరథి వంటి జ్ఞానుల హృదయ గుహలలో సంచరించగల్గిన సమర్థులు, శ్రీరామానుజులు - అనే చమత్కారమైన అర్థాన్ని కూడా గ్రహించడంలో అడ్డు లేదు.

**(శ్రీశైలశృంగోల్లసన్ మాయకేసరిమానితేన)** - శ్రీశైలమంటే - వేంకటాచలం. ఈ పర్వతానికి శ్రీశైలమనే నామం ఉన్నదనే విషయం పురాణ ప్రసిద్ధం. **"వృషశేషశైల గరుడాచల"** ఇత్యాది పూర్వాచార్యసూక్తిసిద్ధం. ఆ పర్వతశిఖరంపై ప్రకాశించే మాయాకేసరి - శ్రీవేంకటేశ్వరుడు. తిరుమంగైమన్నన్ పెరియతిరుమొழி ప్రబంధంలో **"తూణాయ్ అదనూడు అరియాయ్ వన్దు తోన్ఱి ప్పేణా అవుణనుడలమ్ పిళన్దిట్టాయ్, శేణార్ తిరువేఙ్గడమామలై మేయ కోణాకణైయాయ్! కుఱిక్కోళ్ ఎనై నీయే"** (1-10-5). (కేవలం స్తంభంగా ఉండేదానిలో నరసింహమై అవతరించి, నిన్ను లెక్కించని హిరణ్యకశిపు శరీరాన్ని బ్రద్దలు చేసిన వాడా! మిక్కిలి ఉన్నతమైన వేంకటాచలంలో వేంచేసి ఉండేవాడా!, గొప్ప శక్తిని కల ఆదిశేషుని పర్యంకంగా కలవాడా! దాసుడనైన నన్ను నీవే రక్ష్యవస్తువుగా గ్రహించాలి) అనే పాశురంలో, పొయ్కై ఆళ్వార్లు **"పెరువిల్ పకழி క్కుఅవర్ కైచ్చెన్దీ వెరువిప్పునం తుఱన్ద వేழమ్, ఇరువిశుమ్బిల్ మీన్ వీழ క్కణ్డు అఞ్జుమ్ వేఙ్గడమే, మేలశురర్క్కోన్ వీழ క్కణ్డుకన్దాన్ కున్ఱు"** (గొప్ప ధనుస్సును కల కోయలు తమ చేతులలో ధరించిన ఎఱ్ఱగా వెలిగే కాగడాల అగ్నికి భయపడి పొలాల నుండి పారిపోయిన ఏనుగు, విశాలమైన ఆకాశంనుండి నక్షత్రం రాలిపడగా, చూచి భయపడే వేంకటాచలమే - పూర్వం రాక్షసుల రాజైన హిరణ్యకశిపుడు పతనం చెందగా సంతోషించిన స్వామి వేంచేసి ఉండే పర్వతం) అని శ్రీవేంకటేశ్వరుని మాయాకేసరిగా అభివర్ణించారు. **"మాయాకేసరిరూపేణ మానితః"** అనే వివరణం భగవానుని విషయంగా చెప్పవచ్చు.

శ్రీరామానుజులు కూడా ఆ మాయా కేసరి మానితులే. అంటే - మాయాకేసరి అయిన శ్రీవేంకటేశ్వరునిచే తనకు ఆచార్యులుగా వరింపబడినందున మానితులు. **"మాయాకేసరిణా మానితః"** అనే వివరణం ఇక్కడ వివక్షితం. అంతేకాక, శ్రీరామానుజులుకూడా ఒక విలక్షణమైన సింహమే. **"జైనేభకంఠీరవః"** అని, **"వలి మిక్క శీయమ్"** అని గొప్ప సింహంగా అభిజ్ఞులచే సంభావింపబడ్డారు కదా! లోకంలో ఒకసింహం ఇంకొక సింహాన్ని లెక్కించదు. బావిలో తన ప్రతిబింబాన్ని చూచి తనకు ప్రత్యర్థి అయిన ఇంకొక సింహంగా తలచి, ఆ బావిలో దూకి నశించిన సింహంయొక్క చరిత్ర పంచతంత్రంలో ప్రసిద్ధం. ఆవిధంగా కాకుండా, వేంకటసింహంచేత శ్రీరామానుజసింహం గొప్పగా గౌరవింపబడడం విశేషం. వేంకటనృసింహస్వామి **"మృగో న భీమః కుచరో గిరిష్ఠః"** అనే రీతిలో కేవలం వేంకటగిరి సంచారి కాగా, శ్రీరామానుజ సింహం వేంకటగిరి, హస్తిగిరి, తార్క్ష్యాది, సింహాద్రి - ఇత్యాది పలు పర్వతాలలో సంచరించే స్వభావం కల్గిఉండడం విశేషం.

**(గహనన్యాయాటవీచారిణా)** - సింహం పర్వతాలలోనే కాక, దట్టమైన అరణ్యా లలో సంచరించే స్వభావాన్ని కల్గినది. ఇక్కడ గహనమంటే - దట్టమైన, ప్రవేశించి సంచరించడానికి సాధ్యం కానిది - అని అర్థం. శ్రీవేంకటేశ్వర సింహం తిరుమలపై గల దట్టమైన వనప్రాంతాలలో క్రీడార్థం సంచరించిన వృత్తాంతాలు శ్రీవేంకటాచల మాహాత్మ్యంలో గమనించవచ్చు. ఇంతేకాక, భగవానుని న్యాయాలు - నీతులు, అంటే ప్రవర్తించే రీతులు చాలా గహనాలు. అతడు సర్వతంత్ర స్వతంత్రుడు కదా! నిరంకుశుడు కదా! **"ప్రేక్ష్యే కంచిత్ కథచన"** అనికదా భగవానుని సూక్తి. అందువల్ల భగవానుని న్యాయాలన్నీ గహనమైన, అర్థంకాని అడవులే.

శ్రీరామానుజసింహం కూడా గహనమైన అడవిలో సంచరించ గల్గినదే. యాదవ ప్రకాశుల పన్నాగంనుండి తప్పించుకోవడంకోసం వింధ్యపర్వత ప్రాంతంలో సంచరించిన వృత్తాంతం, తిరునారాయణపురానికి చేరే ప్రయత్నంలో దట్టమైన పర్వత ప్రాంతాల ద్వారా పయనించిన వృత్తాంతం వారి చరిత్రలోను ప్రసిద్ధం. ఇంతేకాక, శ్రీరామానుజ సింహం వేఱొక విలక్షణమైన, గహనమైన అడవిలో సంచరించే సామర్థ్యాన్ని కల్గినది. ఆ అరణ్యం, దుర్గ్రహాలైన న్యాయాలనే అరణ్యమే. **"ఆర్షం ధర్మోపదేశం చ వేద శాస్త్రావిరోధినా యస్తర్కేణానుసంధత్తే"** అనే రీతిలో వేదశాస్త్రాలకు విరుద్ధాలు కాని న్యాయాలద్వారా సిద్ధాంత స్థాపన చేయవలసి ఉన్నది. అటువంటి న్యాయాలు చాలా గహనంగా - సులభంగా అర్థం కానివిగా - ఉంటాయి. వాటిలో అనాయాసంగా సంచరించగల్గిన విలక్షణసింహం, శ్రీరామానుజులు. శ్రీరామానుజులు తొండనూర్‌లో జైనులతో వాదించి జయించిన సందర్భం, యజ్ఞమూర్తితో వాదించి విజయాన్ని పొందిన సందర్భం, తిరుమలలో శైవాదిమతాం తరులతో వాదించి, శ్రీవేంక టేశ్వరుని విష్ణుస్వరూపాన్ని నిరూపించిన సందర్భం - ఈవిధంగా గల పలు సందర్భాలు శ్రీరామానుజసింహం యొక్క గహనన్యాయాటవీ సంచారశీలతను నిరూపిస్తాయి.

**(గంభీరేణ)** - శ్రీవేంకటసింహం వలె శ్రీరామానుజ సింహంకూడా గంభీరమైనది, చాలా లోతయిన భావాన్ని కల్గినది.

**(పరాత్మభేదనమహానాదేన)** - సింహం తన గర్జనతోనే మిగిలిన మృగాల ప్రాణాలను హరించగల్గిన శక్తిని కల్గినది. (అందువల్లనే హరి అనబడుతున్నది) శ్రీవేంకటసింహం పరులైన శత్రువులను - తన భక్తులను ద్వేషించేవారిని భేదించే పాంచజన్యనాదాన్ని కలవాడు. **"స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్"** అని కదా పాంచజన్యధ్వనివల్ల కౌరవులందఱి హృదయాలు భగ్నమయ్యాయని తెలుపబడింది. **"వేఙ్గడమే వెణ్ శఙ్గమ్ ఊదియవాయ్ మాల్ ఉకన్ద ఊర్"** (3-7) (వేంకటాచలమే తెల్లని పాంచజన్యశంఖాన్ని కురుక్షేత్ర సంగ్రామ భూమిలో ఊదిన నోటిని కలవాడు, భక్తవ్యామోహాన్ని కలవాడైన స్వామి అభిమానించి వేంచేసి ఉండే ఊరు) అనిఅంటూ పొయ్‌కై ఆళ్వార్లు - ఈవిధంగా పాంచజన్యాన్ని ఊది శత్రువులను భేదించిన స్వామి శ్రీవేంకటేశ్వరుడేనని అన్నారు.

శ్రీరామానుజసింహం కూడా పరాత్మభేదన మహానాదాన్ని కల్గినది. పరుడంటే- పరమాత్మ, ఆత్మ అంటే - జీవాత్మ. వీరిరువురి మధ్యగల భేదాన్ని నిరూపించే గొప్ప వాదాన్ని చేసినవారు కదా, శ్రీరామానుజులు **"నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామ్"** అని, **"భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా"** అణి, **"ద్వా సువర్ణా సయుజా సఖాయా"** అని మొదలుగాగల శ్రుతివాక్యాలద్వారా సిద్ధమైన పరమాత్మ - జీవాత్మల మధ్యగల భేదాన్ని శ్రీభాష్యం, వేదార్థసంగ్రహం, గీతాభాష్యం మొదలైన గ్రంథాల ద్వారా, వాదాలద్వారా నిరూపించి పరమాత్మ - జీవాత్మల భేదాన్ని అంగీకరించని వారి వాదాలను భగ్నం చేసినవారు శ్రీరామానుజ సింహం. *(సశేషం)*


# శ్రీ మన్మథ నామ సంవత్సర పంచాంగం సిద్ధముగానున్నది

**కావలసినవారు క్రింది చిరునామాకి సంప్రదించగలరు.**

**భక్తినివేదన, సీతానగరం - 522501. గుంటూరు జిల్లా. 08645 272929**

**శ్రీరామానుజవాణి - శివాలయంవీధి, విజయవాడ - 1. 0866 2420820**

**దివ్యసాకేతం, శ్రీరాంనగర్, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా. 95535 49971**

# సకలజీవ సంజీవనము

డా॥ అద్దంకిశ్రీనివాస్, రీసర్చ్ ఆఫీసర్,
కేంద్రియ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

(గత సంచిక తరువాయి)

**భాగీరథీకాంత యే గతకౌటిల్య**
**పతిజీవనము భంగపఱుపఁజొచ్చె**
**ధరణి తానే పంకవిరహిత యొకల్గె**
**లో నిల్వ బతినొంటిగానిజేసె**
**రమ యే యలఘుసుస్థిరసమాఖ్య పతి యొక్క**
**రుని వేద గొంచెమౌ మనగ జూరె**
**గిరిజ యే గతిగల్గు దొరపట్టి తనువిచ్చు**
**పతియున్కి గొండలపాలొనర్చె**
**నని జనుల్ తను నకుటిల యనఘ యచల**
**భాగ్యవతి యన జీవనాభంగగరిమ**
**యతివ రాజ్య మున్నతి వైభవాతిశయము**
**నధిపుడగు నీకు నిడి వెంకటాంబ (1–70)**

అని అంటాడు. ఈవిధంగా మేటికవులకు ధీటుగా రాసిన పద్యాలు అనేకం ఇందులో కల్పిస్తాయి.

ఇక ఛందస్సు విషయానికి వస్తే... భగవద్రామానుజులు శరణాగతిగద్య, శ్రీరంగగద్య, వైకుంఠగద్య అని సంస్కృతంలో మూడు గద్యములు రచించారు. వేంకటాద్రినాయకుడు శ్రీమద్రామానుజులచేత శ్రీరంగం ఆలయ ప్రవేశం చేసే సందర్భంలో విశ్వక్సేన, సుదర్శన స్తుతుల్ని చేయిస్తాడు. అలాగే శ్రీరంగనాథుడు ఉభయవిభూతి నాయకత్వం అనుగ్రహించిన తరువాత రంగనాథుడు స్తవమూ చేయిస్తాడు. ఇంకా ఆయా సందర్భాలలో ఎన్నో స్తోత్రాలను వేంకటాద్రినాయకుడు ఈ సకలసంజీవనంలో తానే రచించాడు.

| | |
|---|---|
| 1) శ్రీరామచంద్ర స్తోత్రము | II–92–102 |
| 2) వరదరాజస్వామి స్తోత్రము | II–171–178 |
| 3) విష్వక్సేనాదుల సోత్రము | III–40–42 |
| 4) సుదర్శనస్తుతి | III–43–53 |
| 5) శ్రీరంగనాథస్తవము | III–65–69 |
| 6) శ్రీవేంకటేశ్వర స్తోత్రము | IV–12–54 |
| 7) అలమేల్మంగా స్తోత్రము | IV–90–94 |
| 8) శంఖచక్ర స్తోత్రము | IV–95–99 |
| 9) అహోబిలస్వామి స్తోత్రము | V–33–40 |
| 10) యాదవాద్రీశ సోత్రము | V–195–197 |
| 11) శ్రీరంగనాథ స్తోత్రము | V–221–222 |

వీటిని భగవద్రామానుజుల ముఖతః చెప్పించాడు. అదీ ఈ కవిలోని భక్తినీ కవితాశక్తినీ. సన్నివేశాన్ని కడుదయార్ద్రంగా చిత్రీకరించడంలో ఈ కవి సిద్ధహస్తుడు, లయగ్రాహి, లయవిభాతి, పంచచామరం, ఉత్సాహ కవిరాజవిరాజితం, మత్తకోకిల వంటి విశేషవృత్తాలనూ వాడాడు. ఈ కవి వాడే స్వభావోక్తులూ, నుడికారాలూ పాత్రలను కళ్ళకు కట్టినట్లు రూపుకట్టేలా చేస్తాయి.

**"నదురేయిదనుక వంచిన నదుమెత్తగ నెడము లేదు"** (III-96)
**తొత్తువలె బనులు సేసియు నెత్తికి దడికూడు కడుపు నిండ నెఱుగనిది**
**నిన్నటినుండి నాకిదియు నేరముగా బులిమాడ్కి నత్త నా**
**మన్నిగొనం దలంచినది మాటన నుల్లము చిల్లులయ్యె నా**
**కొన్నది కాక యీ కొసిడికోతల కెట్లు సహింతునమ్మరో**
**యెన్నడు తొంగిచూడ రగులే కొఱనోములు నోచి పుట్టితిన్"** (III-107)

ఇలాంటి మాటలు ఎలాంటి రాతి గుండెనైనా ద్రవింపచేస్తాయి.

అలంకారాలను ఎంతోమనోజ్ఞంగా వాడడంలో ఇతడు నేర్పరి. ఇతడి వర్ణనలు కథాకథనంలో కలిసిపోయి సందర్భశుద్ధితో ఒప్పారుతాయి. అత్తగారి ఆరడి పడలేక తల్లిదగ్గరకు వచ్చిన అత్తుళ్ళాయమ్మ **మాలిన్యశబలితాకారమునం దుప్పునఁ జాయయువాడియుఁ దప్పిన మరుశంబిరావిధంబు** ఉన్నదంటాడు (3–91) అలాగే......

**మునుపొక రామానుజుఁడొక**
**వనితామణి కిచ్చెదగట్టువర్దము దయతో**
**నని యో రామానుజుఁడ**
**య్యనుపమసాధ్వికి నొసంగె నాచ్ఛాదనమున్** (3–139)
అని ఉత్ప్రేక్షిస్తాడు.



www.mangalaakshatas.com
In commitment to help the people of spiritually inclined,
we come up with the unique platform for
'Sri Vaishnava Community' to choose their life partner with an ideal mind set.
*With the Mangalasanams of*
"Sri SriSriTridandiChinnaSrimannarayanaRamanujaJeeyarSwamiji" we
present you with 'mangalaakshatas' - A wedding platform for Sri Vaishnavas.
We are now open for free registrations. Please visit: www.mangalaakshatas.com

**మీ జీవిత భాగస్వామికోసం ఎదురుచూస్తున్నారా?.. ఇదిగో మీ ముందుకు 'మంగళాక్షతలు'**
**మన ఆచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి**
**మంగళాశాసనములతో...! పై వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోండి!**

ఇవి కవితా ప్రియులను అలరిస్తాయి. ఇంకా సూర్యోదయ, అస్తమయ, నిదాఘ, సంధ్యా, అంధకార, తారకా, చంద్రోదయ, పుర, వర్ష, వర్ణలను తప్పక చదివి తీరాలి. ఈ వర్ణనలలో వేంకటాద్రినాయకుడు తన అద్భుతప్రతిభాపాటవాలను ప్రదర్శించాడు. మచ్చుకి రామానుజులు ఏడుకొండలు ఎక్కే సమయంలో చేసిన ప్రకృతి వర్ణన చూడండి.

**అల్ల నెదుర్కొనెం దొనల హల్లకధూళిమధూళి వ్రాలి యు**
**ద్వేల్లిత నిర్ఝరీలహరి వీథులంజేరి ప్రఫుల్లమాలతీ**
**మల్లిమతల్లికాకుసుమమంజరు లూంచి పటీరవాటికా**
**వల్లులంద్రుళ్ళిమింతలిడి వారికింజల్లని కమ్మతెమ్మెరల్ (3-184)**

ఇతని యమకాలు చూడండి
యొద్దిక చాలుంజాలు మఱియొద్దిక నీతడితోడి కూటముల్ (2-58)
అతిమాయయతి మాయమెకము కరణి (2-64)

వీటితోపాటు వెంకటాద్రినాయకుడు తెలుగు పలుకుబడి పట్టంకట్టిన మేటి. తన కాలంలో వ్యవహారంలో ఉన్న కొన్ని ప్రాంతీయ మాండలికాలు, అనదేశ్యాలు, వైష్ణవుల ఇండ్లలో వాడే తమిళ పదాలు కూడ ప్రయోగించినాడు. గనిగట్టె, ఎమ్మెలు, రవణము, ఒమ్మిక సొమ్మికలు I-82, మడుగొమ్ములు I-85, పట్టుబడి, పరుతకాల్ I-89, కమ్మపంజులు, తొడుకు II-9, చండిపోతు II-10, అప్పనము II-11, నిలుగులు, వితాబోడ II-21, ఉడుప II-36, కనకపొంగళ్ళు మోచ II-41, పొట్టుపొరలగు II-72, తాంబులు II-74, శర్కము II-108, కగ్గు II-114, హొసపెడిగె II-116, అయిటిగాఇలి II-118, వెకుకుట II-137, ఆమెట II-38, బారువాదులు III-15, సతకట్ట III-34, బలెదెవ్వు III-56, తూరన III-75, గఱువు III-86, ఖింజిరా III-91, అడిపనులు III-96, తళిఘ III-141, కోవణములు III-152, పెరుమాళ్ కోవెల, ఎణ్ణాయిరం III-154, చాళి III-165, రెంబరుజు IV-36, దునేదారు IV-40, జబురుజింగిఫిరంగి IV-62, గలబ IV-128, తిరునామము IV-176, మూడిల్ కుడియమధువారు (?), ఉడయవరు V-17, పంజియుడు IV-22, దిండీలు, మాందాళురు V-47, చే ఖండాలు IV-113, కప్పడవులు V-119, హురుముంజి V-162, గవనిపెండెము V-163, తైరు V-164, కరియముదులు V-189, తిరువళ్ళెము V-190, వంటి మాటలేకాక కాంతిమతి యున్నావాడయు II-14, తన నా బలిమి II-21, చక్కచాయగ II-77, తోడ్కొంచుక II-180, అతిరు III-101, ఇంటందరు II-103 వంటి భాషాప్రయోగాలకు ఈ ప్రబంధం కాణాచి, ఈ విధంగా విశిష్టాద్వైత సంప్రదాయాన్ని అత్యద్భుతమైన కావ్యంగా తీర్చిదిద్దిన ఘనుడు వేంకటాద్రినాయకుడు.




శ్రీమతి డా॥టి.కె. చూడామణి-సికింద్రాబాద్

**శ్లో॥ తృణీకృత విరించాది నిరంకుశ విభూతయః ।**
**రామానుజ పదాంభోజ సమాశ్రయణ శాలినః ॥**

**ప్రతిపదార్థం:**

| | | |
|---|---|---|
| రామానుజ పదాంభోజ | = | శ్రీరామానుజుల పాదపద్మాలను |
| సమాశ్రయణ శాలినః | = | ఆశ్రయించడం వలన ప్రకాశించే వారు |
| తృణీకృత విరించాది నిరంకుశ విభూతయః | = | బ్రహ్మాదులు |
| విరించాది | | |
| నిరంకుశ విభూతయ | = | అత్యద్భుత ఐశ్వర్యాలను కూడా |
| తృణీకృతాః | = | గడ్డిపరకవలే భావిస్తారు |

**తాత్పర్యం:**

భగవద్రామానుజుల పదపద్మాలను ఆశ్రయించడం అతి గొప్ప సంపద. ఆ సంపదతో ప్రకాశించేవారు బ్రహ్మాదుల ఐశ్వర్యాలను కూడా తృణప్రాయంగా భావిస్తారు.

**శ్లో॥ సత్యం సత్యం పునస్సత్యం యతిరాజో జగద్గురుః ।**
**స ఏవ సర్వలోకానాం ఉద్ధర్తా నాస్తి సంశయః ॥**

**ప్రతిపదార్థం:**

| | |
|---|---|
| యతిరాజః | = శ్రీమద్రామానుజులు |
| జగద్గురుః | = సర్వలోకాలకు ఆచార్యులు |
| సత్యం, సత్యం పున సత్యం | = ఈ మాట ముమ్మాటికీ నిజం |
| స ఏవ | = ఎంబెరుమానారులే |
| సర్వలోకానాం | = అన్నిలోకాలనూ |
| ఉద్ధర్తా | = ఉద్ధరించగలిగిన మహనీయులు |
| సంశయఃనాస్తి | = ఈ విషయంలో అనుమానవే లేదు. |

**తాత్పర్యం:**

యతిసార్వభౌములైన భగవద్రామానుజులు సర్వజగత్తుకూ ఆచార్యులు. ఈ మాట నిజం! నిజం! నిజం. ఆ స్వామి అన్ని లోకాలనూ పాపకూపంనుండి ఉద్ధచించగల సమర్థులు. మహనీయులు. ఇందులో ఏమాత్రమూ అనుమానం లేదు. *(సశేషం)*



# అహో! భారతమ్

(గత సంచిక తరువాయి)

అరణ్యపర్వము

శ్రీమతి డా॥టి.కె. చూడామణి-సికింద్రాబాద్

అరణ్యవాసానికి బయలుదేరారు పాండవులు. జూదమాడి ఆ వ్యసనం ధర్మరాజు సర్వస్వాన్ని కోలుపోయిన విషయం లోకానికి గొప్పపాఠం. ఎంతటివాడైనా వ్యసనపరుడైతే కష్టాలు తప్పవు. పాండవులకీ అంతే. పాండవులు ఉత్తరదిక్కుగా బయలుదేరారు. వారి వెంట ముఖ్యసేవకులు ఇంద్రసేనుడు మొదలగువారు పదునాల్గువేల రథాలతో బయలుదేరారు. ఉపపాండవులను తీసుకొని సుభద్రాభిమన్యులు బయలుదేరారు.

ద్రౌపదికి ధర్మరాజుకు కల్గిన పుత్రుడు ప్రతివింధ్యుడు
ద్రౌపదికి భీమునికి పుట్టినవాడు శ్రుతసోముడు.
కృష్ణకి అర్జునునికి కల్గిన కుమారుడు శ్రుతకీర్తి
పాంచాలికి నకులునికి పుట్టినవాడు శతానీకుడు
ద్రౌపదికి సహదేవునికి కల్గిన పుత్రుడు శ్రుతసేనుడు

వీరిని ఉపపాండవులంటారు. వీరితో కలిసి పాండవులు అరణ్యాలకు పోతుంటే పౌరులు దుఃఖపడిపోయారు. చక్కగా రాజ్యం చేస్తున్న పాండవులను ద్యూతం అంటూ పిలిచి, అన్యాయంగా ఓడించి అరణ్యానికి పంపడం ఈ తండ్రికొడుకులకు తగిన పనేనా? విశేషమేమిటో గాని భీష్ముడుగాని, ద్రోణుడుగాని, కృపుడుగాని, విదురుడుగాని ఎందుకు అడ్డుకోలేదు? అంటూ బాధపడిపోయారు. "ఛీ-ఈ దుర్యోధనుడు ఆ దుర్మార్గులైన కర్ణ, శకుని, దుశ్శాసనులతో కలసి పాలించే రాజ్యంలో మనమెలా ఉండగలం? మనంకూడా పాండవులతో పాటే అడవులకు పోదాం" అంటూ పాండవులదగ్గరికి వచ్చారు. "ఓ పాండవులారా! మమ్మల్ని ఇక్కడే విడిచి వెళ్ళడం మీకు న్యాయంకాదు. మీతో మమ్మల్ని కూడా తీసుకొని వెళ్ళండి. దుర్మార్గులతో ఉంటే అటువంటి బుద్ధులే వస్తాయి. దయచేసి మమ్మల్ని అనుమతించండి. మీతో వచ్చేస్తాం అంటూ గోలచేశారు. విన్నాడు ధర్మరాజు.. అయ్యలారా! అరణ్యవాసంలో కష్టాలు మీకు తెలియవా? వేళకి నిద్ర-ఆహారం కూడా ఉండవు. మాకూ ఉండవుకాని మమ్మల్ని గౌరవించి వచ్చిన మీకుకూడా లేకపోతే ఎలా భరింపగలను? నా సోదరులు ఆహారం సంపాదించగలిగిన సమర్థులే అయినా వారిని మాత్రం ఎంతవరకు కష్టపెట్టగలను? దయచేసి మీరు మాతో రావద్దు. వెనక్కి మీ ఇళ్ళకి వెళ్ళిపోండి" అంటూ చేతులు జోడించి ప్రార్థించాడు. అతని ముఖంలో దైన్యాని చూడలేక శోకిస్తూ, చాలామంది ఇళ్ళకు వెళ్ళిపోయాడు. వేదాచార్య పరాయణులైన పండితులు, పురోహితులు, ధౌమ్యుడు ఇలా కొంతమంది ఆయనమాట వినక వెంటపడి వచ్చారు. ఆ ప్రేమకి పొంగిపోవాలో, తన స్థితికి క్రుంగిపోవాలో తెలియక ధర్మరాజు తల్లడిల్లాడు.

అరణ్యంలో ప్రయాణం సాగుతోంది. రాత్రి, పగలు ప్రయాణంచేసి, ఒక మఱ్ఱిచెట్టుక్రింద విడిది చేసారు. ఆ చెట్టు పేరు "ప్రయాణం". తెల్లవారేసరికి వేదమంత్ర పఠనం హాయిగా వినిపించింది. అగ్నిహోత్రాలు ప్రజ్వరిల్లాయి. ఆనందంగా వాటిని విని, దర్శించిన ధర్మరాజు ఆ వేదపండితులను చేరి "అయ్యా! అన్నీ పోగొట్టుకొని అడవిలోపడిన మాతో మీ కెందుకీకష్టం చెప్పండి! పండ్లు, దుంపలు తింటున్న మాతో ఎంతకాలం ఇలా గడుపుతారు? ఈ అడవి ప్రమాదాలు మీకు తెలియవా చెప్పండి? నామాట వినండి! వెనుకకకుపొండి" అంటూ ప్రార్థించాడు. కానీ, బ్రాహ్మణులు "మీరు తప్ప మాకు వేరే దిక్కులేదు" అంటూ కాళ్ళపై పడ్డారు. "మా ఆహారాన్ని మేమే సంపాదించుకుంటాం! దయచేసి కాదనకండి" అన్నారు. ఆనందంగా అన్నీ అరగించే మీరు ఇలా కందమూలాలతో గడపడం చూస్తూ ఎలా సహించగలను అనుకున్నాడు ధర్మరాజు. అతని దుఃఖాన్ని చూచి, "జనకగీతాలు" అనే శ్లోకాలలోని పరమార్థాన్ని తెలియచేసాడు శౌనక మహర్షి. "నాయనా శోకింపవలసిన సందర్భాలు వేలలో ఎదురవుతాయి. భయపడదగిన అంశాలు



వందల్లో వస్తాయి. వాటిని చూచి, మూఢులే బాధపడతారు. పండితులు పట్టించుకోరు. అసలు ధనాన్ని కోరుకోవడంలో అన్నీ బాధలే...." అంటే, ధర్మరాజు ఇలా అన్నాడు... "మహర్షీ! నేను భోగాలకోసం ధనంకావాలని అనుకోవడంలేదు. గృహస్థ తనపై ఆధారపడినవారందరికీ అన్నపానాలు సమకూర్చాలి. అతిథులను పూజించాలి. ఇటువంటి ధర్మాలని రక్షించడంకోసమన్నా ధనం కావాలి అని అనుకుంటున్నా" నన్నాడు, విన్నాడు శౌనకుడు. ధర్మరాజు ధౌమ్యునికి నమస్కరించి, నేనేమిచెయ్యాలి చెప్పండి! అని ప్రార్థించాడు. ధౌమ్యుడు "ధర్మరాజా! పూర్వం ప్రాణులన్నీ ఆకలితో బాధపడుతుండగా చూచి, సూర్యుడు భూసారాల్ని గ్రోలి, మేఘరూపంలో ఓషధులను సమీకరించి, చంద్ర కిరణాలద్వారా ఓషధులను పెంచి, వాటినుండి అన్నాన్ని పుట్టించాడు. అందువల్ల అన్నం సూర్యమయం. కాబట్టి సూర్యుని పూజించు, నీ కోరికలు నెరవేరుతాయి. ఆ మహాజ్ఞాని ముల్లోకాలను రక్షిస్తున్నవాడు" అని చెప్పాడు. అంతేకాదు, ధర్మరాజుకు ఆదిత్యనామాలు 108 కూడా చక్కని అర్థాలతో వివరించి, ఉపదేశించాడు. ఈ మంత్రాలు మొదట ఇంద్రుడు నారదునికి చెప్పాడు. నారదునివల్ల వసువు, ఆ వసువు ధౌమ్యునికి చెప్పినవి. అంత పవిత్రనామాలను మంత్రోపాసనచేస్తే నీ కోరిక సిద్ధిస్తుంది' అన్నాడు ధౌమ్యుడు.

ధౌమ్యుడు ఉపదేశాన్ని స్వీకరించి, ధర్మరాజు గంగాజలాలలో నిలిచి, నిష్ఠతో మంత్రాలను ఉపాసించాడు. సూర్యుడు ఆనందించాడు. వేదస్వరూపుడు పాపహరుడు ముల్లోకాలవారికి నేత్రంవంటివాడయిన సూర్యుడు ధర్మరాజుకి ప్రత్యక్షమయ్యాడు. "రాజా! నీ తపస్సు నాకు నచ్చింది. నీవు అడవిలో ఉండే 12 సం॥లు నీ పాకశాలలో ద్రౌపది వంటతో పళ్ళు, వేళ్ళు, కాయగూరలు అన్నీ, భక్ష్య, భోజ్య, లేహ్యాలుగా అక్షయ్యంగా తయారవుతాయి" అంటూ ఒక రాగిపాత్రనిచ్చి మాయమైనాడు సూర్యుడు. ఆ పాత్రలో ద్రౌపది తయారుచేయాలనుకునే పదార్థాలు ఎన్నోరకాలుగా మారి, అందరికీ ఆనందాన్ని తృప్తిని ఇచ్చేది. వేలమందికి సంతర్పణ జరుగుతూ ఉండేది. ఆ ప్రసాదాన్ని పాండవులు, తరువాత ద్రౌపదీ తీసుకొని, ప్రసాదంగా భుజించేవారు. కొంతకాలమయ్యాక పాండవులు కామ్యకవనానికి బయలుదేరి వెళ్ళారు.

హస్తినాపురంలో ధృతరాష్ట్రుడు ఒకనాడు విదురుని పిలిపించాడు. వెంటనేవచ్చి, నమస్కరించాడు విదురుడు. అతనిని దగ్గరగా రమ్మని, నాయనా నీవు చాలా బుద్ధిమంతునివి. మరి, ఇప్పుడు ఆ పాండవులు ఏంచేయగలరంటావు? అని అడిగాడు. విదురుడు "ఒకక్షణం మౌనంవహించి, ఆ పాండవులు దేవతాంశ సభూతులు, ధైర్యవంతులు. వారి గొప్పదనం నీకుకూడా తెలుసు. మోసం జూదం వల్ల వచ్చే నష్టాలు నేను నీకు చెప్పాను. నా మాటను వినలేదు. కొడుకుమాటల్లో పడి, అధర్మం చేశావు. ఇప్పటికైనా ఫరవాలేదు. పాండవులను వెనక్కి రప్పించు, వాళ్ళరాజ్యం వాళ్ళకు ఇచ్చై. దానివల్ల నీకు మంచిపేరొస్తుంది. కర్ణ, శకుని, దుశ్శాసనుల మాటవిన, నీ కొడుకు చేసే చెడ్డపనులకు అంగీకరించకు. నీ కొడుకు పుటింనపుడే ఎన్ని చెడ్డశకునాలు కనిపించాయి చెప్పు! నా మాట విన్నావా?" అన్నాడు.

(సశేషం)

## విశేష సూచన

**ప్రియమైన భక్తినివేదన పాఠకులకు, భగవద్బంధువులకు సూచన**

**మీరు జీవా ప్రాంగణంలోని సమాచారం కోరుతున్నారా?**

**శ్రీరాంనగర్ జీవాలో జరిగే వివిధ కార్యక్రమాల గురించి, స్వామివార్లు ప్రాంగణంలో ఉన్నారా? లేరా? ఇలాంటి ఎన్నో సమాచారాలు మీరు తెలుసుకో కోరుతున్నారు. మీకు ఏ సమాచారం కావలసివచ్చినా జీవా రిసెప్షన్ ఫోన్ నెం - 9553549971 9553549972.**

## భక్తినివేదన పాఠకులకు సూచన

**భక్తినివేదన చందాకు సంబంధించిన వివరాలను, సమాచారాన్ని ఈ క్రింది ఫోన్ నెంబరుతో మాత్రమే చేసి పొందవచ్చు.**
**సీతానగరం - ఫోన్. 08645- 272929,272353**


వ్యక్తిత్వ వికాసానికి ... నాణ్యమైన సాంకేతిక విద్యా బోధనకు

కళ్ళం హరనాధరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ


శ్రీ కళ్ళం హరనాధరెడ్డి
చైర్మన్ : కళ్ళంగ్రూప్




బిటెక్ కోర్సులు
కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(సియస్ఇ)
ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఇఇఇ)
ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ ఇంజనీరింగ్ (ఇసిఇ)
సివిల్ ఇంజనీరింగ్ (సిఇ)
మెకానికల్ ఇంజనీరింగ్ (ఎమ్ఇ)

EAMCET Code KHIT

మేనేజ్‌మెంట్ సీట్స్ కొరకు సంప్రదించండి : సెల్ : 98856 04528, 94402 61773, 94910 73337.

NH- 5.10వ కి.మీ వద్ద, కళ్ళం స్పిన్నింగ్ మిల్స్ వెనుక, చిలకలూరిపేట రోడ్, చౌడవరం, గుంటూరు- 19. ఫోన్ : 0863 2119726.

సిటీ ఆఫీస్: ఫస్ట్‌లైన్, గుజ్జనగుండ్ల సర్కిల్, గుంటూరు -6. ఫోన్: 0863 2272345.

M.Tech :- CSE

# ఉపనిషత్ కథలు

## నచికేతోపాఖ్యానం - 4

శ్రీమాన్ నోలేటి రామకృష్ణమాచార్యస్వామి - హైదరాబాద్

(గత సంచిక తరువాయి)

ఏ పరబ్రహ్మం అయితే ఈ లోకంలో ఉందో, ఇతర లోకాలలో కూడా ఉందో ఆ పరబ్రహ్మంలో ఎవరు భేదమున్నట్లు భావిస్తున్నాడో వాడు జననమరణ చక్రంలో పడి ఉంటారు. పరబ్రహ్మంలో భేదమున్నట్లు భావించడమంటే శ్రీమన్నారాయణుని కాక ఇతరులను భగవంతుడని తలవడవన్నమాట. ఈ సర్వాంతర్యామియైన పరబ్రహ్మము నిర్మలమైన మనసు చేతనే దర్శింపదగినది. ఈ పరమాత్మ యందు కొంచెం కూడా నానాత్వం లేదు. ఎవడైతే ఈ పరబ్రహ్మంలో భేదాలున్నట్లు భావిస్తున్నాడో అలా భావించేవాడు ఒక మృత్యువు నుండి మరొక మృత్యువును పొందుతున్నాడు. అంటే జనన మరణ చక్రంలోనే బంధింపబడి మోక్షానికి దూరమౌతున్నాడని అర్థం. నాయనా నచికేతా! ఆ పరమాత్మ సర్వలోకములలోనూ, సర్వ పదార్థములలోనూ అంతర్యామియై నియామకుడై వున్నాడు. ఆ పరమాత్మ మానవుని శరీర మధ్య భాగములో హృదయకోశంలో అంగుష్ఠమాత్రుడై నిలిచిఉంటాడు. ఆ పరమాత్మ సర్వాంతర్యామి కనుక ఆ జీవుని దేహంలో ఉన్న మాలిన్యాన్ని చూసి అసహ్యించుకోడు. ఆ పరమాత్మ యొక్క గొప్పతనం అలాంటిది. ***ఈ అంగుష్ఠమాత్ర పురుషుడే సర్వ ఆత్మలకు ఆత్మయై అగ్నివలె ప్రకాశిస్తున్నాడు.*** ఆతడే నేడు మన కనుల ముందున్న ఈ సర్వపదార్థములకు స్వామి. రేపు కనబడే సర్వ పదార్థములకు కూడా ఆతడే స్వామి. నీకు ఇంతవరకు బోధించిన బ్రహ్మము యొక్క స్వరూపం ఇదే.

పర్వత శిఖరం మీద కురిసిన వాన అంతా ఒకే జలరూపమైనా అది అనేక వాగులు, వంకలు, జలపాతములై పర్వత ప్రాంతాల్లో వేర్వేరు మార్గాలలో ప్రవేశించి అనేక ప్రవాహాలుగా మారుతున్నాయి. అలాగే ఒకే ఈశ్వరునిలో ఉన్న దేవ, మనుష్య, పశు, పక్ష్య, స్థావరాది ఆకారాలుగా ఉన్న ఆ రూపాలన్నీ ఆ వ్యక్తులకే చెందినవనీ, అందువలన సర్వమూ భిన్నమనీ తలచి వాటిని బ్రహ్మాత్మకంగా గుర్తించని వాడు ఆయా శరీరములనే పొందుతూ మరల మరల నరక కూపంలో పడుతున్నాడు. అంటే సర్వాన్ని బ్రహ్మాత్మకంగా చూసే వాడికి ఆపై పదార్థాల రూపాలు కనిపించక అన్నింటిలోను భగవంతుడే కనబడతాడు. అందువలన ఆ వస్తువులతో అతని ప్రవర్తన కూడా బ్రహ్మము అని తెలిసి వ్యవహరించినట్లే ఉంటుంది. అప్పుడు అతనికి ఏ వస్తువును చూసినా భయము ఉండదు, అసహ్యము ఉండదు. ఎందుకంటే సర్వము బ్రహ్మాత్మకమే కదా! ఓ నచికేతుడా! స్వచ్ఛమైన జలంలో మరికొంత స్వచ్ఛమైన జలం కలిపితే ఏ విధంగా అయితే ఏకాకారాన్ని పొంది స్వచ్ఛంగా కనబడుతుందో అలాగే ఆ పరబ్రహ్మాన్ని ధ్యానించే యోగి యొక్క జీవాత్మ కూడా అచ్ఛంగా పరమాత్మతో పరమసామ్యాన్ని పొందుతుంది. అంటే ఆ జీవుడికి మొత్తం ప్రపంచాన్ని బ్రహ్మాత్మకంగా చూస్తే శక్తి కలుగుతుంది.

**జీవాత్మకు రక్షకుడు పరమాత్మే**

ఇక ఈ సృష్టిలోని జీవులన్నింటిని పరమాత్మ ఎలా రక్షిస్తాడో తెలుసుకోండి. నిజానికి జీవాత్మ జనన మరణాది వికారములు లేనివాడు. ఆతడు 11 ద్వారాలు కలిగిన శరీరమనే నగరానికి అధిపతి. మనకి 11 ద్వారాలు ఎక్కడ ఉన్నాయన్న శంక కలగవచ్చు. ఎందుకంటే మనకున్నవి నవరంధ్రాలే కదా! మరి వేదం 11 అని ఎందుకు చెప్పింది? మిగిలిన రెండూ ఏవి? అవేంటంటే ఒకటి నాభి, రెండవది శిరస్సులో ఉండే బ్రహ్మరంధ్రం. అటువంటి జీవాత్మని, అంతర్యామి అయిన భగవంతుణ్ణి ధ్యానించినట్లయితే దుఃఖానికి వశంగాక ప్రకృతిబంధం నుండి విముక్తుడై భగవత్ సాన్నిధ్యాన్ని పొందుతాడు. అంటే ముక్తుడౌతాడు. ఇటువంటి ముక్త స్వరూపం కూడా భగవదాత్మకమే.

సర్వవ్యాపి అయిన పరమాత్మ యొక్క స్వరూపంలో సూర్యుడు, వాయువు, అగ్ని, అతిథి, అభ్యాగతుడు, మానవ శరీరంలో ఉండే జీవులు, సత్యలోకంలో ఉండే జీవులు, పరమపదంలో వుండే నిత్యముక్త జీవులు, పృథివిలోవున్న జీవులు, జలంలో పుట్టిన జీవులు, యజ్ఞఫలాలు అయినటువంటి ఊర్ధ్వలోకాలు సర్వమూ ప్రతిష్ఠితమై ఉంటాయి. కాబట్టి ఆ జీవులు ఎలా తమ జీవనాన్ని సాగించాలన్నది ఆ పరమాత్మపైననే ఆధారపడి ఉంటుంది అని అర్థం అవుతోంది కదా! మరి వారి జీవనం ఎలా సాగుతోంది? పరమాత్మ వారి ఉనికిని ఎలా నిలబెడుతున్నాడు?

సర్వప్రాణుల హృదయంలో ఉండే పరమాత్మ ప్రాణవాయువును పైకి వెళ్ళేలా ప్రేరేపిస్తాడు. అపానవాయువును శరీరంలో క్రింద భాగానికి వెళ్ళేలాగా ఆజ్ఞాపిస్తాడు. పరమాత్మ అలా

**మార్చి నెల మెదడుకు మేత సమాధానములు**

1.ఒకటి; 2.తిరుమంగైఆళ్వార్లు; 3.భూతపురి; 4. రెండవ కులోత్తుంగ చోళుడు; 5.అమ్మ; 6.దేవరాజగురువు; 7.శ్రీరంగనాథుడు; 8.కుంతీదేవి; 9.తాళ్ళపాక చిన్నన్న; 10.చతుర్ముఖబ్రహ్మ; 11.పుణ్యఅనేపద్మం; 12.వారి బుద్ధిని అపహరిస్తారు; 13.భూదేవి; 14.సుందరకాండ పారాయణం; 15.పరాశర సంహిత; 16.శ్రుతప్రకాశిక; 17.ఋష్యశృంగుడు; 18.పరిపాలకులు; 19.శ్రీకూర్మక్షేత్రం.

ప్రతి ప్రాణి యొక్క జీవన ప్రక్రియ కొనసాగేలా చూస్తాడు. అలాంటి పరమాత్మని సత్వగుణ సంపన్నులైన వారందరూ తమ హృదయకోశంలో సూక్ష్మరూపుడై, ప్రేరకుడై ఉన్నట్లు ధ్యానించి సాక్షాత్కారాన్ని పొందుతారు. అందువలన సర్వకాల సర్వావస్థల్లో ఆ భగవంతుడినే ఆరాధించాలి. అదే మన కర్తవ్యం.

దృఢమైన శరీరము కలవాడైనా, మరణానికి సిద్ధంగా ఉన్న దుర్బలుడైనా, శిథిలమైన శరీరం కలవాడైనా ఉపాసకుడికి వేరే కర్తవ్యం ఏముంటుంది? ఆ భగవంతుడిని ఆరాధించడం తప్ప.

అలాంటి ఉపాసకుని ఆత్మ కూడా భగవత్ స్వరూపమే. సర్వమూ బ్రహ్మాత్మకమే అని తలచి బ్రహ్మమును ఉపాసించే వారికి ఇక చేసే కర్తవ్యమంటూ ఏమీ ఉండదు. ***అలా కృతకృత్యుడైన ఆ ఉపాసకుడు చేయాల్సిందేమీ ఉండదు. ఆతడు చేసిందే కర్మ. ఆయన నడచిందే మార్గం. అలాంటి ఉపాసకుడికి ఆ శరీరం రాలి పోగానే ఉత్తర క్షణంలో మోక్షం తప్పదు.***

ఈ భూమండలంలో ఉన్న జీవులు ప్రాణవాయువు వలన జీవించడం లేదు. ప్రాణాపాన వాయువులకు కూడా ఆధారభూతుడైన పరమాత్మపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. ఇందుకు ఆ భగవంతుడు ప్రాణాపాన వాయువులను నియమిస్తున్నాడని చెప్పబడింది. దాని వలన పైకి మానవ జీవితం ఆ వాయువు వలననే జరుగుతున్నట్లనిపించినా నిజానికి ప్రాణులకు అసలు జీవనం సాగేది భగవంతుడి వలననే.

ఓ నచికేతా! అతి రహస్యమైనది, సనాతనమైన బ్రహ్మ తత్త్వాన్ని గురించి నీ కింతవరకూ చెప్పాను. ఇక జిజ్ఞాసువువయిన నీకు మోక్షస్వరూపాన్ని, జీవస్వరూపాన్ని, బ్రహ్మము యొక్క కళ్యాణాది గుణాలను చెపుతాను విను.

కొన్ని జీవాత్ములు శరీర ప్రాప్తికై స్త్రీ గర్భకోశాన్ని పొందుతారు. మరికొందరు వృక్ష శిలాది స్థావర రూపాలను పొందుతారు. అంటే వారు తమ తమ పుణ్య పాప కర్మానుసారంగా ఆస్తిక నాస్తిక జ్ఞాన తారతమ్యాన్ని బట్టి వారికి దేవ, మానవ, పశు, పక్షి, క్రిమి, కీటాది జన్మలను పొందుతారు. *(సశేషం)*


## STATEMENT OF OWNERSHIP AND OTHER PARTICULARS OF BHAKTHINIVEDANA

*FORM IV* (See Rule 8)

1. Place of publication : Sitanagaram, Guntur
2. Language / Periodicity : Spiritual Telugu Monthly
3. Printer's Name : **Sriman Printers & Processors**
   Nationality : Indian
   Address : **JEEYAR EDUCATIONAL TRUST,** Sitanagaram, Guntur Dt. Andhra Pradesh-522 501
4. Publisher's Name : **H.H. Sri Sri Sri Tridandi Chinna Srimannarayana Ramanuja Jeeyar Swamiji**
   Nationality : Indian
   Address : **JEEYAR EDUCATIONAL TRUST,** Sitanagaram, Guntur Dt. Andhra Pradesh-522 501
5. Editor's Name : Sri **S.V. Rangaramanujacharyulu**
   Nationality : Indian
   Address : S/o. Lakshmanacharyulu, JIVA, Sriramnagar, Shamshabad, R.R.Dist. Andhra Pradesh.
6. Name and address of individuals who own the news paper and partners of share holders holding more than one percent of the total capital : Nil
7. R.N.I.No. : 52762/91

I, Chinna Srimannarayana Ramanuja Jeeyar Swamiji herebydeclare that the particulars given above are true to the best of my knowledge and belief.

Dt. 31.03.2015

Sd/-
**SRI SRISRI TRIDANDI CHINNA SRIMANNARAYANA RAMANUJA JEEYAR SWAMY**
*Signature of Publisher*



నాణ్యమైన ప్లాట్లు మరియు ఫ్లాట్లు కొనుగోలుకు నమ్మకమైన అగ్రగామి సంస్థ
అభినందన హౌసింగ్ (ప్రై). లిమిటెడ్
సెంట్రల్ ఆఫీస్: 4వ లైను, పండరీపురం, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు. ఫోన్: 2354002.
మా బ్రాంచీలు: విజయవాడ1, విజయవాడ 2, విజయవాడ 3, గుంటూరు1, గుంటూరు 2, హైదరాబాద్, విశాఖపట్నం.
0866-6628668: 0866-6642428: 0866-6633668:. 0863-6641177: 0863-6454588:. 040-66637799:. 0891-2538686.

# శ్రీవేంకటాచల 'చిత్రే'తిహాసమాల -20



మూల సంస్కృత రచనం
శ్రీ అనంతాళ్వాన్

చిత్రానువర్తనం
సత్య శ్రీనివాస్ - సిద్ధాంతం

## బంగారు బావి

స్వామివారి బంగారు వాకిలిద్వారా సన్నిధికి ప్రవేశిస్తున్నప్పుడు, వకుళ మాత ఉన్న వంటశాలకు ముందు ఒక బావి, బంగారపు తాపడంచేసి ఉంటుంది. ఇది శ్రీదేవి స్వయంగా తీసిన బావి అని పురాణం చెబుతున్నది. దీన్ని తొండమాన్ చక్రవర్తిగా మరుజన్మనెత్తిన రంగదాసు అనే శూద్రభక్తుడు ఉద్ధరించినది. దానికి తొండమానుడు బంగారు తొడుగువేయించి, దృఢపరచాడు. ఒకప్పుడు తొండమానుని నగరాన్ని శత్రువులు ముట్టడించినప్పుడు ఆర్తిగొన్న రాజు, స్వామికి తన భయాన్ని నివేదించడానికి వెళ్ళినప్పుడు, శ్రీభూదేవులతో విహరిస్తున్న స్వామి సన్నిధిలోని శ్రీదేవి, భూదేవులు, తొట్రుపడి, మాయమై, శ్రీదేవి స్వామి వక్షఃస్థలంలో పుష్పమాల మాటున చేరిందట. భూదేవి ప్రక్కనే ఉన్న బావిలో దూకి దాగికొన్నదట. భూదేవి ఉన్నబావి పూలబావికాగా, శ్రీదేవికి సంబంధించి వంటశాలలోను, స్వామి అభిషేకానికి వినియోగించ వీలుగా జలమున్న బావి ప్రస్తుతపు **"బంగారు బావి"** అయింది. పాపనాశనంలో జలం తేలేకపోయిన తిరుమలైనంబికి కిరాతరూపంతో వీలుగా ఆకాశగంగను స్వామి ఏర్పరచినా, దానికి కూడా వెళ్ళలేనిదశలో బంగారు బావినీరే స్వామికి వినియోగించవచ్చని శ్రీమద్యామునులు నిర్దేశించారట. ఆకాశగంగ-పాపనాశనం, బంగారు బావి జలాలు ఈ మూడూ సమానంగా స్వామికి వినియోగార్హాలని ఇతిహాసమాల చెప్పింది.





తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీమాన్ కె. చంద్రశేఖర్‌రావుగారితో యాదాద్రిక్షేత్రాన్ని ఏరియల్‌వ్యూ ద్వారా పరిశీలిస్తున్న శ్రీచిన్నజీయర్‌స్వామివారు



యాదాద్రిక్షేత్ర సందర్శనానంతరం శ్రీస్వామివారి సూచనలను తెలుసుకుంటున్న శ్రీమాన్ కె. చంద్రశేఖరరావు, అర్చకబృందం



కరీంనగర్ జిల్లా, రాయకల్ గ్రామంలో ఒక భవనాన్ని జీయర్‌గురుకులానికి అప్పగించిన మహారాష్ట్ర గవర్నర్ శ్రీమాన్ విద్యాసాగర్‌రావుగారు, పాల్గొన్న తెలంగాణా ముఖ్యమంత్రిగారు.



మన్మథనామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించిన శ్రీస్వామివారు



సీతానగర గ్రామంలో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న సేవాసంస్థలు, ప్రముఖులు, విద్యార్థులు

చిత్రకథ-41

# రామానుజ చిత్రకథ




ఇంతకీ ఎలా ధరించాలంటారు?
అంగుష్ఠం పుష్పిదం ప్రోక్తం, మధ్యమాతు యశస్కరీ
అనామికా అన్నదా ప్రోక్తా తర్జనీ మోక్షదాయినీ
వ్రేళ్ళంత పరిమాణమా?
కాదు,
ఆయా వ్రేలితో ధరించిన వారికి కలిగే ఫలితం చెప్తోంది.
బ్రొటనవ్రేలితో ధరిస్తే పుష్టినిస్తుంది.
మధ్య వ్రేలితో ధరిస్తే కీర్తి.
ఉంగరం వ్రేలితోనైతే తిండి లభిస్తుంది.
చూపుడు వ్రేలితో ధరించడం మంచిది. సమస్యల నుండి దూరం చేస్తుంది.
అక్కడే అవి ఎంతెంత పొడుగుండాలో కూడా చెప్పింది సుమా!


మధ్యలో ఏం పెట్టాలి?
మధ్యలో శ్రీచూర్ణమే ధరించాలి.
సాంతరాళోర్ధ్వపుండ్రస్య మధ్యే శ్రీశ్రేష్ఠధామని
హరిద్రాసార సంభూత రజసా ధారయేత్ శ్రియమ్!
మరి హరిద్రాచూర్ణం పసుపుగ ఉంటుందిగద!
పసుపును శుద్ధి చేయాలి. అప్పుడే అది ధరించ తగినదౌతుంది.
శుద్ధి చేసేదెలా?


ఒక్కొక్క ద్రవ్యాన్ని ఒక్కొక్కరకంగ శుద్ధి చేస్తారు.
పసుపుని నిమ్మరసంతో శుద్ధి చేయాలి. అప్పుడది ఎఱ్ఱగ మారుతుంది.
దానినే 'శ్రీచూర్ణం' అంటారన్నమాట.
"శ్రీచూర్ణం శ్రీకరం దివ్యం శ్రియశ్చాంగ సముద్భవం!
పుండ్ర ద్వయస్య మధ్యేతు ధార్యం మోక్షర్ధిభిర్నరై: !!"
సాత్వికులు అలానే శ్రీచూర్ణాన్ని ధరించాలని పరాశరస్మృతి స్పష్టం చేసింది.
" లక్ష్మీరూపం ధరేత్ నిత్యం అన్యద్రవ్యం నధారయేత్"
ఇతరమైనవేవీ ధరించవద్దని నిషేధించారుగూడ.
దీని వలన ప్రయోజనం చాల ఉందన్నమాట.
ఇంకా ఉంది...

శ్రీమత్ వరవర మునయే

# 50వ శ్రీమదుభయ వేదాంత సభలు

జై శ్రీమన్నారాయణ!

ది. 09-3-2015 నుండి 13-3-2015 వరకు,
5 రోజులు జరిగిన స్వర్ణోత్సవ వేడుకలో పాల్గొన్న ఉభయవేదాన్త
యతిశేఖరులు,పండితులు, విదూషీ మణులు తదితరులు



శ్రీభూసమేత శ్రీ కళ్యాణ
వేంకటేశ్వర స్వామివారి
దేవాలయ ప్రాంగణం,
వేదవిశ్వవిద్యాలయం,
సీతానగరం,
గుంటూరు జిల్లా.






స్వర్ణోత్సవ వేదికపై శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల జీయర్‌స్వామి, శ్రీమాన్ సముద్రాల వేంకట రంగరామానుజాచార్యస్వామి (ఆచార్యపీఠం అధ్యక్షులు) శ్రీమాన్ జి.గంగరాజు(జెట్ చైర్మన్), శ్రీమాన్ జె.రామేశ్వరరావు (జీవా అధ్యక్షులు),శ్రీమాన్ విద్యాసాగర్‌రావు (మహారాష్ట్ర గవర్నర్), శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామ చంద్ర రామానుజ జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి.



పండిత సభల స్వర్ణోత్సవ వేడుకలలో అన్వయించిన ఉభయవేదాంత పండితులు, విదూషీమణులు, వేదవిద్వాంసులు తదితరులు




శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల జీయర్ స్వామివార్లతో
స్వర్ణోత్సవ వేడుకల నిర్వహణను దిగ్విజయంగా నెరవేర్చిన ప్రముఖులు

## With Best Compliments from





# KAKATIYA CEMENT

**Quality Always - Ahead**

## 53 Grade Cement & White Crystal Sugar

**Sri P. VENKATESWARLU**
Chairman & Managing Director

# KAKATIYA CEMENT SUGAR & INDUSTRIES LIMITED

*Regd. Office :* 1-10-140/1, Gurukrupa, Ashok Nagar, Hyderabad - 500 020

✆:27637717, 27633627, Fax No : 040 - 27630172, E-mail : kcsil@sol.net.in

E-mail: info@kakatiyacements.com

*Cement Factory :*
Srinivasanagar, Jaggaiahpet,
Krishna Dist - 521 175
✆ 08654 - 200014
Fax No: 08654-296331

*Sugar Factory :*
Peruvancha Village, Kallur Mandal,
Khammam Dist - 507 209,
✆: 08761 - 287207
Fax No: 08761 - 287206

# ఆళ్వారుల వైభవము

## ( బుర్రకథ)

శ్రీమాన్ డా॥ మరింగంటి లక్ష్మణాచార్య , హైదరాబాద్

వేదిక (స్టేజి) ఖాళీగా ఉంటుంది. ఒకటి రెండు నిముషాలు గడిచిపోతాయి. వెనకాల బ్యానర్, మరియు శంఖం, చక్రం, తిరునామం, గరుడాళ్వార్, ఆంజనేయులవారున్న బ్యానర్ ఉంటుంది. ఇంతలో…ఓ వైపునుండి హఠాత్తుగా పరిగెత్తుకుంటూ వస్తాడు శేషన్న, బుసకొడుతున్నట్టుగా, రొప్పుతూ…

శేషన్న : ఏ మనుషులో ఏమో! (అటూ ఇటూ చూసి) అన్న మాట మీద నిలబడరు. చెప్పిన టైంకి రారు. (అటూ, ఇటూ తిరుగుతాడు అసహనంగా) ఇంతలో… సేనయ్య, గరుడన్నలు నింపాదిగా వస్తారు. (శేషన్న చూసి)

గరుడన్న: ఓరి ఓరి ఓరి… శేషన్న మనకంటె ముందుగానే వచ్చేవాడే!

సేనయ్య : ఎందుకురాడూ! కథంటే మరి చెవి కోసుకునే రకమయ్యే!

శేషన్న : చెవి కాదు, ముక్కూ కాలూ, వేలూ అన్నీ కోసుకుంటా నా సంగతి తెలిసిమరీ మీరిద్దరూ ఇలా ఆలస్యంగా రావడం…

గరుడన్న : చాల్లే సంబడం… ఇంతకు ముందెన్నడన్నా నువ్విలా వచ్చావా! అదీ ఇంత తొందరగా? పైగా మమ్మల్ని అంటావ్?

శేషన్న : అది కాదు గరుడన్నా? నిన్న నువ్వు అన్నవ్‌కదా! ఇవాళ నువ్వు అదేదో ఆడ్వాళ్ళ గురించి మంచి కథలు చెప్తానని…రాత్రంతా నిద్రపోతే ఒట్టు…ఎప్పుడు తెల్లారుతుందా? ఎప్పుడాకథలు వింటానా అని ఒకటే ఇదైపోయా!

సేనయ్య : ఓరి పిచ్చోడా! 'ఆడ్వాళ్ళ' కాదురా! 'ఆళ్వార్ల' కథలు… సరిగా అను, లేకపోతే కళ్ళుపోతాయ్.

శేషన్న : అపచారం… అపచారం (చెంపలేసుకుని) మన గరుడన్న 'ఆళ్వార్లు' అని అనే ఉంటాడు నా కలా వినబడింది, ఏంచెయ్యను? సరే! నేనొకటి విన్నా? నిజమేనా?

గరుడన్న : ముందు నువ్విన్నదేంటో చెప్తేగా బాబూ! అది నిజమో, అబద్ధమో తెలిసేది.

శేషన్న : భగవంతుడైనా, మహాత్ములైనా…ఆళ్ళు మన మాటల్ని కాక, మనంచేసే పూజల్ని కాక, మన మనస్సుని, మన ఆత్మ శుద్ధిని చూస్తారట.

సేనయ్య : నిజమే అనుకో. 'రామ రామ' అనే అహంకారియైన గొప్ప పండితుడికన్న, 'మరా మరా' అనే నిజమైన సామాన్య భక్తుడే భగవంతుడికి ప్రియం… అలా అని చెప్పి మనం ఎప్పుడూ 'మరా మరా' అని కాక, అర్థం తెలుసుకొని 'రామ రామ' అని పార్థిస్తూ ఉండాలి. శరణాగతి చెయ్యాలి. చక్కగా మనసుపెట్టి ప్రార్థించాలి.

సేనయ్య : ఇంతకీ అసలు సంగతి…?

గరుడన్న : దానికే వస్తున్నా! ఇందాక మనవాడేమన్నాడు? "ఆళ్వార్లు" అనే మాటకి బదులు "ఆడ్వాళ్ళు" అన్నాడు కదా? మన వాడికి భక్తి ఉంది, నిజమే, ప్రపత్తి ఉంది, అదీ నిజమే, కాని…ఆమాటకి అర్థం కనక తెలిసి ఉంటే, అలా అని ఉండేవాడు కాదు, అవునా?

శేషన్న : మహబాగా చెప్పావ్ గరుడన్నా? నిన్న నువ్వన్నావ్ కదా? ఆడ్వాళ్ళ…కాదు, కాదు. ఆళ్వార్ల గురించి, వాళ్ళ గొప్పదనం గురించి ఇవ్వాళ చెప్తానని. అందుకే మీకన్న ముందుగ వచ్చేసా. ఎంతో గొప్పగా ఉంటాయని చెప్పావుకద వాళ్ళ జీవితాలు! ఆం మరి ఇక ఆలస్యం ఎందుకు, చెప్పన్నా!

సేనయ్య : అదిగో! అటుచూడు గరుడన్నా! మనోళ్ళంతా కూడా వచ్చేసారు. అందరూ ఎంతో ఉత్సాహంగ, నిశ్శబ్దంగ, నువ్వు చెప్పే కథ – విందామని

వచ్చారు అరె, చిన్న పిల్లలు కూడా వచ్చారే! ఇక… ఆలస్యం వద్దన్నా! ఆళ్వార్ల దివ్యకథలు అందుకో అన్నా!

గరుడన్న : ఆళ్వారాదుల దివ్యవైభవం… వినగా రారండి 'ఆత్మానందం', 'స్వామి' కటాక్షం పొందగ రారండి ॥2 సార్లు॥

శేషన్న : బాగుంది, ఆళ్వారాదుల గురించి తెలుసుకుంటే ఆత్మానందం, శ్రీమన్నారాయణ కటాక్షం

కలుగుతాయన్న మాట, అదిసరే!…

అసలు, 'ఆళ్వార్' అనే మాటకి అర్థం చెప్పన్నా!!

గరుడన్న : భూలోకాన మనుషుల దుస్థితి, శ్రీహరి చూసాడూ… శ్రీహరి చూసాడు
శాస్త్రాలన్నీ వ్యర్థంకాగా…వేదన చెందాడూ… వేదన చెందాడు
జీవుల బాధలు, చూసిన దైవం హృదయం

కరిగిందీ... హృదయం కరిగింది
తథికిట తథికిట తోం, తథికిట తథికిట తోం
॥వినరా॥

సేనయ్య : అద్సరే...'ఆళ్వార్' అంటే....

శేషన్న : అబ్బబ్బ! నాకన్నా నీకే తొందర ఎక్కువైందే? గరుడన్నని చెప్పనీ!

గరుడన్న : ఆళ్వారంటే, భక్తిలో...సై.. (ఇద్దరూ) (సేనయ్య, శేషన్న)
మునిగి తేలుతూ ఉందురూ...సై...(ఇద్దరూ)
శ్రీహరి దివ్య గుణములూ...సై...
నిత్యం పలుకుతు ఉందురూ...సై...(ఇద్దరూ)
తనివి తీరగా పాడుతూ...సై...(ఇద్దరూ)
జీవుల బాగును కోరుతూ...సై...
ఎన్నో రచనలు చేసిరి (2 సార్లు) (ఇద్దరు)
॥వినరా॥

గరుడన్న : ఇంతేకాదు....లోకోజ్జీవన లక్ష్యంగా...తందానా, తాన తందనా, మోక్షప్రాప్తియే ధ్యేయంగా... తందానా, తాన తందనా
జీవించారు ఆళ్వార్లు తందానా తాన, తాన తందనా, తందాన తాన, తాన తందాన

శేషన్న : ఓహో! 'ఆళ్వార్' అంటే...శ్రియ:పతి దివ్య కళ్యాణగుణాలు అనే అమృత ప్రవాహంలో మునిగి, తనివితీరా అనుభవించి, ఆనందించే మహానుభావుడన్న మాట.

సేనయ్య : అన్నమాటకాదు...ఉన్నమాట...అదిసరే! ఈ ఆళ్వార్లు అనే దివ్యభక్తులు ఎంతమంది? వారిపేర్లు ఏమిటి?

గరుడన్న: భాగవతంలోని పదకొండవ (ఏకాదశ) స్కంధంలోని ఐదవ అధ్యాయంలో ఓ శ్లోకం మనకి ఆళ్వార్ల గురించి వివరిస్తుంది.

అదేమిటో చెప్తా విను.

**కృతాదిషు నరా రాజన్! కలావిచ్ఛన్తి సంభవమ్!**
**కలౌఖలు భవిష్యన్తి నారాయణ పరాయణాః!**
**క్వచిత్ క్వచిన్ మహారాజ! ద్రమిడేషు చ భూరిశః !**
**తామ్రపర్ణీ నదీ యత్ర కృతమాలా పయస్వినీ!**
**కావేరీచ మహాపుణ్యా ప్రాతీచీ చ మహానదీ!!**
**యే పిబంతి జలం తాసాం మనుజా మనుజేశ్వర**
**తేషాం నారాయణే భక్తిః భూయసీ నిరుపద్రవా!!**

దీనికి క్లుప్తంగా సారాంశం ఏమంటే?

కృత, త్రేతా, ద్వాపర యుగాల్లో జన్మించిన జ్ఞానులే తిరిగి కలియుగంలో జన్మించాలని కోరుకుంటారు. కారణం కలియుగంలో శ్రీమన్నారాయణుని గొప్ప భక్తులు విశేషంగా ద్రవిడదేశంలో, తామ్రపర్ణి మొదలైన నదుల తీరాల్లో జన్మిస్తారని వారి నమ్మకం. ఈ శ్లోకంలో తెలిపిన నదుల తీరాల్లో ఉండే పట్టణాల్లోనే శఠగోపులు, మధురకవులు వంటి ఆళ్వారాదులంతా జన్మించి, తాము తరించి, ఇతరుల్ని తరింపచేస్తారు.

సరే, ఇప్పుడు ఆ ఆళ్వార్ల పేర్లు చెప్తా, విను.

**భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ**
**శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్ ।**
**భక్తాంఘ్రిరేణు పరకాల యతీంద్ర మిశ్రాన్**
**శ్రీమత్ పరాంకుశ మునిం ప్రణతోస్మి నిత్యమ్ ॥**

సేనయ్య: మొత్తం ఈ ఆళ్వార్లు ఎంతమంది?

శేషన్న: నాకు తెలిసి వీళ్ళు పన్నెండు మంది ఏమంటావ్ గరుడన్నా!

గరుడన్న: అవును! వీరి సంఖ్య పన్నెండు. నిజానికి ఆళ్వార్లుగా చెప్పబడేవారు పదిమందే.
పొయ్‌గై ఆళ్వార్, పూదత్తాళ్వార్, పేయాళ్వార్, తిరుమళిశై ఆళ్వార్, నమ్మాళ్వార్, కులశేఖరాళ్వార్, పెరియాళ్వార్, తొండరడిప్పొడియాళ్వార్, తిరుప్పాణాళ్వార్, తిరుమంగై ఆళ్వార్

సేనయ్య: మరి మిగతా ఇద్దరో!

గరుడన్న: నమ్మాళ్వార్ల శిష్యులు మధుర కవి, పెరియాళ్వార్ కుమార్తె గోదాదేవి వీరిద్దరిని కూడా చేర్చి పన్నిద్దరు. అంటే పన్నెండు మంది ఆళ్వార్లు అని అంటారు. *(సశేషం)*

## కైంకర్య "శిరోమణి" గారు



గుంటూరు జిల్లా, పిట్టలవానిపాలెం వాస్తవ్యులు డా॥ గోకరాజు సుబ్బరాజు గారిసతీమణి, శ్రీమతి శిరోమణి గారు ది.1-2-2015 పరమపదించినారు. వీరు 1970సం॥ నుండి (యు.కె)లో స్థిరపడినారు. అక్కడ వుంటూ జెట్ యు.కె. ట్రస్టీగా అనేక సేవలను అందించారు. 1996 సం॥ ఫిబ్రవరిలో పిట్టలవాని పాలెంలో జరిగిన శ్రీసీతారామచంద్ర స్వామి సహస్ర కలశాభిషేకంలో దానిని పురస్కరించుకుని జరిగిన సుదర్శన హోమమును వీరు స్వయంగా నిర్వహించారు. పిట్టలవానిపాలెంలో జరిగిన ప్రతి కార్యక్రమములోను ప్రధాన కైంకర్యదాతగావుంటూ తమసేవలను అందచేశారు. ఎంతో నిష్ఠతో వ్యవహరిస్తూ, శ్రీ స్వామివారి కృపాకటాక్షము సంపూర్తిగా పొందిన శిష్యురాలు, ధన్యురాలు శ్రీమతి శిరోమణిగారు. వీరికి పరమపదనాథుని సేవ నిరంతరం కలగాలని శ్రీస్వామివారు అనేకమంగళాశాసనాలు అనుగ్రహించారు.



పరమహంస పరివ్రాజకులు

# శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామివారి ప్రచారవార్తలు



ఫిబ్రవరి 19వ తేది శ్రీస్వామివారు సీతానగరం ఆశ్రమంలో వేంచేసియున్నారు. తీర్థగోష్ఠి సమయంలో భక్తులందరికి సందేశాన్నిస్తూ స్వర్ణోత్సవ ఉభయవేదాంత సభలు మార్చి 9 నుండి 13వ, తేదీ వరకు ఇక్కడే జరుగుతాయని, వాటిని చక్కగా నిర్వహించుకొనుటకు మీరంతా కూడా సిద్ధమవ్వాలని చెప్పారు. రోజంతా జెట్ కార్యకలాపాలను పర్యవేక్షించారు.

20వ, తేది శ్రీస్వామివారు ఉదయం తీర్థగోష్ఠి నిర్వహించి మధ్యాహ్నము భద్రాచలం బయల్దేరారు. మార్గమధ్యంలో ఐ.డి.ఎ. కొండపల్లి ప్రాంతంలో శ్రీమాన్ రామచంద్రకిరణ్‌గారి అభ్యర్ధనను మన్నించి వారి "రిలయబుల్ ప్యాకేజి కంపెనీ"ని సందర్శించి మంగళాశాసనం చేశారు. శ్రీస్వామివారు రాత్రి 8.30 గం॥లకు భద్రాచలం చేరుకున్నారు. అప్పటికే హైదరాబాద్ నుండి భద్రాద్రి రాముడికి వజ్రకిరీటాన్ని సమర్పించడానికి వచ్చిన శ్రీమతి వనజభాస్కరరావు దంపతులు, మన జీయర్ మఠం వద్ద శ్రీమాన్ మురళీకృష్ణమాచార్యులు, శ్రీమాన్ వేంకటాచార్యులు, శ్రీమాన్ జనార్దన్ భట్టర్‌గారితో కలిసి శ్రీస్వామివారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. వెనువెంటనే శ్రీస్వామివారు, వనజా భాస్కర్‌రావు దంపతులు, అందరితో కలిసి వజ్ర కిరీటాన్ని, పెరుమాళ్ళకి వస్త్రాలని తీసుకొని ఆలయానికి బయల్దేరారు. ఆలయ అర్చక బృందం, వైదిక బృందము, ఈ.డి శ్రీమతి జ్యోతిగారు శ్రీస్వామివారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. భద్రాద్రి శ్రీసీతారామచంద్రులని సందర్శించి మంగళాశాసనం చేసారు. రేపు సమర్పించబోయే వజ్రకిరీటాన్ని మూలవిరాట్టుకు సందర్శింపచేసి, శుద్ధి కార్యక్రమాలు జరిపించటానికి యాగశాలకు తీసుకొచ్చారు. అనంతరం భద్రాద్రినాథునికి పవళింపు సేవను తృప్తి తీరగా జరిపించి శ్రీస్వామివారు మఠానికి వేంచేశారు. పవళింపు సేవ సమయంలో గాయకులు పాడుతూ ఉండగా బంగారు గిన్నెలో క్షీర సమర్పణం చేయవలెను అనే మాటను శ్రీస్వామివారు విన్నారు. కాని అక్కడ సాధారణ పాత్రలో సమర్పించడం ఆశ్చర్యాన్ని కల్గించింది. శ్రీస్వామివారి హృదయాన్ని తెలుసుకొన్న మన శ్రీమాన్ వేణుస్వామి సేలం శ్రీరామ్ గారికి విషయం తెలుపగా వారు ఉదారంతో ఆ బంగారు గిన్నె ఉద్ధరిణతో సహా సమర్పించుకునే భాగ్యాన్ని మాకు ప్రసాదించండి అని ప్రార్థించారు. ఆ విషయం అందరికీ ఆనందాన్ని కల్గించింది.

21వ, తేదీ ఉదయం భద్రాద్రిలోని మన జీయర్ మఠంలో శ్రీస్వామివారు తీర్థగోష్ఠి నిర్వహించి శ్రీమతి వనజా భాస్కర్‌రావు దంపతులు, వారి బంధువులు, భగవద్బంధువులందరూ వెంటరాగా భద్రాద్రి రాముని సన్నిధికి చేరుకుని మూలవిరాట్టుని సేవించి మంగళాశాసనం చేశారు. అనంతరం యాగశాలకు వేంచేసి వజ్రకిరీటానికి ప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీస్వామివారు స్వయంగా తమ కరకమలములతో కిరీటాన్ని ఆలయ ప్రదక్షిణగా ఆస్థాన మండపానికి వేంచేసి ప్రతి సంవత్సరం అంతరంగ వైభవముగా కళ్యాణం నిర్వహించే ఉత్సవ పెరుమాళ్ళకు వజ్ర కిరీటాన్ని శ్రీస్వామివారు అలంకరింపచేశారు. వనజాభాస్కరరావు దంపతుల కైంకర్యనిష్ఠను కొనియాడారు. శ్రీస్వామివారు తమ ప్రసంగంలో నమ్మాళ్వార్లు 3వ, పదిలో పాడిన "ముడిచ్చోదియాయ్...." అనే పాశురాన్ని సందర్భోచితంగా కన్నులకు కట్టినట్లుగా వివరించగా ఎదురుగా వజ్రకిరీటాన్ని ధరించిన శ్రీరామచంద్రునిలో ఈ సన్నివేశాన్ని చూస్తూ భక్తులంతాకూడా ముగ్ధులైపోయారు. అనంతరం శ్రీస్వామివారు జీయర్ మఠానికి వేంచేశారు. వనజాభాస్కర్‌రావు దంపతులు ఆలయానికి సంబంధించిన అర్చక, వైదిక, అధికార, సేవక వర్గానికందరికీ వస్త్రబహూకరణ చేసి తమ వదాన్యతను చాటుకున్నారు. ఆలయానికి సంబంధించిన వారందరూ ఒక చోట చేరడం బహుశా ఆలయ చరిత్రలో ఇదే మొదటిసారి కావచ్చన్నారు శ్రీస్వామివారు. శ్రీస్వామివారు వీరందరికీ మంగళాశాసనాలను అనుగ్రహించి వనజాభాస్కర్‌రావు దంపతుల ఉదారతకు శ్లాఘించారు.

అనంతరం శ్రీమతి డా॥ విజయభారతి శ్రీమాన్ డా॥సుదర్శన్ రావు దంపతులు ఆహ్వానం మేరకు శ్రీస్వామివారు వారి హాస్పటల్ సందర్శించి వారు నూతనంగా నిర్మించుకున్న "కాన్ఫరెన్స్ హాల్"ను ప్రారంభించారు. వీరు మన వికాస తరంగిణి నిర్వహించే మహిళా ఆరోగ్యవికాస్ శిబిరాలలో చక్కటి సేవలందిస్తున్నారు. శ్రీస్వామివారు వీరికి పరిపూర్ణ మంగళాశాసనాలను అనుగ్రహించి మణుగూరు పట్టణానికి సా॥ 5.30 గంటలకు వేంచేశారు. శ్రీమాన్ రమేశ్‌గారు, వారి బృందంతో శ్రీస్వామివారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఇదివరకే ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అనివార్య కారణాలవల్ల స్థానమార్పిడి చేసి మణుగూరులోని కె.వి.కాలనీలో సర్వాంగ సుందరంగా విశాలంగా నిర్మించి, ప్రతిష్ఠకు సిద్ధం చేసారు. రేపు జరుగబోయే ప్రతిష్ఠకు అంగంగా శ్రీస్వామివారు యంత్ర ప్రతిష్ఠాపనం చేసారు. అనంతరం వేదికపైకి వేంచేసి ఆలయం ప్రాముఖ్యతని, వేంకటేశ్వర వైభవాన్ని వివరించారు.

22వ, తేదీ ఉదయం తీర్థగోష్ఠి నిర్వహించి శ్రీస్వామివారు గం॥10.10 లకు ఆలయానికి వేంచేసి మహాపూర్ణాహుతి అనంతరం ప్రతిష్ఠా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం వేదికపైకి వేంచేసి ఆలయాన్ని దర్శించుకునే విధానాన్ని ప్రవచించారు. ఆలయాన్ని సంస్కారము, సేవా నిరతిని నేర్పే కేంద్రాలుగా తీర్చిదిద్దుకోవాలి అన్నారు. ఈ ఆలయ నిర్మాణంలో శ్రీమాన్ రమేశ్‌గారికి సహకరించిన బృందానికి, మార్గదర్శనం చేసి శ్రీమాన్ జగన్నాథస్వామికి, శ్రీమాన్ అనంతాచార్య స్వామికి అనేక మంగళాశాసనములు కృపచేసి శ్రీస్వామివారు మణుగూరు నుండి బయల్దేరి సా॥ 7.00 గంటలకు జీవా ప్రాంగణం చేరుకున్నారు. సంధ్యావందనాదులు ముగించుకొని శ్రీవ్రతధర జీయర్‌స్వామివారి అభ్యర్థన మేరకు నైమిశారణ్యం చేరుకొనుటకు రాత్రి 9.00 గంటలకు శంషాబాద్ నుండి విమానంలో బయల్దేరి రాత్రి 11.00 గంటలకు ఢిల్లీ

చేరుకున్నారు. విమానాశ్రయం నుండి ఢిల్లీలో వసంత్‌విహార్ ప్రాంతంలోని శ్రీమాన్ గూడూరు శ్రీనివాస్‌గారి గృహానికి వేంచేసి అస్వస్థతతో ఉన్న వారి శ్రీమతి ఉమగారిని పరామర్శించి శ్రీస్వామివారు రోడ్డుమార్గంగా నైమిశారణ్యం బయల్దేరారు. రాత్రంతంగా ప్రయాణమే..

23వ, తేది రోడ్డు బాగులేకపోవడం వలన, దట్టమైన పొగమంచు కారణంగా 7 గంటల ప్రయాణం 10 గంటలు సాగించి ప్రతిష్ఠా మహోత్సవానికి అరగంట ముందే శ్రీస్వామివారు నైమిశారణ్యం చేరుకున్నారు. ఇటు శ్రీస్వామివారు, అటు శ్రీవ్రతధర జీయర్‌స్వామివారు ఇరువురు సమయం విషయంలో చాలా టెన్షన్ పడ్డారు. శ్రీస్వామివారు సమయానికి ముందే చేరుకునేసరికి అందరి ఆనందానికి అవధుల్లేవు. ముహూర్తం ప్రకారం సరిగ్గా గం॥10.50లకు శ్రీరంగనాథస్వామి ప్రతిష్ఠా మహోత్సవం శ్రీస్వామివారి కరకమలముల మీదుగా అంగరంగ వైభవముగా జరిగింది. శ్రీఅహోబిల రామానుజ జీయర్‌స్వామివారు, శ్రీదేవనాథ రామానుజ జీయర్ స్వామివారు 2 రోజుల ముందే వేంచేసి కార్యక్రమంలో అన్వయించి ఉన్నారు. బీహార్ రాష్ట్రంలోని బక్సర్ ప్రాంతం నుండి శ్రీలక్ష్మీనారాయణ జీయర్ స్వామివారు కూడా వేంచేశారు. శ్రీస్వామివారిని వారి ప్రాంతానికి ఆహ్వానించటానికి వందలాదిమంది భక్తులు ఈ కార్యక్రమాన్ని సేవించడానికి దేశం నలుమూలలనుండి నేపాల్ నుండి కూడా విచ్చేశారు. ప్రతిష్ఠానంతరం శ్రీస్వామివారు తమ పెరుమాళ్ళకి ఆరాధన కావించి తీర్థగోష్ఠి నిర్వహించారు. మధ్యాహ్నము శ్రీరంగనాథునికి శాంతి కళ్యాణ మహోత్సవం శ్రీజీయర్ స్వాములందరి ప్రత్యక్ష పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరిగింది.

24వ, తేది ఉదయం తీర్థగోష్ఠి అనంతరం 25వ, తేదీనుండి శ్రీవ్రతధర జీయర్‌స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 హోమకుండములతో జరిగే శ్రీలక్ష్మీనారాయణ మహాయాగము జరిగే యాగభూమికి శ్రీస్వామివారు వేంచేసి ఆ యాగభూమిని తమ పదార్పణంతో పవిత్రం కావించారు. అనంతరం శ్రీమతి రాజకుమారిగారి ఆహ్వానం మేరకు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి వేంచేసి మంగళాశాసనం చేశారు. ఆ ఆలయానికి సమీపంలో నిర్మించబోయే భాగవత సప్తాహ మండపానికి శ్రీస్వామివారి కరకమలముల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. అనంతరం లక్నో చేరుకుని మధ్యాహ్నం గం॥2.30 లకు విమానంలో హైదరాబాద్ బయల్దేరారు. రాత్రి 7.00 గంటలకు శ్రీస్వామివారు జీవా ప్రాంగణం చేరుకున్నారు.

25వ, తేది ఉదయం గం॥10.30లకు శ్రీస్వామివారు అఖిల భారత వెలమ సంఘం (ఎ.ఐ.వి.ఎ) వారి ఆహ్వానం మేరకు ఇ.సి.ఐ.ఎల్ సమీపంలోని జె.వి.ఎన్.ఆర్ బాయ్స్ హాస్టల్‌కి విచ్చేసి నూతన వసతి గృహాన్ని ఉద్ఘాటనం కావించారు. అనంతరం శ్రీస్వామివారు "ఎ.ఐ.వి.ఎ" లోగోని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది వెలమ ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీమాన్ డా॥ జె. రామేశ్వర్‌రావుగారు (మైహోమ్ ఇండస్ట్రీస్), శ్రీమాన్ జె. నృపేందర్‌రావుగారు (పెన్నార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్), శ్రీమాన్ జి.వి. భాస్కరరావుగారు (కావేరి సీడ్స్), శ్రీమాన్ టి.భానుప్రసాద్‌రావుగారు (ఎమ్.ఎల్.సి, ఎ.ఐ.వి.ఎ ప్రెసిడెంట్) శ్రీమాన్ జె.వి.నర్సింగరావుగారు, శ్రీమాన్ సి.హెచ్.లక్ష్మీనరసింహారావుగారు, ప్రొఫెసర్ పురుషోత్తమ రావుగారు మొదలైన వారు పాల్గొన్నారు. శ్రీస్వామివారు మాట్లాడుతూ వెలమ ప్రజలకు ఒక ప్రత్యేకత ఉందని, చాలామంది శ్రీవైష్ణవ సంప్రదాయమును చక్కగా పాటించేవారే అన్నారు. అమెరికా, ఆస్ట్రేలియాలాంటి విదేశ ప్రాంతాలకు వెళ్ళినా ఆరాధన, అనుష్ఠానాలను చక్కగా పాటించడం మేము చూసాము అన్నారు. రామానుజుల కాలంలో బ్రహ్మయ్యనాయుడు అనే మహానుభావుడు ఈ మార్గానికి చాపకూటి సిద్ధాంతం ద్వారా నాందిపలికారు అని అతని సేవలను కొనియాడారు. కార్యక్రమం చివర్లో అనేకమంది వెలమ వదాన్యులు శ్రీరామానుజ సహస్రాబ్దికి తమవంతు కైంకర్యానికి సమర్పించుకున్నారు.

26వ, తేది శ్రీస్వామివారు జీవా ప్రాంగణంలో వేంచేసి ఉండి జీవా కార్యకలాపాలను పర్యవేక్షించారు.

27వ, తేది ఉదయం జీవా ప్రాంగణంలో శ్రీస్వామివారు హైదరాబాద్ ఎన్.టి.ఆర్. గ్రౌండ్స్‌లో నిర్వహించిన శ్రీయాగంలో తమ అమూల్యమైన సేవలను వినియోగించిన కార్యకర్తలకు మంగళాశాసనాలు, జ్ఞాపికలను కృపచేశారు. మధ్యాహ్నము జీవా కమిటీ మీటింగ్‌లో పాల్గొని తగు సూచనలను అనుగ్రహించారు. సాయంత్రం వెలమ ప్రముఖులతో సమావేశమయ్యారు. వారు శ్రీరామానుజ సహస్రాబ్దికి ఏవిధంగా తమవంతు సేవలను వినియోగిస్తారో విస్తారంగా వివరించారు. ఈ సమావేశంలో శ్రీమాన్ డా॥ జె.రామేశ్వర్‌రావుగారు, శ్రీమాన్ ఎరబెల్లి దయాకర్‌రావుగారు, శ్రీమాన్ సి.హెచ్.లక్ష్మీనరసింహారావుగారు, శ్రీమాన్ జె.వి.నర్సింగ రావుగారు, ప్రొఫెసర్ పురుషోత్తమరావుగారు, శ్రీమతి వనజాభాస్కర్‌రావుగారు, శ్రీమతి వసుమతి భాస్కర్‌రావుగారు మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు.

28వ, తేది సాయంత్రం వరకు జీవా కార్యకలాపాలను పర్యవేక్షించారు. సాయంకాలం హైదరాబాద్ పట్టణంలో మదాపూర్‌లో YUPP TV అధినేత శ్రీమాన్ ఉదయ్‌రెడ్డిగారు నూతనంగా నిర్మించిన YUPP TV కేంద్రకార్యాలయ భవనాన్ని శ్రీస్వామివారు ప్రారంభించారు. శ్రీమాన్ ఉదయ్‌రెడ్డిగారి కుటుంబానికి, వారి సిబ్బందికి మంగళాశాసనాలను అనుగ్రహించి, శ్రీరామానుజ సహస్రాబ్ది ప్రాజెక్టను వివరించి బయల్దేరారు. అనంతరం శ్రీమాన్ విజయ్‌కుమార్‌గారి అభ్యర్ధనను మన్నించి వారు నూతనంగా నిర్మించుకున్న భవనాన్ని తమ పదార్పణంతో పవిత్రం చేసి, నిజామాబాద్ జిల్లా భాన్సువాడ సమీపంలోని తిమ్మాపూర్ బయల్దేరారు. రాత్రి 10.00 గంటల ప్రాంతంలో తిమ్మాపూర్ చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు శ్రీమాన్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిగారు, యాజ్ఞిక పరిచారము శ్రీస్వామివారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఇది కొండపైన ఉండడంవల్ల, దీని చుట్టూ అనేక కొండలు ఉండడమువలన దీనిని తెలంగాణ తిరుమలగా ప్రసిద్ధి చేయాలనే ఆలోచనతో "తెలంగాణ తిరుమల దేవస్థానం"గా నామకరణం చేసారు. శ్రీస్వామివారు చమత్కారంగా తెలిసో తెలియకో పిలిచారు. దీనికి కూడా టి.టి.డి అనే వస్తోంది అన్నారు. అందరు చాలా ఆనందించారు. రేవు జరుగుబోయే ప్రతిష్ఠా మహోత్సవానికి పూర్వరంగంగా శ్రీస్వామివారు యంత్ర ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మార్చి 1వ, తేది ఉదయం తీర్థగోష్ఠి అనంతరం శ్రీస్వామివారు

"తెలంగాణ తిరుమల దేవస్థానం" ప్రతిష్ఠా కార్యక్రమాన్ని వర్షం అయినా వైభవంగా నిర్వహించారు. శ్రీమాన్ శ్రీనివాస్‌గారు, వారి సోదరులు శ్రీమాన్ శంభురెడ్డిగారు, బీర్కూర్ (తిమ్మాపూర్) గ్రామ పెద్దలు, ప్రజలంతా కలిసి ఈ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించుకున్నారు. రెండు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణం హెలికాప్టర్ రావడానికి అనుకూలంగా లేకపోవడంతో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీమాన్ కె.చంద్రశేఖర్ రావు గారు, వారి కుమార్తె శ్రీమతి కవిత (ఎమ్.పి) రాలేకపోయారు. మిగతా రాజకీయ, అధికార ప్రముఖులందరూ విచ్చేసి ఈ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొని శ్రీస్వామివారి మంగళాశాసనాలు అందుకున్నారు. అందులో ముఖ్యులు 1. శ్రీమాన్ అల్లోల ఇంద్రకిరణ్ రెడ్డిగారు (రాష్ట్ర ఎండోమెంట్ మినిస్టర్) 2.శ్రీమాన్ గంప గోవర్ధన్ గారు (ఎమ్.ఎల్.ఎ, ప్రభుత్వ చీఫ్ విప్) 3. శ్రీమాన్ బి.బి పాటిల్ గారు(ఎమ్.పి) 4. శ్రీమాన్ గంగాధర్ గౌడ్ గారు (ఎమ్.ఎల్.సి) 5. శ్రీమాన్ రాజేశ్వర్‌గారు(ఎమ్.ఎల్.సి) 6. శ్రీమాన్ బాజిరెడ్డి గోవర్ధన్ గారు (ఎమ్.ఎల్.ఎ) 7. శ్రీమాన్ పి. రవీందర్‌రెడ్డి గారు (ఎమ్.ఎల్.ఎ) 8. శ్రీమాన్ హన్మంత్ షిండే గారు(ఎమ్.ఎల్.ఎ) 9. శ్రీమాన్ వేముల ప్రశాంత్ రెడ్డి గారు (ఎమ్.ఎల్.ఎ) 10. శ్రీమాన్ ఎ. జీవన్‌రెడ్డి గారు (ఎమ్.ఎల్.ఎ) 11. శ్రీమాన్ బి.గణేశ్‌గుప్త గారు (ఎమ్.ఎల్.ఎ) 12. మహమ్మద్ షకీల్ గారు(ఎమ్.ఎల్.ఎ) 13. అక్తర్ గారు(జిల్లా మెజిస్ట్రేట్) ఇంకా తిమ్మాపూర్ పరిసర ప్రాంతాల రాజకీయ మరియు అధికారప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీమాన్ శ్రీనివాస్ రెడ్డిగారు మాట్లాడుతూ "ఇది చాలా మహిమగల క్షేత్రం అన్నారు. వారి అబ్బాయి మూగవాడుగా ఉండేవాడు, ఇక్కడికి వచ్చి ఈ స్వామికి మొక్కుకోగానే వారం రోజుల్లోనే మాటలు వచ్చాయి" అని తెలిపారు. ఇక్కడి పెరుమాళ్ళు, మన జీయర్ స్వామివారు మహిమాన్వితులు అని తెలపడానికి 2 రోజులుగా కురుస్తున్న వర్షమే కారణం అని తెలిపారు. నా దృష్టిలో మన జీయర్‌స్వామివారు నడయాడే నారాయణుడు అని అభివర్ణించారు. ఈ ఆలయాన్ని నిర్మించడానికి, కొండపైకి వాహనాలు వచ్చే విధంగా రోడ్డు వేసుకోవడానికి చాలా కష్టపడ్డామని, అందరి సహకారంతోనే ఇది సాధ్యమైందని అన్నారు. శ్రీస్వామివారు మాట్లాడుతూ శ్రీమాన్ శ్రీనివాస్ రెడ్డిగారికి భగవంతుడిపై వారికి ఉన్న విశ్వాసాన్ని, సేవా నిరతిని కొనియాడారు. తిమ్మాపూర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ పెరుమాళ్ళ విషయంలో వారు చూపే శ్రద్ధాభక్తులకు అనేక మంగళాశాసనములు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికి మంగళాశాసనాలు అందించి, కరీంనగర్ జిల్లా జగిత్యాల పట్టణానికి బయల్దేరారు. సాయంత్రం గం॥ 5.30లకు జగిత్యాల పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీఅష్టలక్ష్మీదేవాలయానికి చేరుకున్నారు. శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్యస్వామి, ఆలయాన్ని నిర్మించిన గరిపెల్లి శంకర్–శమంత దంపతులు శ్రీస్వామివారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీస్వామివారు మహాపూర్ణాహుతి అనంతరం శ్రీఅష్టలక్ష్మీ సహిత లక్ష్మీనారాయణులకు విమాన, రాజ గోపురములకు కుంభప్రోక్షణ కావించారు. అనంతరం వేదికపైకి వేంచేసి శాంతి కళ్యాణంలో పాల్గొని మంగళాశాసన ప్రవచనాన్ని అనుగ్రహించారు. అటుపిమ్మట స్థానిక గణపతి దేవాలయాన్ని సందర్శించి, మంగళాశాసనం చేసారు. శ్రీమాన్ కమలాకర్‌రావుగారి అభ్యర్థన మేరకు జగిత్యాల పట్టణ పరిసరాల్లో అర్చక కాలనీ సమీపంలో కొండపై ఇటీవల నిర్మించిన శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి మంగళాశాసనం చేసి, కరీంనగర్ సమీపంలోని వెలిచాల గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహ ఆలయానికి రాత్రి 9.00 గం॥లకు చేరుకున్నారు. ఆలయ ధర్మకర్త, మన స్వామివారి సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న శ్రీమాన్ వీర్ల ప్రభాకర్‌రావు దంపతులు శ్రీస్వామివారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీలక్ష్మీనరసింహ పెరుమాళ్ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ రోజు శాంతి కళ్యాణ వేడుకలో శ్రీస్వామివారు అన్వయించారు. ప్రాచీనమైన ఈ ఆలయాన్ని, పరిసరాలను శ్రీస్వామివారి అనుజ్ఞమేరకు అనేక సంస్కరణలను శ్రీమాన్ వీర్ల ప్రభాకర్‌రావుగారు శ్రద్ధగా చేశారు. రోడ్డుకంటే పెరుమాళ్ళు పల్లం అవడం వలన కొంచెం ఎత్తులోకి మార్చడానికి ఆలయం యొక్క ప్రాచీనతకు భంగం వాటిల్లకుండా పునర్నిర్మించాలనే శ్రీస్వామివారి అనుజ్ఞను శ్రీమాన్ ప్రభాకర్‌రావుగారు శిరసా వహించారు. వరుణదేవుడు కూడా కళ్యాణంలో అన్వయించగా కళ్యాణమహోత్సవం శ్రీస్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వైభవంగా జరిగింది. శ్రీస్వామివారు రాత్రికి ఇక్కడే బస చేసారు.

మార్చి 2వ, తేది ఉదయం తీర్థగోష్ఠి ముగించుకొని శ్రీమాన్ డా॥ జె. రామేశ్వర్‌రావుగారితో కలిసి శ్రీస్వామివారు వెలిచాలనుండి బయల్దేరి 11.00 గం॥లకు కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి ప్రాంతంలోని రాయికల్ గ్రామానికి విచ్చేసారు. మహారాష్ట్ర గవర్నర్ శ్రీమాన్ సి.హెచ్.విద్యాసాగర్‌రావుగారు, తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమాన్ కె. చంద్రశేఖర్‌రావుగారు, హెలికాప్టర్‌లో రాయికల్ చేరుకున్నారు. శ్రీమాన్ విద్యాసాగర్‌రావుగారు నిర్మించిన భవనాన్ని శ్రీమాన్ కె. చంద్రశేఖర్‌రావుగారి సమక్షంలో శ్రీస్వామివారికి సమర్పించారు. జెట్ భవన ప్రవేశ కార్యక్రమం వైభవంగా జరిగింది. అనేక మంది రాజకీయ అధికార ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జెట్ భవనం సమీపంలోనే కళ్యాణమండప నిర్మాణానికి కూడా శ్రీస్వామివారు శంకుస్థాపన కావించారు. మధ్యాహ్నం గం॥12.30లకు వేదికపై సభాకార్యక్రమం ప్రారంభమైంది. మహారాష్ట్ర గవర్నర్ శ్రీమాన్ సి.హెచ్. విద్యాసాగర్‌రావుగారు మాట్లాడుతూ 10 సం॥ల క్రితం శ్రీస్వామివారి కరకమలములతో శంకుస్థాపన చేసిన తర్వాత భవనాన్ని నిర్మించి వారికి సమర్పించడానికి ఇంత కాలం పట్టింది. జాప్యం అయినందుకు విచారంగాను, ఇప్పటికైనా ఇవ్వగలిగామని ఆనందనంగానూ ఉందని తమ స్పందనను తెలియజేశారు. ఈ 2 ఎకరాల స్థలాన్ని ఫాతిమ అనే ఒక ముస్లిం మహిళ ఇవ్వడం విశేషం. రాయికల్ చుట్టు ప్రక్కల ఉన్న గిరిజన చిన్నారులు, యువకులు, మహిళలు వృత్తి విద్యలు నేర్చుకొనుటకు ఈ భవనాన్ని ఉపయోగించవలసినదిగా శ్రీస్వామివారిని ప్రార్థించారు. దానికి కావలసిన ఆర్థిక వనరులను సమకూర్చడానికి ప్రభుత్వం ద్వారా చేయగలిగిన సేవలను తప్పకుండా అందిస్తామని ముఖ్యమంత్రి శ్రీమాన్ కె.చంద్రశేఖర్‌రావు గారు, కేంద్ర గిరజనాభివృద్ధి శాఖామాత్యులు శ్రీమాన్ జోలారామ్‌గారు, రాష్ట్ర గిరిజనాభివృద్ధి శాఖామాత్యులు శ్రీమాన్ చందూలాల్‌గారు వాగ్దానం చేశారు. శ్రీమాన్ జీవన్‌రెడ్డి, జగిత్యాల ఎమ్.ఎల్.ఎ గారు ఈ సభకు అధ్యక్షులుగా వ్యవహరించారు. శ్రీమాన్ విద్యాసాగర్‌రావుగారు శ్రీమాన్ డా॥ జె.రామేశ్వర్‌రావు గారిని కళ్యాణ

మండపాన్ని నిర్మించి ఇవ్వవలసిందిగా ప్రార్థించగా వెంటనే అంగీకరించడం అందరికీ ఆనందాన్ని కలిగించింది. శ్రీస్వామివారు మాట్లాడుతూ అన్నమాట ప్రకారం బద్ధకంకణులై ఆలస్యమైనా భవనాన్ని పూర్తిచేసి ఇచ్చిన శ్రీమాన్ విద్యాసాగర్‌రావుగారికి అనేక మంగళాశాసనాలు కృప చేస్తున్నాం అన్నారు. మహారాష్ట్ర గవర్నర్ హోదాలో ఉండగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. తెలంగాణా ఉద్యమం ద్వారా పట్టు విడువకుండా పోరాడి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీమాన్ కె. చంద్రశేఖర్‌రావు గారికి "తెలంగాణ రాష్ట్రపిత"గా అభివర్ణించడం అందరికి ఆనందాన్ని కల్గించింది. శ్రీమాన్ కె. చంద్రశేఖర్‌రావు గారు మాట్లాడుతూ శ్రీస్వామివారి పరిపూర్ణ మంగళాశాసనాలతోనే నేను ఈ స్థితికి వచ్చానని, వారి ఆశీస్సులతోనే చక్కటి పరిపాలన అందించే సామర్థ్యం కల్గిందని, రాష్ట్రాన్ని పురోభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. శ్రీమాన్ కె. చంద్రశేఖర్‌రావు గారు కూతురు శ్రీమతి కవితగారు (ఎమ్.పి) కూడా ఈ కార్యక్రమంలో అన్వయించారు. మధ్యాహ్నం 3.00 గం॥లకు శ్రీస్వామివారు రాయికల్ నుండి హైదరాబాద్‌కు బయల్దేరారు. శ్రీమాన్ గాదె కిషన్, కరీంనగర్ వికాస తరంగిణి వారి అభ్యర్థన మేరకు ప్రజ్ఞాపూర్ పరిసరాల్లో ఉన్న వారి ప్లాస్టిక్ కుర్చీలు మరియు ఇతర సామాగ్రి తయారు చేసే కంపెనీని శ్రీస్వామివారు సందర్శించి మంగళాశాసనాలు చేసి రాత్రి 8.00 గం॥లకు జీవా ప్రాంగణం చేరుకున్నారు.

3, 4 తేదీలలో శ్రీస్వామివారు జీవా ప్రాంగణంలో వేంచేసి ఉండి, జెట్, జీవా, శ్రీరామానుజ సహస్రాబ్ది కార్యకలాపాలను సమీక్షించారు. 4వ, తేది సాయంకాలం శ్రీమాన్ ప్రవీణ్–మాధురి దంపతుల ఆహ్వానం మేరకు వారి కూతురు చి॥ చాముండికృతి విజయ మొదటి జన్మదిన వేడుకల సందర్భంగా శంషాబాద్‌లోని "రాక్‌ఫోర్ట్" ఫంక్షన్ ప్యాలెస్‌కి శ్రీస్వామివారు విచ్చేసి చి॥ చాముండికృతిని ఆశీర్వదించి శ్రీమాన్ ప్రవీణ్–మాధురి దంపతులకు మంగళాశాసనా లందించి, ఆ వేడుకల్లో పాల్గొన్నవారందరికి శ్రీరామానుజ సహస్రాబ్దిని పరిచయం చేసి జీవాకు చేరుకున్నారు.

5వ తేది, ఉదయం తీర్థగోష్ఠి అనంతరం శ్రీస్వామివారు బేగంపేట విమానాశ్రయం నుండి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీమాన్ కె.చంద్రశేఖర్‌రావుగారి అభ్యర్థన మేరకు వారితో కలిసి హెలికాప్టర్‌లో బయల్దేరి యాదగిరి గుట్టను చేరుకొని హెలికాప్టర్‌లోనుండే యాదగిరి గుట్ట, దాని చుట్టూ ఉన్న కొండలని పరిశీలించారు. అనంతరం క్రిందికి వచ్చి శ్రీలక్ష్మీనరసింహస్వామి పెరుమాళ్ళని సేవించుకొన్నారు. ముఖ్యమంత్రి శ్రీమాన్ కె.చంద్రశేఖర్‌రావుగారు యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చక, పాచక, అధికార వర్గంతో శ్రీస్వామివారి సమక్షంలో సమావేశమయ్యారు. ఆలయ వైభవాన్ని పెంచడం కోసం కావల్సిన మార్పులు, చేర్పుల విషయంలో శ్రీమాన్ కె.చంద్రశేఖర్‌రావుగారి అభ్యర్థన మేరకు శ్రీస్వామివారు తగిన సలహాలను అందించారు.

యాదగిరిగుట్టనుండి శ్రీస్వామివారు, ముఖ్యమంత్రిగారితో కలిసి హెలికాప్టర్‌లో హైదరాబాద్ చేరుకున్నారు. మధ్యాహ్నం 2.00 గంటలకు శ్రీస్వామివారు జీవా ప్రాంగణానికి విచ్చేసారు. సాయంకాలం సంధ్యావందనాదులు ముగించుకొని 7.00 గం॥లకు శ్రీస్వామివారు ఒంగోలు ప్రాంతంలోని నాయుడు పేటకు బయల్దేరారు. మార్గమధ్యంలో శ్రీస్వామివారు రాత్రి గం॥11.30లకు శ్రీమాన్ శ్రీనివాస్‌గారి అభ్యర్థన మేరకు మేదరమెట్ల ప్రాంతంలోని వారి గ్రానైట్ కట్టర్ ఫ్యాక్టరీని సందర్శించి మంగళాశాసనం చేసారు. రాత్రంతా ప్రయాణం చేసి తెల్లవారుఝాము 4.00 గంటలకు నాయుడుపేట చేరుకుని శ్రీమతి బృందావని శ్రీమాన్ అమర్‌నాథ్‌రెడ్డిగారి గృహంలో బస చేసారు.

6వ, తేది శ్రీస్వామివారు ఆరాధనాదులు ముగించుకొని ఉదయం 10.00 గం॥లకు సి.కె.యస్. గార్డెన్స్ చేరుకొని "శ్రియా డెవలపర్స్" సైట్‌లో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తమ పదార్పణంతో ఆప్రాంతాన్ని పవిత్రం చేసారు. తరువాత వేదికపైకి వేంచేసి తమ ఆరాధ్యదైవమైన శ్రీసీతారామచంద్రస్వామికి కళ్యాణ మహోత్సవం శ్రీమాన్ మధుసూదనాచార్యస్వామి చాలా వైభవంగా జరిపించారు. శ్రీస్వామివారు శ్రీమతి బృందావని అమర్‌నాథ్‌రెడ్డి దంపతుల శ్రద్ధకు అనేక మంగళాశాసనాలు కృపచేసారు. ఈ కార్యక్రమానికి శ్రీరామచంద్ర జీయర్‌స్వామివారు కూడా వేంచేయడం విశేషం. వారు తిరుపతిలో 16వ, శ్రీమహాలక్ష్మీ యాగాన్ని నిర్వహించ బోతున్నారు. శ్రీస్వామివారి యొక్క మంగళాశాసనములు స్వీకరించడానికి విచ్చేసారు. కళ్యాణం అనంతరం శ్రీస్వామివారు అక్కడ చేరిన భక్తగోష్ఠికి మంగళాశాసన ప్రవచనాన్ని అనుగ్రహించి, తీర్థగోష్ఠి కృపచేసారు. శ్రీమతి బృందావని–అమర్‌నాథ్‌రెడ్డిగార్ల గృహ పెరుమాళ్ళకు మంగళాశాసనం చేసి సాయంకాలం 4.00 గంటలకు సోమశిలకు బయల్దేరారు. మార్గమధ్యంలో నెల్లూరులో శ్రీమాన్ వేమిరెడ్డి, శ్రీమాన్‌ప్రభాకర్‌రెడ్డి, శ్రీమాన్ గోపాల్‌రెడ్డి గార్ల గృహాలను సందర్శించి మంగళాశాసనం చేసారు. సోమశిలకు సమీపంలోని పొదలకుదురు గ్రామంలోని శ్రీవేంకటేశ్వర బాలాలయాన్ని సందర్శించి మంగళాశాసనం చేసి నూతనంగా పెరుమాళ్ళకి నిర్మించబోయే ఆలయానికి సూచనలందించి, రాత్రి 8.00 గంటలకు సోమశిల చేరుకొని శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణమహోత్సవంలో పాల్గొన్నారు. శ్రీస్వామివారు మాట్లాడుతూ ఈ క్షేత్రాన్ని కాపాడడంలో కీ.శే.శ్రీపరమానందస్వామివారి యొక్క దీక్షాదక్షతలను కొనియాడారు. సుప్రీం కోర్టు వరకు కూడా వెళ్ళి ఈ తెలుగుగంగ ప్రాజెక్టుకు సంబంధించిన కెనాల్‌ను ఈ క్షేత్రానికి భంగం వాటిల్లకుండా ప్రక్కనుండి వెళ్ళేట్టు పోరాడి సాధించారు. ఆ కెనాల్‌కు కన్నాలు ఏర్పడడంవల్ల ఆశ్రమం, ఆలయం జలమయం అయ్యి ఇబ్బంది అవుతుండడంతో శ్రీమాన్ శ్యాంసుందర్‌రెడ్డిగారు, శ్రీమాన్ రఘునందన్‌రెడ్డిగారు మరియు శ్రీమాన్ మనోహర్‌రెడ్డిగారు ప్రభుత్వంతో పోరాడి కెనాల్‌ను గ్రౌటింగ్ చేయించి ఆ ప్రమాదాన్ని నివారించారు. నెల్లూరు నుండి పక్కా రోడ్డును కూడా నిర్మింపచేసి తమ సేవానిరతిని చాటుకున్నారు. శ్రీస్వామివారు వారికి, శ్రీమాన్ వెంకట్రాజు మాస్టర్‌గారికి, శ్రీమాన్ రాంబాబు మొదలుగా అర్చక బృందానికి, భక్తగోష్ఠికి అనేక మంగళాశాసనాలు అందించారు. రాత్రికి ఇక్కడే బస చేసారు.

7వ, తేది ఉదయం సోమశిల పరమానందాశ్రమంలో శ్రీస్వామివారు తీర్థగోష్ఠి ముగించుకొని, శ్రీలక్ష్మీనరసింహస్వామి పెరుమాళ్ళను

సేవించుకొని, పీలేరు బయల్దేరారు. మార్గమధ్యంలో కలువాయి అనే ప్రాంతంలో శ్రీమాన్ నరసయ్యస్వామివారి అభ్యర్ధన మేరకు వారు నిర్మిస్తున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని, శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి తగు సూచన లందించారు. సాయంకాలం 7.00 గంటలకు చిత్తూరు జిల్లాలోని పీలేరు పట్టణానికి చేరుకున్నారు. పట్టణ శివార్లలో ఉన్న ఐ.టి.ఐ పాఠశాలలో వృత్తివిద్యలు నేర్చుకుంటున్న బాలికలు, టీచర్స్, విశ్వహిందూపరిషత్ సోదరులు శ్రీస్వామివారికి స్వాగతం పలికారు. చిన్నారులను పలుకరించి మంగళాశాసనాలు కృపచేసి శోభాయాత్రగా ప్రొఫెసర్ శ్రీమాన్ దయానందరెడ్డిగారు నిర్మించిన శ్రీచెన్నకేశవస్వామి ఆలయానికి వేంచేసారు. మహిళలందరూ శ్రీస్వామివారిని మంగళహారతులతో ఆహ్వానించారు. మెడనోవా అధినేత శ్రీమాన్ నిత్యానందరెడ్డిగారు సతీసమేతంగా ఈ కార్యక్రమంలో ఉండటం శ్రీస్వామివారికి ఆశ్చర్యాన్ని కలిగించింది. వీరు శ్రీమాన్ దయానందరెడ్డిగారికి చిన్నప్పటి నుండి ఆప్తమిత్రులట. వారి అపురూప స్నేహానికి శ్రీస్వామివారు అనేక మంగళాశాసనాలు చేసారు. భక్తగోష్ఠికి మంగళాశాసన ప్రవచనాన్ని అనుగ్రహించిన తర్వాత రేపు జరుగబోయే ప్రతిష్ఠా కార్యక్రమానికి అంగంగా యంత్ర ప్రతిష్ఠాపనం చేసారు. ఇది చాలా ప్రాచీనమైన ఆలయం అని, కృష్ణదేవరాలయ కాలం నాటిదని, రోడ్డు పైకిపెరిగి, ఆలయం క్రిందికి అవడంతో కన్న ఊరు యొక్క ఋణం తీర్చుకోవడానికా అన్నట్లుగా శ్రీమాన్ దయానందరెడ్డిగారు అందరి సహకారంతో ఈ ఆలయాన్ని పునరుద్ధరించి పైకిలేపి సర్వాంగ సుందరంగా నిర్మించారు. శ్రీస్వామివారు వారి శ్రద్ధకు అనేక మంగళాశాసనాలు అనుగ్రహించారు. ఈ ఆలయాన్ని చాలా కాలంగా ఏమాత్రం ఆదాయం లేకున్నా, అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక పరిస్థితులతో, నిస్వార్థంగా చెన్నకేశవస్వామికి ఆరాధనాదులు సమర్పించిన అర్చకస్వామి శ్రీమాన్ నారాయణన్‌గారికి అనేక మంగళాశాసనాలు కృపచేసారు.

8వ, తేది ఉదయం శ్రీస్వామివారు పీలేరులోని శ్రీచెన్నకేశవస్వామివారి ప్రతిష్ఠా కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపించి 9వ, తేది నుండి జరుగబోయే శ్రీమదుభయవేదాంత స్వర్ణోత్సవ సభల్లో పాల్గొనుటకు శ్రీస్వామివారు సీతానగరం ఆశ్రమానికి బయల్దేరారు. మార్గమధ్యంలో తిరుపతి వేంచేసి "అలమేలుమంగ తాయారు"ను సేవించుకొన్నారు. అనంతరం కొమాండూరి వారి గృహాన్ని సందర్శించి మంగళాశాసనాలు చేసారు. అటుపిమ్మట శ్రీరామచంద్రజీయర్ స్వామివారి శుభాహ్వానం మేరకు వారు తిరుపతి నగర పరిసరాల్లో చదలవాడ వారి కాలేజి ఆవరణలో నిర్వహించబోతున్న 16వ, "శ్రీమహాలక్ష్మీ యాగము" ఏర్పాట్లను సమీక్షించి మంగళాశాసనం చేసారు. దారిలో ప్రకాశం జిల్లాలోని మార్టూరు గ్రామంలో మన జెట్ నిర్వహిస్తున్న జీవన్‌వికాస్ సందర్శించి, అక్కడ చిన్నారులకి, దానిని నిర్వహిస్తున్న కార్యకర్తలకి మంగళాశాసనాలు అనుగ్రహించారు. రాత్రికి సీతానగరం ఆశ్రమం చేరుకొని స్వర్ణోత్సవ సభలకు జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించి, తగు సూచనలందించారు.

స్వచ్ఛ్ భారత్ – సీతానగరం

8వ తేదీ ఉదయం గుంటూరు జిల్లా సీతానగరం గ్రామంలో ప్రధాని శ్రీమాన్ నరేంద్ర మోదిగారి పిలుపుమేరకు, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామివారి మంగళాశాసనాలతో "స్వఛ్ భారత్" కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వికాసతరంగిణి–భారత్, పతంజలి యోగ సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, తాడేపల్లి పురపాలక సంఘం, సీతానగరం వేదవిద్యార్థులు, సీతానగరం వార్డు మెంబర్స్, కె.ఎల్. యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సాపురం పార్లమెంట్ సభ్యులు శ్రీమాన్ గోకరాజు గంగరాజుగారు, తాడేపల్లి మున్సిపల్ కమీషనర్‌గారు పాల్గొని, స్వచ్ఛ్ భారత్‌యొక్క లక్ష్యాన్ని తెలియజేసారు.

## 50వ ఉభయవేదాంత పండిత సభల స్వర్ణోత్సవ నివేదిక

శ్రీవైష్ణవశ్రీని నలుదిశలా వ్యాపింపచేసి సంప్రదాయ దీప్తులు వెల్లివిరిసేలా ప్రచారముచేసిన మన ఆచార్యులు శ్రీమత్పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ (పెద్దజీయర్)స్వామివారు, శ్రీ.ఉ.వే. శ్రీమాన్ తె.కం.గోపాలాచార్య స్వామివార్లు. వీరిరువురూ మన తెలుగుప్రాంతంలో ఆనాడు చేసిన సంప్రదాయ సేవ ఎందరో శ్రీవైష్ణవ సంప్రదాయస్థులకు మార్గదర్శనం. శ్రీవైష్ణవులు నుదుటన శ్రీచూర్ణరేఖను, శిఖను ఏవిధమైన సంకోచమూలేకుండా ధరిస్తున్నారంటే వీరందించిన సంప్రదాయ మార్గములో నడవడమే కారణము.

1933వ సం॥రం తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ (రాజమహేంద్రికి చేరువ)లో శ్రీమాన్ గోపాలాచార్యస్వామి, శ్రీమాన్ ఆ.చి.శ్రీమాన్నారాయణాచార్యస్వామి(పెద్ద జీయర్‌స్వామి పూర్వాశ్రమం), శ్రీమాన్ పరాశర సుదర్శన భట్టర్ అయ్యవార్లంగార్లు కలిసి సంప్రదాయ వైభవాన్ని దశదిశలా వ్యాపింప చేయాలనే సత్‌సంకల్పంతో శ్రీవిశిష్టాద్వైత ప్రచారక సంఘమును స్థాపించారు. సంస్కృత, ద్రవిడ రహస్య గ్రంథాలలోని విషయాలను అందరికీ అందుబాటులో అర్థమయ్యేలా ముందుకు తీసుకురావాలని ఆనాడు శ్రీమదుభయ వేదాంత పండిత సభలను శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంత సభల పేర ప్రారంభించారు.

ఆనాటి నుండి క్రమంతప్పక ఈ పండిత సభలకు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి విశేష సంఖ్యలో పెద్దలు వేంచేసి ఉభయవేదాంతాలను చర్చించడంతో పాటు, చక్కటి ప్రవచనాలద్వారా రహస్య విషయాలను సవివరంగా అందించేవారు. అదేవిధంగా ఈ సభలు కోరుకొండ, రాజమహేంద్రి, బందరు, విజయవాడ, నర్సాపురము, పాలకొల్లు, భీమవరం, విజయనగరం ప్రాంతాలలో వార్షికంగా నిర్వహించడం ప్రారంభించారు. అనాడు మందస రామానుజాచార్యస్వామివారు ఈ సభలకు అధ్యక్షత వహిస్తూండేవారు.

క్రమంగా ఈ సభలకు మరింత శోభను చేకూర్చాలనే సంకల్పంతో 1962–63 లో శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంతాచార్య పీఠ పండిత సభలను విజయవాడలో శుభారంభంకావించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారు, శ్రీమాన్ గోపాలాచార్యస్వామివారు, శ్రీమాన్ కవిరత్న గుదిమెళ్ళ

రామానుజాచార్యస్వామి(కవిగార్ల) సారధ్యంలో ఈ పండిత సభలు వార్షికంగా క్రమంతప్పక వైభవంగా జరుగుతున్నాయి.

ఆనాటినుండి ఎందరో పండితోత్తములు, విదూషీమణులు ఈ సభలలో పాల్గొని తమ మృదుమధుర ప్రవచనములద్వారా ఎన్నో విషయాలను అందించారు. నేడు శ్రీవైష్ణవ సంప్రదాయానికి సుస్థిరస్థానము ఏర్పడిందీ అంటే శ్రీమదుభయ వేదాంతాచార్యపీఠము అందించిన సంప్రదాయ సేవే కారణము.

## శ్రీమదుభయ వేదాంత పండిత సభల రజతోత్సవాలు

పలు ప్రాంతాలలో క్రమంతప్పక నిర్వహిస్తోన్న సభలు 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసమయాన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారు 1985లో సీతానగరంలో శ్రీ. ఉ.వే.శ్రీమాన్ తె.కం.గోపాలాచార్యస్వామివారి అధ్యక్షతన రజతోత్సవవేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. నాటి పండితులను ఘనంగా సత్కరించుకుంది శ్రీమదుభయ వేదాంతాచార్య పీఠము.

సమాజాభ్యుదయానికి, లోకకళ్యాణాకి సంకల్పించే ఏ కార్యక్రమ మైనా దిగ్విజయంగా ముందుకు సాగుతుంది. రజతోత్సవాలతో నూతన ఉత్సాహాన్ని నింపుకుని మరో 25 సం॥రాలు పూర్తిచేసుకుని ఈ 2015 సంవత్సరంలో స్వర్ణోత్సవాల వేడుకలకు సిద్ధమైంది మన ఉభయవేదాంత పండిత సభ.

ఎదురు చూస్తున్న తరుణమాసన్నమైంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి పర్యవేక్షణలో **'50వ ఉభయవేదాంత పండిత సభలు'** స్వర్ణోత్సవ **వేడుక**లనుమార్చి 9 నుండి 13 వ తేదీ వరకు సీతానగరం వేదవిశ్వవిద్యాలయ ప్రాంగణములోను, శ్రీవిజయకీలాద్రి శ్రీభూ సమేత శ్రీనివాస పెరుమాళ్ళ దివ్య ఆలయ ప్రాంగణంలోను దిగ్విజయంగా నిర్వహించాలని **శ్రీమదుభయవేదాంతాచార్య పీఠం ట్రస్ట్** సంకల్పించింది. 2 నెలల ముందుగానే కార్యక్రమ రూపుకల్పన ప్రారంభించారు నిర్వాహకులు.

## 50వ ఉభయవేదాంత పండిత సభలు స్వర్ణోత్సవ వేడుకలు

**పూర్వరంగం**

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామివారి పర్యవేక్షణలో జరిగే స్వర్ణోత్సవ వేడుకలకు పూర్వరంగంగా పండితులను ఆహ్వానించుట, వారి ప్రవచనాలకు కావలసిన విషయములను ఎంపిక చేయుటను శ్రీమదుభయ వేదాంతాచార్య పీఠం అధ్యక్షులు శ్రీమాన్ సముద్రాల వేంకట రంగరామానుజాచార్య స్వామివారు కావించారు. ఆచార్య పీఠము సెక్రటరీ శ్రీమాన్ బి.ఎస్. ప్రహ్లాదాచార్యస్వామి ఆనాడు ప్రచార త్రయముగా పేరుగాంచిన శ్రీమాన్ గోపాలాచార్య, శ్రీశ్రీశ్రీ జీయర్‌స్వామి, శ్రీమాన్ కవిగార్ల చిత్రములతో కూడిన స్వర్ణోత్సవ వేడుకల ఎంబ్లమ్ రూపకల్పన చాలా అందంగా చేయించారు. కరపత్ర ముద్రణ బాధ్యతలను స్వీకరించారు.

శ్రీశ్రీశ్రీ స్వామివారి ఆదేశానుసారము శ్రీరామానుజుల స్వర్ణమూర్తి, వెండి పీఠముతో కూడిన ముత్యాలహారములను తయారుచేసి స్వల్పకాలములో అందించారు శ్రీమాన్ శ్రీరాంగారు (ఎ.ఎన్. జ్యూయలర్స్, శేలం). ఈ హారములను స్వర్ణోత్సవంలో అన్వయించే పండితోత్తములకు శ్రీశ్రీశ్రీ స్వామివారు జ్ఞాపికగా సమర్పించారు.

అంతేకాక శ్రీమదుభయ వేదాంచార్య పీఠంవారు పండితులకు హారముతో పాటు, పండిత శాలువ, జ్ఞాపిక, వస్త్రాలు, భూరి సంభావన వీటన్నిటిని ఒక చక్కని బ్యాగ్‌లో సిద్ధంచేసారు శ్రీమాన్ గుదిమెళ్ళ రఘునాథ్‌స్వామి.

**ప్రచారము**

విజయవాడ వికాసతరంగిణి సభ్యులు ముద్రించిన కర పత్రములను అందరికీ అందించి స్వర్ణోత్సవ వేడుకలకు ప్రచారాన్ని చేసారు.

జీయర్ ఎడ్యుకేషనల్ నిర్వాహకులైన శ్రీమాన్ పురాణం వెంకటాచార్యస్వామి వారి సమన్వయంతో ఆశ్రమ ప్రాంగణం అంతా స్వర్ణోత్సవ శోభను సంతరించుకుంది.

సీతానగరం కార్యాలయం వారు ఈ పత్రికలను ముఖ్యులైన వారందరికి పోస్టల్‌ద్వారా సమాచారమును అందించి తెలియజేసారు. సీతానగర పరిసర ప్రాంతాలలో కార్యక్రమానికి సంబందించిన బ్యానర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శించి ప్రచారమును జరిపారు.

అలోక్ పరిశోధనాలయం శ్రీమాన్ కృష్ణమోహన్, శ్రీమాన్ సీతారాంగార్లు డిజైనింగ్ సహకారాలను అందించారు.

**ప్రవచన ప్రాంగణం**

శ్రీమాన్ గుదిమెళ్ళ రఘునాథ్, శ్రీమాన్ పెరియాల సత్యన్నారాయణాచార్యస్వామి (బాబు) గార్ల నేతృత్వంలో స్వర్ణోత్సవ వేడుకలకు వీలుగా విశాలమైన శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణాన్ని చదునుచేసి, అందమైన వేదిక, చాందినీలను, కార్పెట్లను, కుర్చీలను, చల్లటి గాలి వచ్చేట్లు కూలర్లు, ఫ్యాన్లను సిద్ధంచేసారు.

**విద్యుద్దీపాలు**

సభాప్రాంగణంతో పాటు సీతానగం వేదపాఠశాల, సీతానగరం రాజవీధులు, శ్రీవిజయకీలాద్రి పర్వత మెట్ల ప్రాంతము ఇలా పరిసరాలన్నీ రంగురంగుల విద్యుద్దీపాలతో రమణీయంగా అలంకరించారు.

**సౌండు సిస్టమ్**

ప్రవచనాలు అందరికీ స్పష్టంగా వినపడేట్లు మైకుసెట్లను ఏర్పాటుచేసారు.

**వసతి గృహాలు**

స్వర్ణోత్సవాలలో అన్వయించే పండిత వరేణ్యులకు సకల

సదుపాయాలతో కూడిన వసతులను సిద్ధంచేసారు. విజయవాడ కనకదుర్గ టెంపుల్ వారి ఆధ్వర్యవంలో సీతానగరం ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలోనున్న అతిథి గృహాలలో పండితులకు వసతులను ఏర్పాటుచేసారు. అంతేకాకుండా సీతానగరం వేదపాఠశాలలోని అన్ని గదులను పండితులకు, జీయర్‌స్వాములకు ఏర్పాటుచేసారు. శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని కళ్యాణమండపంలోని హాల్సునూ వసతులుగా తీర్చిదిద్ది సిద్ధం చేసారు.

సీతానగరం వేదపాఠశాల ప్రధానాచార్యులైన శ్రీమాన్ ముదుంబ మధుసూధనాచార్య, శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసాచచార్యస్వామివార్లు వారి శిష్యబృందంలో పండితులకు ఎక్కడా ఏ లోటూ రాకుండా చూసుకునేందుకు సిద్ధమయ్యారు.

కరీంనగర్ వేదభవనంలో వేదాధ్యాపకులైన శ్రీమాన్ కె. వరప్రసాదాచార్యులు(మైత్రాయణీ), వారిజ వేదపాఠశాల అధ్యాపకులైన శ్రీమాన్ శ్రీకాంతాచార్యస్వామి(ఋగ్వేదం), జీవా, శ్రీరామనగరం వేదాధ్యాపకులైన శ్రీమాన్ గోపాలాచార్యస్వామి (యజుర్వేదం), శ్రీమాన్ శ్రీరంగం కృష్ణమాచార్యులు, శ్రీమాన్ వంశీకృష్ణమాచార్యులు, తమ శిష్య బృందాలతో అతిథి గృహంలో వేంచేసి ఉన్న పండితోత్తములకు కాలవసిన ఏర్పాట్లను అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించే బాధ్యత స్వీకరించారు. ఎంతరాత్రయినా అటు రైల్వేస్టేషనుకు, ఇటు బస్‌స్టాండువద్ద కార్లతో సిద్ధంగా ఉండి పండితులను స్వాగతించుట, ప్రవచనానంతరం సమయానుసారముగా తిరుగు ప్రయాణమునకు సహకరించే బృహత్తర బాధ్యతను స్వీరించారు.

అతిథి గృహాలలో పండితులకు సేవలందించే విద్యార్థుల చురుకుదనానికి, వారి శ్రద్ధకు పెద్దలంతా ముగ్ధులయ్యారు.

**తదీయారాధన**

పండితులకు, యతీశ్వరులకు, భక్తులకు తదీయారాధనకై శ్రీమాన్ శ్రీనివాస్ బృందం, శ్రీమాన్ త్రిపాఠీ బృందం సమాయత్తమయ్యారు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని తదీయారాధన మండపంలో శ్రీమాన్ శ్రీనివాస్ బృందం, సీతానగరంలోని తదీయారాధన మండపంలో శ్రీమాన్ త్రిపాఠీ బృందాలు తదీయారాధనను సమయానికి అందించే ఏర్పాట్లు చేసారు.

**పర్చేజింగ్**

అవసరార్థం ఏ సమయానికైనా ఏ వస్తువైనా కావాలనిఅడిగినదే తడవుగా అందేలాచేసారు సీతానగరం కార్యాలయం.

**మీడియా**

సర్ణోత్సవ వైభవాలను ఎప్పటికప్పుడు దృశ్య, శ్రవణ మాధ్యమంలో చిత్రీకరించడంతోపాటు, వాటిని పదిలపరిచే బాధ్యతను మన ఆలోక్ పరిశోధనాలయం స్వీకరించింది. పరిశోధనాలయంలోని చి॥రంగశాయి, చి॥కిరణ్ ఈకార్యక్రమ బాధ్యతలో పాటు ఏరోజుకారోజు కార్యక్రమ ముఖ్య చిత్రములను స్థానిక దినపత్రికల వారికి అందించారు.

జీవా జీయర్ ఛానల్ బృంద సభ్యులైన శ్రీమాన్ శాంతారామ్, శ్రీ మధు, శ్రీమాన్ వంశి, శ్రీమాన్ చిన్నా స్వామి ప్రతీరోజు ప్రవచనముల ముఖ్యాంశములను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్‌చేస్తూ ఇటు భారతదేశంలోని వారితో పాటు అటు పాశ్చాత్యదేశాలవారూ దర్శించే అవకాశాన్ని కల్గించారు.

**సకల సదుపాయాలతో, శోభలతో స్వర్ణోత్సవ వేడుకలు ప్రారంభమైయ్యాయి.**

**9వతేదీ ఉదయం**

మంగళవాయిద్యాలు, వేదమంత్ర స్వస్తివాచనములతో, పూర్ణకుంభస్వాతంతో, వేదాగమ, ఉభయవేదాంతపండితులతో, భక్తజనులతో శ్రీశ్రీశ్రీ జీయర్‌స్వామివార్లు, శ్రీమాన్ రంగరామానుజాచార్యస్వామి తదితర పెద్దలు సీతానగరం ప్రాంగణంనుండి శ్రీవేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలోని స్వర్ణోత్సవ వేడుకల ప్రాంగణానికి విచ్చేసారు.

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామివారు శ్రీనివాసపెరుమాళ్ళను పండితులతో కలసి సేవించుకుని, వేదికకు మంగళాశాసనముచేసి వేదికపైకి వేంచేసారు.

ప్రహ్లాదాచార్య స్వామి ఆహ్వాన పలుకులు అనంతరం, వేద విన్నపముల నడుమ జ్యోతిప్రజ్వలనము గావించారు యతీశ్వరులు శ్రీ ఉ.వే. శ్రీమాన్ సముద్రాల రంగరామానుజా చార్యస్వామి స్వాగత ప్రవచనానంతరం. శ్రీమత్పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు స్వర్ణోత్సవ ప్రారంభ ప్రవచనమును అనుగ్రహించారు.

**ఉపన్యాసములు**

**1.కె.టి. రామానుజాచార్య స్వామి - నెల్లూర్**

**2.యమ్. కుల శేఖర్ ఆళ్వార్ స్వామి - హైదారాబాద్**

**3.కిడాంబి నరసింహచార్య స్వామి - హైదారాబాద్**

## 9వతేదీ సాయంత్రం శోభాయాత్ర

ఉదయపు పండిత సభల అనంతరము స్వర్ణోవాలలో భాగంగా ది.9-3-2015 మధ్యాహ్నం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్‌స్వామివార్ల పర్యవేక్షణలో శ్రీభూ సమేత శ్రీనివాస పెరమాళ్లను సీతానగరం, శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి శ్రీ విజయకీలాద్రి పర్వత పరిక్రమణగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో వేలాది మంది భక్తులు, భజన కోలాట బృందాలు పాల్గొన్నారు.

శ్రీమాన్ శ్రీహరిగారు(శ్రీవిష్ణుసహస్రనామ గోష్ఠి) కోలాట, తప్పెటగుళ్ళు, బుట్టబొమ్మలు, శ్రీ అష్టలక్ష్మీ అవతారాల బృందములను ఏర్పాటుచేసారు.

శ్రీమాన్ చక్రధర్, శ్రీమాన్ కృష్ణగార్లు కృష్ణానదిలో పెరుమాళ్ళకు నౌకా విహారాన్ని ఏర్పాటు చేసారు.

అత్యంత వైభవంగా జరిగిన ఈ శోభాయాత్రలో గుంటూరు జిల్లా కె.ఎల్.యు కాలేజీవిద్యార్థులు మరియు మందసాకు చెందిన శ్రీపాత్తాంగులు ఉత్సాహంగా పాల్గొని శ్రీశ్రీనివాస పెరుమాళ్ళ వాహనాన్ని స్వయంగా తమ భుజస్కందాలపై ఊరేగించి తమ భక్తిని చాటుకున్నారు.

శోభాయాత్రలో శ్రీశ్రీశ్రీ స్వామివారు ముందుకు సాగుతూ మార్గమంతా అటూఇటూ ఉన్న గృహాలలోని ప్రతీ ఒక్కరికీ ఔదార్యంతో ప్రసాదాన్ని, శ్రీరామానుజ రూపులను అనుగ్రహిస్తూ ముందుకు సాగారు.

కృష్ణానదిలో అలంకరించి సిద్ధంచేసిన నౌకలలోకి చేరుకుంది శోభాయాత్ర . నౌకను నది మధ్యలో నిలిపి శ్రీనివాస పెరుమాళ్ళకు ఆరాధనాధికములు నిర్వహింపచేసారు శ్రీశ్రీశ్రీ జీయర్‌స్వాములు. అనంతరం కృష్ణవేణి మాతకు నదీపూజను సమర్పించారు. స్పీడుబోటులో శ్రీశ్రీశ్రీస్వామివార్లు శ్రీనివాస పెరుమాళ్ళువేంచేసి ఉన్న నౌకకు ప్రదక్షిణగావిస్తూ హారతిని సమర్పించారు. వచ్చిన భక్తులందరిని అంచలంచలుగా బోట్లలో నదీవిహారము చేయించారు సహృదయులైన శ్రీస్వామివారు. విజయవాడ వికాసతరంగిణి సభ్యురాలైన శ్రీ దుర్గగారు నదీపూజకు కావలసిన పూజద్రవ్యాలు పట్టుచీరలు, నివేదనలను కైంకర్యముగా సమర్పించారు.

**10వతేదీ ఉదయం**

**శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసన వచనాలు.**

**1. అమరవాది వెంకట నరసింహాచార్య స్వామి - హైదారాబాద్**

**2. కళ్ళకుంట వెంకట నరసింహాచార్య స్వామి - హైదారాబాద్**

**(ఈయన1లక్ష రామానుజ సహస్రాబ్దికి ఇచ్చారు)**

**3. డా॥ కె. రాజగోపాలాచార్య స్వామి - తిరుపతి**

**4. ఓలేటి రామకృష్ణమాచార్య స్వామి - జీవా, హైదారాబాద్**

**5. పంచాంగం రామానుజాచార్య స్వామి - తెనాలి**

**6. శ్రీమాన్ రఘునాథభట్టర్ స్వామి - రాజమండ్రి**

**శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి మంగళాశాసనములు.**

**10వతేదీ మద్యాహ్నం**

**1. శ్రీమాన్ ఇ.ఎ. సింగరాచార్య స్వామి - తిరుపతి**

**2. శ్రీమాన్ కందాడై శ్రీనివాసాచార్య స్వామి - హైదారాబాద్**

**3. రామకృష్ణా మిషన్ నుండి సన్నిధానంద స్వామీజీ - సీతానగరం**

**4. శ్రీమాన్ టి.రంగాచార్య స్వామి - విజయవాడ**

**5. శ్రీమాన్ యమ్.తిరుమొజిశెయ్ ఆళ్వార్ - సీతానగరం**

**6. శ్రీమాన్ టి.కె.వి.రాఘవన్ స్వామి - హైదారాబాద్**

**11వతేదీ ఉదయం**

**శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసన ప్రవచనము.**

**1. శ్రీమాన్ ఆ.చి. పాండురంగాచార్య స్వామి - హైదారాబాద్**

**2. శ్రీమాన్ పి.టి.జి. సంపత్కుమారాచార్య స్వామి - తిరుపతి**

**3. శ్రీమాన్ సముద్రాల పురుషోత్తమాచార్య స్వామి - హైదారాబాద్**

**4. శ్రీమతి టి.కె.వి. చూడామణి - హైదారాబాద్**

**5. శ్రీమాన్ ఎ.కె. పెరుమాళ్ళాచార్య స్వామి - హైదారాబాద్**

**6. శ్రీమతి కరిమాధవి (శ్రీ భాష్యం వారి మనుమరాలు) - విశాఖపట్నం**

**7. శ్రీమాన్ సముద్రాల యాదగిరి స్వామి - మహబూబాబాద్**

**శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసన ప్రవచనము.**

**11వతేదీమద్యాహ్నం**

**1. శ్రీమాన్ విజయరాఘవన్ స్వామి (జీవా, శంషాబాద్)**

**2. శ్రీమాన్ టి.కె.వి.అయ్యంగార్ స్వామి - వరంగల్**

**3. శ్రీమాన్ శిరిశనగళ్ కృష్ణమాచార్య స్వామి - నిజామాబాద్**

**4. శ్రీమాన్ వంగల వేంకటాచార్య స్వామి - నరసాపురం**

**5. శ్రీమాన్ కోగంటి వేంకటాచార్య స్వామి - గుంటూరు**

**6. శ్రీమతి ఎస్.కె. తిరువేంగళమ్మ - విజయనగరం**

**7. శ్రీమాన్ గోవర్ధనం స్వామినాథాచార్య స్వామి - వరంగల్**

**8. శ్రీమాన్ కోదండ రామాచార్య స్వామి - ఖమ్మం**

**9. శ్రీమాన్ వృషాద్రిపతిగారు - విజయవాడ**

**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు మంగళాశాసన పూర్వక ప్రవచనము (సభలు గూర్చి ప్రవచనము).**

సాయంత్రం సామూహిక ఉపనయనాలలోభాగంగా శ్రీశ్రీశ్రీ స్వామివారు వటువులకు ఉదకశాంతి కుంభప్రోక్షణను గావించారు..

**12వతేదీఉదయం**

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి మంగళాశాసనములు

**1. శ్రీమాన్ యన్.సి. రఘునాథాచార్య స్వామి - వరంగల్**

**2. శ్రీమాన్ కె. లక్ష్మీనారాయణాచార్య స్వామి - నెల్లూరు**

**3. శ్రీమాన్ పి.ఆర్. రంగరాజన్ స్వామి - తిరుపతి**

**4. శ్రీమాన్ కందాళ రామానుజాచార్య స్వామి - హైదరాబాద్**

**5. శ్రీమాన్ ముడుంబై నరసింగరంగాచార్య స్వామి - వరంగల్**

**6. శ్రీమతి జానకి గారు - విజయనగరం**

**7. శ్రీమాన్ సముద్రాల శఠగోపాచార్య స్వామి - వరంగల్**

**8. శ్రీమాన్ భక్తవత్సలం స్వామి - ఒంగోలు**

సాధారణ వక్తలు

**కొమాండూరి రాజ్యలక్ష్మీ, వల్లిగారు, గోదాదేవి, వేల్పూరి కృష్ణమా చార్యులు.**

శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసనములు.

**బ్రహ్మోపదేశం**

నూతన వటువులకు బ్రహ్మోదేశ, సమాశ్రయణములను అనుగ్రహించారు శ్రీశ్రీశ్రీ స్వామివారు.

**12వతేదీ మధ్యాహ్నం**

**శ్రీశ్రీశ్రీ స్వామి వారు విజయకీలాద్రి పర్వత సందర్శనము.**

శ్రీశ్రీశ్రీ స్వామవారు, శ్రీమాన్ వెంకటాచార్య స్వామి, శ్రీమాన్ మధుసూధనాచార్య, ఆగమ విద్యార్థులు, స్తపతి ప్రసాద్ మరియు భక్త జనులు వెంటరాగా శ్రీవారు, శ్రీ అహోబిల జీయర్ స్వామివార్లు శ్రీవిజయకీలాద్రి పర్వతారోహణచేసి నిర్మాణములోనున్న ఆలయాలను పర్యవేక్షించి సూచనలను అందిచారు. అనంతరం విజయవల్లీ సమేత సుదర్శన పెరుమాళ్ళ బాలాలయ ప్రతిష్ఠ, బాలాలయంలో శ్రీసీతారామ చంద్రపెరుమాళ్ళ మృణ్మయమూర్తుల స్థాపన మంత్రపూర్వకంగా ప్రతిష్ఠ గావించారు.

సాధారణ వక్తలు:–

**తూవురాణిపద్మ, చక్రవర్తులచూడామణి, శాంతారామ్**

పండిత పన్యాసములు

1. **శ్రీమాన్ కిడాంబి వేంకటాచార్య స్వామి - నరసాపురం**
2. **శ్రీమాన్ ఎస్.టి.కె. రంగాచార్య స్వామి - రాజమండ్రి**
3. **శ్రీమాన్ పురిహెళ్ళ కృష్ణమాచార్య స్వామి - రాజమండ్రి**
4. **శ్రీమాన్ కళ్ళకుంట శ్రీనివాసాచార్య స్వామి - వరంగల్**
5. **శ్రీమాన్ శ్రీ భాష్యం శ్రీనివాసాచార్య స్వామి - విశాఖపట్నం**
6. **శ్రీమాన్ నల్లంధిగళ్ నరసింహాచార్య స్వామి - సికింద్రాబాద్ ('రాకా' గ్రంథావిష్కరణము)**
7. **శ్రీమాన్ గుదిమెళ్ళ మురళికృష్ణమాచార్య స్వామి - భద్రాచలం**
8. **శ్రీమాన్ కె.ఇ. స్థలశాయి - భద్రాచలం**
9. **శ్రీమాన్ గుదిమెళ్ళ కూర్మనాథ్ స్వామి - తెనాలి**
10. **శ్రీమాన్ పరాశర లక్ష్మీనరసింహ భట్టర్ స్వామి - శ్రీరంగం**

సాధారణ వక్తలు

**తూవురాణి రఘురామ్, అపర్ణ, తూవురాణి కణ్ణన్ స్వామి తదితరులు**

## స్వర్ణోత్సవ వైభవ కారకులకు మంగళాశాసనములు

స్వర్ణోత్సవ వైభవాలకు కారకులైన ఎంతో మంది వారందరికి శ్రీశ్రీశ్రీ స్వామివారు మంగళాశాసనములను అనుగ్రహించారు.

శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి ముగింపు ప్రవచనము.

## 13వతేదీ ఉదయం 'స్వర్ణోత్సవ వేడుకలు'

మహారాష్ట్ర గవర్నర్ శ్రీమాన్ విద్యాసాగర్‌రావు గారి ముఖ్య ఆతిథ్యంలో సీతానగరం, వేదవిశ్వవిద్యాలయ ప్రాంగణంలోని శ్రావణ మండపంలో వైభవంగా జరిగాయి.

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ జీయర్, శ్రీశ్రీశ్రీ త్రిదండి రామచంద్ర జీయర్, శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల జీయర్, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్‌స్వామివార్లు, శ్రీమాన్ డా॥సముద్రాల రంగరామానుజాచార్యస్వామివారు. శ్రీమాన్ ఎన్.సి.రఘునాథాచార్యస్వామివారు, శ్రీమాన్ డా॥జె.రామేశ్వరరావు గారు, శ్రీమాన్ గోకరాజు గంగరాజుగార్లు వేదికపై ఆశీస్సులు కాగా శ్రీమాన్ ప్రహ్లాదాచార్యస్వామి స్వాగత వచనాలతో సభప్రారంభమైంది. వేదవిద్యార్థులు వందేమాతరగీతాన్ని ఆలాపించారు. జ్యోతి ప్రజ్వలన నానంతరము అనంతరం శ్రీశ్రీశ్రీ స్వామివారు కార్యక్రమ విశేషాలను తెలియజేసారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్రరామానుజ జీయర్‌స్వామివారు మంగళాశాసన ప్రవచనాన్ని అనుగ్రహించారు.

గవర్నర్ శ్రీమాన్ విద్యాసాగర్‌గారిచే యతీశ్వరులకు సమ్మానాన్ని అందింపచేసారు. అనంతరం 18 సంవత్సరాలనుండి ఇంతవరకు గోపాలోపాయన పురస్కారలను అందుకున్న 7గురు పురస్కార గ్రహీతలకు శ్రీమాన్ సి.హెచ్.విద్యాసాగర్‌రావుగారిచే గౌరవ పురస్కారాన్ని అందింపజేసారు.

తదుపరి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహారాష్ట్ర గవర్నర్‌గారు తమ అనుభవాలను తెలియజేసారు. "నేను ఉన్నత పదవిలో ఉండి ఎవరికీ వంగి నమస్కరించరాదనే నియమాలకు బద్ధుడనై ఉన్నప్పటికీ శిరస్సు వంచి దాసోహము చేస్తున్నాను. దేశనాయకులుగా చెలామణి అవుతున్న మేము సకల శాస్త్రాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన మీలాంటి మహాత్ములముందు తలవంచవలసినదే. లోకాన్ని నడిపించే వారు అనుభవజ్ఞులైన మీలాంటి పండితోత్తములే. మేము నామమాత్రపు నాయకులమే. అనుభవజ్ఞుడైన డ్రైవరు నడపవలసిన కారును అనుభవరాహిత్యుడు నడిపితే ఎంతటి అనర్థమోకదా! అనుభవజ్ఞులైన మీలాంటి మహాత్ముల అడుగుజాడలలోనే ఈ సమాజం భవిత ఉన్నతంగా ఉంటుంది" అన్నారు.

అనంతరం శ్రీమాన్ గంగరాజుగారు, శ్రీమాన్ డా॥జె.రామేశ్వర రావుగార్లు ప్రసంగించారు.

జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వేదవిశ్వవిద్యాలయంలో ప్రప్రథమంగా విద్యను పూర్తిచేసుకున్న వేదపండితులైన శ్రీమాన్ గుదిమెళ్ళ మురళీకృష్ణమాచార్యస్వామి(భద్రాచలం), శ్రీమాన్ సత్యన్నారాయణా చార్యస్వామి (తిరుమల), శ్రీమాన్ ప్రహ్లాదాచార్యస్వామి (హైదరాబాద్) గార్లు తమకు వేద విద్యనందించిన ఆచార్యులైన శ్రీమాన్ వడ్లమాని వేంకటేశ్వర శతావధానిగారికి గురుదక్షిణగా బంగారు కంకణమును, ఒక లక్షరూపాయ చెక్కును తమ వేదపాఠశాలైన జీయర్ ఎడ్యుకేషనల్

ట్రస్ట్ ద్వారా గవర్నర్‌గారి చేతులమీదుగా అందించారు.

అనంతరం ఘనపాటి గారు వేదప్రాశస్త్యముపై ప్రసంగించారు. వారికి శ్రీశ్రీశ్రీస్వామివారి శ్రీహస్తముల ద్వారా సన్మానపత్రాన్ని అందించారు.

జాతీయగీతాలాపనతో స్వర్ణోత్సవవేడుకలు సుసంపన్నమయ్యాయి.

శ్రీమాన్ గవర్నర్‌గారికి వారి పరివారానికి ఆశ్రమ నిర్వాహకులు భగవన్నివేదిత ప్రసాదాన్ని తదీయారాధనగా అందించారు. అనంతరం పోలీసువారి గౌరవవందనాన్ని స్వీరించి గవర్నర్‌గారు బయలుదేరారు.

భక్తులందరికి మంగళాశాసనములును అనుగ్రహించి సాయంత్రం శ్రీస్వామివారు మేళ్ళచెర్వు బయలుదేవరారు.

మహాసిమెంట్స్ అధినేత శ్రీమాన్ డా॥ జె. రామేశ్వర్ రావుగారి ఆహ్వానం మేరకు శ్రీస్వామివారు 13, తేది సాయంత్రం 5.00 గంటలకు సీతానగరం నుండి బయల్దేరి కోదాడ సమీపంలోని మేళ్ళ చెర్వు సాయంత్రం గం॥ 6.30లకు చేరుకున్నారు. మహాసిమెంట్స్ ఆవరణలో నిర్మించిన శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామివారి 16వ, బ్రహ్మోత్సవాలు జరుగుతున్న శుభ సందర్భంగా శ్రీస్వామివారితో పాటు శ్రీఅహోబిల జీయర్ స్వామివారు, శ్రీదేవనాథ జీయర్‌స్వామివారు, శ్రీ ఉ.వే శ్రీమాన్ డా॥ ఎస్.వి. రంగరామానుజాచార్యస్వామివారు కూడా విచ్చేసారు. సాయంత్రం పెరుమాళ్ళకి హనుమద్వాహన సేవ, ఆలయ ఆవరణలోని ఆడిటోరియంలో రేపు జరుగబోయే కళ్యాణ మహోత్సవానికి పూర్వరంగంగా ఎదుర్కోలు ఉత్సవం శ్రీస్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వైభవంగా జరిగింది.

14వ, తేది తీర్థగోష్ఠి అనంతరం శ్రీస్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీకళ్యాణ వేంకటేశ్వర పెరుమాళ్ళ వివాహమహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణం అనంతరం ప్రతి సంవత్సరంవలెనే ఈ సంవత్సరం కూడా మహా సింమెంట్స్‌వారి సమర్పణలో... భక్తినివేదన సౌజన్యంతో ముంద్రించిన **మన్మథనామ** సంవత్సర క్యాలండర్‌ను శ్రీస్వామివారు తమ కరకమలముల ద్వారా లోకావిష్కృతం చేసారు. దీనిని పొందుపరిచిన సిద్ధాంతి శ్రీమాన్ సంపత్కుమార కృష్ణమాచార్య స్వామిని, దానిని అందంగా ప్రింట్‌చేసి సకాలానికి అందించిన శ్రీమాన్ గుదిమెళ్ళ రఘునాథ్‌గారిని శ్రీమాన్ జె.రామేశ్వర్‌రావు-శ్రీకుమారి దంపతులు శ్రీస్వామివారి చేత సమ్మానింపచేసారు.

సాయంత్రం 7.00 గంటలకు పెరుమాళ్ళ గరుడవాహన సేవ శ్రీస్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. పెరుమాళ్ ఫ్యాక్టరీకి విచ్చేసారు. గరుడవాహన సేవా గోష్ఠిలో శ్రీస్వామివారు మాట్లాడుతూ శ్రీమాన్ రామేశ్వర్‌రావుగారి యొక్క ఉదార స్వభావాన్ని, ఔదార్యాన్ని కొనియాడారు. సి.సి.ఎల్ వారు ప్రతి సంవత్సరం అంతర్జాతీయంగా ఇచ్చే "పరిశుభ్రత" పురస్కారం వరుసగా మహాసిమెంట్స్‌కే రావడం మాకు చాలా ఆనందంగా ఉంది అన్నారు. శ్రీమాన్ రామేశ్వర్‌రావుగా కీర్తిని ఇనుమడింప చేస్తున్న మహాసిమెంట్స్ పరివారం అందరికి మంగళాశాసనాలు కృప చేస్తున్నాం అన్నారు. అనంతరం మహాసిమెంట్స్ అధినేత శ్రీమాన్ రామేశ్వర్‌రావుగారు మాట్లాడుతూ శ్రీస్వామివారి మంగళాశాసనాలతో ఇంత ఎత్తుకు ఎదగగలిగాము. ఇదంగా వారిదే, మేము దీనికి పరిరక్షకులము మాత్రమే అని తమ హార్ధభావాన్ని వ్యక్తం చేసారు. అందరూ కూడా వారి హార్ధభావాన్ని శ్లాఘించారు. కరతాళధ్వనులతో అక్కడి వాతావరణం అంతా మారుమ్రోగిపోయింది. అనంతరం శ్రీమాన్ పాటిల్‌గారు మహాసింమెట్స్ పురోభివృద్ధికి సహకరిస్తూ చక్కని ప్రతిభను కనబర్చిన కార్మిక ఉద్యోగులను పిలువగా శ్రీస్వామివారు తమ కరకమలముల మీదుగా వారిని సమ్మానించారు. ఈ విధంగా గరుడవాహనసేవ సుసంపన్నం అయింది. అనంతరం శ్రీస్వామివారు తమ పదార్పణంతో ఫ్యాక్టరీ అంతటిని పవిత్రం చేసారు.

15వ, తేది ఉదయం తీర్థగోష్ఠి అనంతరం శ్రీమాన్ రామేశ్వర్‌రావు-శ్రీకుమారి దంపతులు వారి కుటుంబసభ్యులు శ్రీస్వామివారికి పాదపూజ చేసుకొని మంగళాశాసనాలు అందుకున్నారు. మధ్యాహ్నం శ్రీస్వామివారు మేళ్ళ చెర్వునుండి బయల్దేరి గ్రామ పరిసరాల్లో ఉన్న 55 అడుగుల హనుమద్ విగ్రహాన్ని సందర్శించి మంగళాశాసనం చేసారు. సాయంకాలం 4.00 గంటలకు శ్రీస్వామివారు శ్రీవైష్ణవ సేవాసంఘం వారి ఆహ్వానం మేరకు ఎల్.బి.నగర్, హైదరాబాద్‌లోని శ్రీవైష్ణవ సేవా సంఘం భవనానికి విచ్చేసి రాబోయే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, "మన్మథ"నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడ చేరిన శ్రీవైష్ణవ గోష్ఠికి శ్రీస్వామివారు మంగళాశాసన ప్రవచనం అనుగ్రహించారు. తదుపరి శ్రీమాన్ సి.ఐ. కోటేశ్వరరావుగారి ప్రియమిత్రులైన శ్రీమాన్ రవిచంద్ర (డి.ఐ.జి, వైజాగ్) గారి అభ్యర్ధన మేరకు వారి కుమార్తె చి॥ అచ్యుతమానస నృత్య ప్రదర్శనను వీక్షించడానికి రవీంద్రభారతికి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖామాత్యులు శ్రీమాన్ ఘంటా శ్రీనివాస్‌గారు, శ్రీమాన్ విష్ణు.ఐ.ఎ.ఎస్ గారు, కూచిపూడి నాట్యకారులు పద్మశ్రీ డా॥ ఆదినారాయణశర్మగారు, చి॥అచ్యుతమానస గురువుగారు శ్రీమాన్ కాజా వెంకట సుబ్రహ్మణ్యంగారు పాల్గొన్నారు. శ్రీస్వామివారు చి॥ అచ్యుతమానసకి మంగళాశాసనాలు కృప చేస్తూ సివిల్స్‌కి ప్రిపేర్ అవుతూ నృత్యకళమీద కూడా అమితమైన కృషి చేసి, విస్తృత ప్రచారం చేయాలనుకోవడం శ్లాఘించదగిన విషయం అన్నారు. తన కృషి 'వర్ధతాం అభివర్ధతాం' అని మంగళాశాసనం చేసి రాత్రికి జీవా ప్రాంగణం చేరుకున్నారు.

16, 17 తేది జీవాలో వేంచేసి ఉండి జెట్, జీవా మరియు శ్రీరామానుజసహస్రాబ్ది కార్యకలాపాలను పర్యవేక్షించి 18 సాయంత్రం అమెరికా బయల్దేరారు.




మూడవభాగం : దివ్యసాకేతం, జీవాప్రాంగణం, శ్రీరాముని సన్నిధిలో శ్రావణపూర్ణిమనుండి కార్తీకమాసం దాక 108రోజులు శ్రీసుందరకాండ పారాయణ

## ఇందులో ఏమేమి జరుగుతాయి?

**దీనితో పాటు ప్రతిరోజు...**

| | | |
|---|---|---|
| **మన ఆరోగ్యంకోసం** | - | **గోపూజ, అరుణపారాయణం.** |
| **వ్యాధినివారణకు** | - | **మహాసౌరపారాయణం.** |
| **సంపదలసిద్ధికి** | - | **శ్రీసూక్తహవనము.** |
| **శత్రునివారణకు** | - | **మన్యుసూక్తపారాయణం.** |
| **సత్త్వశుద్ధికి** | - | **శ్రీవిష్ణు, లక్ష్మీసహస్రనామార్చన.** |
| **సర్వదోషనివారాణకు** | - | **అష్టాక్షరీ మహామంత్రజపం.** |
| **ఉన్నత పదవిప్రాప్తికి** | - | **సుదర్శనహోమం.** |
| **శాంతికి** | - | **శ్రీభగవద్రామానుజ తిరుమంజనం,** |

## శాంతి జరిపించుకొనే కైంకర్య వివరాలు.

మొదటిభాగంలో : **పాల్గొనడానికి 68దినాలు, వారివారి గోత్రనామాలతో శాంతి పారాయణ, హోమాలు జరుగుతాయి. రూ॥ 15,000/-**

రెండవభాగం : **పుష్కరపుణ్యకాలం 12 దినాలు శాంతి పారాయణ, హోమాలు జరుగుతాయి. రూ॥ 11,000/-**

మూడవభాగం : **108 దినాలు వారివారి గోత్రనామాలతో శాంతి హవనాదులు జరుగుతాయి. రూ॥ 25,000/-**

ఒకరోజు : **తమగోత్రనామాలతో శాంతి పారాయణ హవనం జరపడానికి రూ॥ 1500/-**

ఈ పారాయణ మూడు భాగాలుగ జరుగుతుంది.

మొదటిభాగం : **68 దినాలు- 1-5-2015 నుండి 8-7-15 వరకు. దివ్యసాకేతం, జీవాప్రాంగణం, శ్రీరాముని సన్నిధిలో.**

రెండవభాగం : సార్ధత్రికోటి దేవతా సాన్నిధ్యంలో గోదావరి పుష్కరాలలో మూడుచోట్ల జరుగును.

**శ్రీరామునిసన్నిధి, భద్రాచలం** లో పుష్కర సందర్భముగా జూలై-14-15-16 బ్రహ్మయజ్ఞం, శ్రీసుందరకాండ పారాయణము

**మంచిర్యాల బ్రహ్మయజ్ఞంలో** జూలై-17నుండి21 వరకు శ్రీ సుందరకాండ పారాయణము

**రాజమహేంద్రి బ్రహ్మయజ్ఞంలో** జూలై-22నుండి 26 వరకు శ్రీసుందరకాండ పారాయణము

## వివరములకు :

**దివ్యసాకేతం - 95535 49971 72,**
**సీతానగరం - 08645 272929.**

**గమనిక : ఈ కార్యక్రమంలో పాల్గొనదల్చినవారు శాంతిసుందరం పేరిట ఈ క్రింద సూచించిన బ్యాంక్‌ద్వారా పంపవచ్చు.** Andhra Bank, A.C. No: 209710100009026, IFSC Code: ANDB0002097. **దానితో పాటు మీ గోత్రనామాలు, చిరునామా, ఫోన్ నెంబర్ జతపరచి, జీవా ఆఫీస్‌కి పంపవలసినది.**

శ్రీమతే నారాయణాయ నమః

శ్రీమతే రామానుజాయ నమః



# వికాసదర్శిని

సమగ్ర సమాచార నివేదన

**సంపాదకులు శ్రీమతి టి. అరుణ**

ప్రియ వికాసతరంగిణి రధసారధులారా!
కార్యకర్తలకు, సభ్యులకు, భక్తులకు అందరికి
శ్రీ మన్మధ నామ సంవత్సర శుభాకాంక్షలు.

జగదాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామి వారి, శ్రీశ్రీశ్రీ అహోబిల రామానుజ జియ్యర్ స్వామివారి శ్రీశ్రీశ్రీ దేవనాధ రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో స్వామివారి ఆదేశానుసారం జయనామ సంవత్సరమంతా సేవలందించిన కార్యకర్తలందరకు సెంట్రల్ కమిటి తరపున మాఅభినందనలు.

అనేక ప్రాంతాలలో మీరందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శం

హుద్ హుద్ తుపాను వలన చిన్నాభిన్న మైన విశాఖపట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నవారికి, వారిజ ఆశ్రమానికి, దేశ, విదేశాలకు చెందిన మనకార్య కర్తలు అందించిన సహకారం మరువరానిది.

మహిళా ఆరోగ్యవికాస్ ద్వారా గ్రామాలలో, పట్టణాలలో ఇతర రాష్ట్రాలలో కూడా వేలాదిమందికి వైద్యసేవలందిస్తూ అనేక మంది మహిళలకు పునర్జన్మను ప్రసాదించిన మీ సేవలు వర్ధతాం- అభివర్ధతాం

యువవికాస్, ప్రజ్ఞ, సంస్కారవికాస్ శాఖలు సమాజానికి సత్సంగాల ద్వారా ప్రత్యేక శిక్షణ తరగతులు ద్వారా సేవలందిస్తూన్నందుకు చాలా సంతోషంగా ఉంది.

దివ్య సాకేతం, జీయర్ గురుకులం, నేత్రవిద్యాలయ పాఠశాల, కళాశాల, గిరిజన, మత్స్యకార ప్రాంత పాఠశాలలకు సహకరిస్తూ సేవలందిస్తున్నారు.

విస్తృత ప్రచారం చేసి తరువాత నిర్వహించ వలసిన " శ్రీయాగాది కార్యక్రమాలను విజయవాడ, హైదారాబాద్ ప్రాంతాలలో అతి తక్కువ సమయంలో అత్యంత వైభవంగా నిర్వహించిన తీరు కార్యకర్తలుగా మీ అందరి భక్తి శ్రద్ధలను, సేవ చేయాలనే ఉత్సాహాన్ని తెలియజేస్తున్నాయి.

శ్రీశ్రీ చిన్న జీయరు స్వామివారి సన్నిధిలో వారు సంకల్పించిన కార్యక్రమాలు నిర్వహించి సేవచేయడం కంటే భాగ్యమింకేముంది? శ్రీస్వామివారు మనకి ఆదేశించిన కార్యక్రమాలు ప్రభుత్వం కూడా ఇప్పుడు అమలు చేస్తోంది.

అవయవదాన అవగాహన, ప్రాచీన ఆలయాల సంరక్షణ, తడిచెత్త, పొడిచెత్తను వేరు చేస్తూ, మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ- ఆదర్శగ్రామ సేవలకై శిక్షణ- వీటిని స్వామివారు ఏనాడో చేపట్టి అమలుచేస్తున్నారు. ఈనాడు ప్రభుత్వం స్వచ్ఛభారత్- స్మార్ట్ విలేజ్ పేరుతో అమలు చేస్తోంది. కేన్సర్ రహిత ప్రాంతంగా తయారు చేయడానికి కృషిచేస్తోంది.

ఎక్కడ ఎవరు అవయవదానం చేసి ఇంకొందరి ప్రాణాలు రక్షించినా అన్ని ప్రాంతాలవారు మనం నిర్వహించిన అవయవదాన అవగాహనయాత్రను గుర్తుచేసుకుంటున్నారు. పెద్ద, చిన్న, స్త్రీ పురష అన్నతేడాలేకుండా అందరూ "మాధవ సేవగా సర్వప్రాణి సేవే" లక్ష్యంగా సేవలందిస్తూన్నారు. ఈ మన్మథ నామ సంవత్సర ప్రారంభంలోనే శ్రీశ్రీశ్రీ స్వామివారు రెండు అద్భుతమైన కార్యక్రమాలు అనుగ్రహించారు. ఈ ఉగాది నుండి **శాంతి సుందరం** (సుందరకాండ పారాయణ) 2) **భగవద్రామానుజులవారి 998వ తిరునక్షత్రం** సందర్భంగా సంవత్సరమంతా అన్ని ప్రాంతాలలో **రామానుజ ఆరాధనోత్సవాలు** నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమాలలో అందరం పాల్గొని తరిద్దాం.

రాబోయే భగవద్రామానుజ సహస్రాబ్ది ఉత్సవాలకి సమతామూర్తి స్ఫూర్తికేంద్ర వైభవాన్ని వాడ వాడలా తెలియ జేస్తూ ముందుకు సాగుదాం. ఉభయ వేదాంతాచార్యపీఠం, జీవాజెట్,జెటస్, దివ్యసాకేతం, బదరి, మేల్కొట, తిరుపతి, శ్రీరంగం, సీతానగరం, వారిజ ఆశ్రమ సేవాసంపన్నులకు, భక్తులకు, కార్యకర్తలకు, అందరికీ ఈమన్మధనామ సంవ త్సరం ఆచార్య అనుగ్రహంతో చక్కటి సేవలందించే భాగ్యము కలగాలని ఆకాంక్షిస్తూ

సదా ఆచార్యసేవలో
రమేష్ గుప్తా.
వికాసతరంగిణి కేంద్రకమిటి.అధ్యక్షులు

**కె.పి.హెచ్.బి. కోలనీ - హైదరాబాద్**



డా. కృష్ణమాచార్యులు, విజయలక్ష్మి ప్రతిరోజు సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు కె.పి.హెచ్.బి. కోలనీలో ఉచిత హోమియో కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. ప్రజ్ఞ కార్యక్రమాలను ఆర్ఫాన్స్ హోమ్‌లో నిర్వహిస్తున్నారు.

**కరీంనగర్**

మాధవ సేవగా - సర్వప్రాణిసేవే లక్ష్యంగా వికాసతరంగిణి కార్యక్రమాలని జయనామ సంవత్సరమంతా అన్ని కార్యక్రమాలను



నిరంతరం నిర్వహించిన వారు కరీంనగర్ - వికాసతరంగిణి సభ్యులు 53 శాఖలుగా 3వేలమంది సభ్యులతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న కరీంనగర్ అందరికీ ఆదర్శం కావాలి. గీతాజ్యోతి, కృష్ణంవందే జగద్గురుం లాంటి కర్యక్రమాలలో నిర్వహించిన పశువైద్య శిబిరాలు మరచిపోలేదు. ప్రతినెల నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 21వ తేదీన చిట్టాడపల్లిలో 141 పశువులకు శ్రీమాన్ యాదకిషన్ గారు, కరీంనగర్ డైరీవారు సంయుక్తంగా వైద్య శిబిరం నిర్వహించారు. డా. చారి గారు వైద్యసేవలు అందించారు.

53వ వికాసతరంగిణి శాఖ వావిలాలపల్లి వరలక్ష్మీ నగర్‌లో నూతనంగా ఏర్పాటయింది.

సత్సంగాలు, పశువైద్యమేకాదు ఇక్కడ యువ వికాస్ కార్యకర్తలు కూడా చక్కటి సేవలు అందిస్తున్నారు. ప్రతి మంగళవారం ఆలయంను స్వచ్ఛ భారత్ కార్యక్రమాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. మొక్కలు నాటుతున్నారు. మార్చి 3వ తేది ఆంజనేయస్వామి దేవాలయం ముకరంపురంను, 10వ తేది ప్రశాంత్‌నగర్‌కోలనీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంను శుభ్రపరిచారు. అనంతరం సత్సంగం ఏర్పాటు చేసుకొని నెలలో ఏ మంగళవారం ఎక్కడ సేవలందించాలో నిర్ణయిస్తారు. సత్సంగ సభ్యులు వావిలాలపల్లిలో యతిరాజ వింశతి, భజయతి రాజ స్తోత్రం పారాయణం చేసి వ్యక్తిత్వ వికాసం కోసం సంస్కార వికాస్ కార్యక్రమాలు నిర్వ హించారు. రుద్ర వరంలో మహిళా ఆరోగ్య వికాస్ వైద్య శిబిరం నిర్వహించారు. శంషా బాద్ గోశాలకు గడ్డిని పంపిం చారు. 18 పాఠశాలలో ప్రజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



కరీంనగర్ యువవికాస్ సభ్యులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు జీయర్ గురుకులాలు అల్లంపల్లి, బీరసాయి పేటను సందర్శించారు. మార్చి 14,15 తేదీలలో శ్రీ యం. రాజేంద్రరెడ్డి, శ్రీ వేణుగోపాలాచారి అనే ఉపాధ్యా యులు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు పరీక్షలు నిర్వహించారు. 10వ తరగతి ప్రి- ఫైనల్ పరీక్షా పత్రాలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు మరింత బాగా చదువుటకు తగు సూచనలు అందజేసారు.

కరీంనగర్ వికాసతరంగిణి కార్యకర్తలు, సభ్యులు వేదభవనంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటూ పెరుమాళ్ళ అనుగ్రహాన్ని ఆచార్య మంగళశాసనములు పొందుతున్నారు.

**భద్రాచలం - ఖమ్మం జిల్లా :**



శ్రీరామచంద్ర ప్రభువు అనుగ్రహం పొందిన ప్రాంతం భద్రాచలం. వికాసతరంగిణి ఆచార్య అనుగ్రహంతో రామచంద్రుని సేవకు నోచుకున్న అపురూపమైన శాఖ. జయనామ సంవత్సరమంతా వికాసతరంగిణి సేవలు

నిర్వహిస్తూ భాగవతోత్త ములకు కూడా ప్రతి నిత్యం సేవలు అందిస్తున్నారు. శ్రీశ్రీశ్రీ స్వామివారు శ్రీమతి వనజా భాస్కర్‌గారు ఆహ్వానించగా వేంచేసి వనజా భాస్కర్‌గారు అందించిన బంగారు కిరీటాన్ని శ్రీరామునకు సమర్పించి శ్రీరామ వైభవాన్ని వివరించారు.

వికాసతరంగిణి సభ్యులు ప్రతినెల ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సేవలందిస్తున్న డా. జి.వి. సుదర్శన్, డా. జయభారతిల వైద్యశాలలను సందర్శించి వారి నూతన భవనాన్ని ప్రారంభించారు.

ఫిబ్రవరి 20వ తేది వివిధ సేవా సంస్థలతో కలసి వికాస తరంగిణి సభ్యులు ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. వికాసతరంగిణి సభ్యులు ఎస్.ఎల్. కాంతారావుగారి నేతృత్వంలో ఈ శిబిరం జరిగింది.

1 మార్చి 2015 ఆదివారం తెలంగాణా గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 480 మంది బాలికలకు డా. జయభారతి రక్త పరీక్షలు నిర్వహించి రక్త హీనత గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేసారు. ఉచితంగా మందులు అందజేసారు. వికాసతరంగిణి ప్రధాన సభ్యులు కార్యకర్తలు  ఈ కార్యక్రమంలో సేవలందించారు.

**జగ్గయ్య పేట :**

వికాసతరంగిణి కార్యకర్తలు ఫిబ్రవరి 6వ తేదీన కొన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు స్వైన్ ఫ్లూ రాకుండా ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేసారు. హైదరాబాద్‌లో నిర్వహించిన శ్రీ యాగ కార్యక్రమంలో తదీయారాధన కోసం 400 కేజీల ఉసిరి-ఆవకాయను అందజేరు. సీతానగరంలో ఆశ్రమానికి 100 కేజీల పచ్చళ్ళను అందజేసారు.

**విజయవాడ - ముత్యాలంపాడు**

కృష్ణాజిల్లా ప్రజ్ఞ సమన్వయకర్త శ్రీమతి కె. వెంకట రావమ్మగారి నేతృత్వంలో ప్రజ్ఞ కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్వచ్ఛ భారత్



కార్యక్రమంలో భాగంగా ఆలయాలు శుభ్రపరిచారు. ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించి 100 మందికి మందులు అందించారు.

జి.ఎస్.ఆర్.ఎం.సి.హెచ్. పాఠశాలలో ప్రజ్ఞ కార్యక్రమంలో భాగంగా 225 మంది చిన్నారులకు నేత్ర వైద్యశిబిరం ద్వారా ఉచిత సేవలు అందించారు.

**సిద్ధాంతం - పశ్చిమగోదావరి జిల్లా**

వయసులో పెద్దవారు - కార్యక్రమాలు నిర్వహించి అందరికి తెలియజేయండంలో మాత్రం ఉత్సాహ మున్నవారు శ్రీమాన్ వంగూరి వెంకటరామయ్యగారు. వీరు ప్రతివారం శ్రీ విష్ణుసహస్రనామ పారాయణ పురాణ ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగాలని తపనపడే వీరు మరెందరికో ఆదర్శం కావాలి.

మార్చి 7వ తేదీ ఫాల్గుణ మాసం ఉత్తర నక్షత్రం సందర్భంగా యం. కాంతారావుగారి గృహంలో వెంకట రామయ్యగారు లక్ష్మీ నారాయణ కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రాజమండ్రి**

శ్రీమతి పద్మావతి రామానుజమ్‌గారు ప్రజ్ఞ శిక్షణ తరగతుల నిర్వహిస్తూ మాడ్యూల్ వన్ ప్రజ్ఞ సిలబస్‌పై పరీక్షలు రూపొందించారు. శ్రీమాన&




యం. విజయ శ్రీనివాస్, శ్రీమతి మైథిలి ప్రసాద్ చౌదరి పరీక్షలు క్రమ పద్ధతిలో నిర్వహించారు. ప్రజ్ఞ నిర్వాహకులు శ్రీమతి జగదీశ్వరి, రామలక్ష్మి, సునీలా రామచంద్రగారు కార్యక్రమాన్ని నిర్వహించారు. హాల్ టిక్కెట్స్ ఇచ్చి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరచిన వారికి సర్టిఫికెట్లను అందజేసారు.

**విశాఖపట్టణం :**

శాఖపట్టణంలో వారిజ ఆశ్రమంలో యువవికాస్ సభ్యుల సమావేశం జరిగింది. ఫిబ్రవరి 12 ఉదయం ప్రారంభ మైన ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీమాన్ భవానీ ప్రసాద్‌గారు, సెంట్రల్



కమిటి సంస్కార వికాస్ సమన్వయకర్త శ్రీమతి అరుణగారు, జిల్లా వికాసతరంగిణి అధ్యక్షులు శ్రీ పి.ఎస్.ఎన్. రాజుగారి పర్య వేక్షణంలో కార్యక్రమం జరిగింది. 60మంది సభ్యులు పాల్గొన్నారు. విశ్రాంత అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమానికి  వచ్చారు. మా సమయాన్ని కూడా యువతను ప్రోత్సహించడానికి ఉపయోగిస్తామని తెలియజేసారు. యువ వికాస్ కన్వీనర్ రఘు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సెంట్రల్ జైల్‌లో ప్రతి సంవత్సరం ఖైదీలు శ్రీ వేంకటేశ్వర శరణాగతి దీక్షలు స్వీకరిస్తున్నారు. వారందరికోసం వికాస తరంగిణి సభ్యులు శ్రీమతి దేవి, ప్రసాద్ దంపతులు శ్రీ కృష్ణ విగ్రహం అందజేసారు. ప్రతి వారం భజన నిర్వహించుకుంటున్నారు. ఇది చూసి జైలు సిబ్బంది చాలా సంతోషించారు.

విశాఖపట్టణం మర్రిపాలెం ప్రాంతంలో శ్రీమతి పద్మగారు 100 మంది భక్తులతో సుందరకాండ పారాయణ 6 రోజులు నిర్వహించారు.

శ్రీరామ పట్టాభిషేకం అనంతరం తదీయారాధన నిర్వహించారు.

సంస్కారవికాస్ సమన్వయకర్త శ్రీమతి లతగారు ప్రతి వారం సత్సంగం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సంస్కార వికాస్ సమన్వయకర్తగా బాధ్యతలు తీసుకున్న ఆమె వారి అనుభవాలను భక్తులకు ఇలా వివరించారు " ఈ భూమి మీద మానవులుగా పుట్టడం మన అదృష్టం. భగవంతునికి సేవ చేయాలి. అందరి లోపల, అంతటా భగవంతుని దర్శించాలి. సమాజ రూపంలో ఉన్న భగవంతునికి సేవ చేయాలి అని చెప్పి మంచి బాటలో నడిపిస్తున్న ఆచార్యులు లభించడం మన అదృష్టం. "సత్సంగం" వలన ఎన్నో ఉపయోగాలున్నాయి. ఉదాహరణకి సత్సంగం నిర్వహించిన తరువాత



నాలో చాలా మార్పు వచ్చింది. అందరిలో మాట్లాడాలంటే చాలా భయం వేసేది. కాని సత్సంగంలో మాట్లాడడం ప్రారంభించినప్పటి నుండి భయం పోయింది. శ్రీరామాయణం, భాగవతంలో మంచి విషయాలు అందరికీ చెప్పగల్గుతున్నాను. మన పూర్వులు మనకి అందించిన ఆధ్యాత్మిక సంపదని అందరికి పంచడానికి మన మంతా ధైర్యంగా మాట్లాడాలి. ప్రతివాడలో, వీధిలో సత్సంగం నిర్వహించాలి'' అంటూ నూతన సత్సంగాలను ప్రారంభిస్తున్న లతగారి శ్రద్ధ, భక్తి ఉత్సాహం అందరికీ ఆదర్శం కావాలి.

**విజయనగరం :**

జయనామసంవత్సరమంతా ప్రతి నెల వికాస తరంగిణి కార్యకర్తలు మహిళా ఆరోగ్య వికాస్ ద్వారా చక్కటి సేవలు అందిం చారు. మహిళా ఆరోగ్యవికాస్ సమన్వయకర్త శ్రీమతి శకుంతలగారు, వారి బృందంతో కలసి జిల్లాలో చక్కటి సేవలు అందిస్తున్నారు. వీరి సేవలను జిల్లాలో అనేక సేవా సంఘాలు గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు శకుంతల గార్ని సన్మానించాయి.'వివేకానంద స్ఫూర్తి కేంద్రం' నిర్వాహకులు డా. శ్రీరామమూర్తి గారు ఆమెను సన్మానించ డమే కాదు వారి హాస్పిటల్ ద్వారా డాక్టర్‌ని, నర్సులను మహిళా ఆరోగ్య వికాస్ సేవలకు పంపిస్తామని తెలియజేసారు. బాలాజీ వాకర్స్ క్లబ్ వారు శ్రీమతి శకుంతలగారిని సన్మానించారు. బాలాజీ నగర్ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి మేకా అనంతలక్ష్మి మన కార్యాలయంలో మహిళా ఆరోగ్యవికాస్ జరిగే విధానం చూసి కార్యకర్తలను అభినందించారు. మహిళా దినోత్సవం సందర్భంగా వికాసతరంగిణి కార్యకర్తలు అనంతలక్ష్మిగారిని సన్మానించారు. వికాసతరంగిణి అధ్యక్షులు శ్రీ సత్యనారాయణగారు, కార్యదర్శి శ్రీ సింహాచలం నాయుడు, సంస్కార వికాస్ కన్వీనర్ శ్రీమతి లక్ష్మి, ఆరోగ్య వికాస్ కన్వీనర్ శ్రీమతి శకుంతల, యువ వికాస్ కన్వీనర్ శ్రీమాన్ పద్మనాభం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు పోటీలు నిర్వహించి గెలు పొందినవారికి బహుమతులు అందజేసారు. కొండవెలగాడ గ్రామంలో జరిగిన మహిళా దినోత్సవానికి శ్రీ మేకా కాశి కారు, యువవికాస్ కన్వీనర్ పద్మనాభం, శ్రీమతి అరుణ గారు హాజరైనారు. ఈ కార్యక్రమంలో అనేక గ్రామాలలో యువతను సేవాదళ్‌గా తయారు చేస్తూ స్ఫూర్తినందిస్తున్న సత్యసాయి సేవాసమితి కన్వీనర్ శ్రీమతి ధర్మావతిగార్ని వికాసతరంగిణి యువ వికాస్ తరపున సన్మానించారు.

సంస్కార వికాస్ : పట్టణ సమన్వయకర్త శ్రీమాన్ ఇవటూరి నారాయణశర్మగారు అనేక ప్రాంతాలలో సత్సంగాలు నిర్వహిస్తున్నారు. భీమ్‌సింగి, ఉడాకోలనీ, సన్నపుబట్టి వీధి, వివేకానంద కోలనీ, నెల్లమర్ల మిమ్స్ కాలేజ్ మొదలైన ప్రాంతాలలో సత్సంగాలు నిర్వహిస్తూ సంస్కార తరంగిణి పుస్తకంలో ఉన్న కథలను, రామాయణం, భారతంలో కథలను వివరిస్తూ భజనలు చేయిస్తూ ప్రతి నెలలో 5 రోజులు వికాసతరంగిణి సత్సంగాలు నిర్వహిస్తున్నారు. రామానుజ సహస్రాబ్ది సందర్భంగా అన్ని ప్రాంతాల వారికి భగవద్రామానుజ చరి త్రను తెలియజేస్తున్నారు. దాసన్నపేట, అలకనందకోలనీ, బొబ్బాది పేట, నరవ ప్రాంతాలలో సత్సంగాలు నిర్వహిస్తున్నారు.

వికాసతరంగిణి కార్యాలయంలో ప్రతి ఆదివారం ఉదయం 5 గంట నుండి బి.పి., సుగర్, రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. శ్రీనివాస సేవా సంఘం సౌజన్యంతో వికాస్ తరంగిణి కార్యకర్తలు ఫిబ్రవరి నెలలో 200 మందికి పైగా ఈ పరీక్షలు చేయించారు.

విజయనగరంలో అతి ప్రాచీన చరిత్ర కలిగిన ఆలయాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో పూల్‌బాగ్ కోలనీ వ్యాసనారాయణ మెట్ట ఒకటి. అక్కడ వికాసతరంగిణి మార్చి 5న సహస్ర కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించింది. వ్యాసులవారు ప్రతిష్ఠించిన విగ్రహాలు ఈ కొండమీద ఉన్నాయిగాని ఆరాధన లేదు. శ్రీశ్రీశ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామివారు వేంచేసి అక్కడున్న నారాయణుడికి, లక్ష్మీ దేవికి మంగళాశాసనం చేసారు. సింహాచలం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వోర్త సీతారామాచార్యులవారు అహోబిల జీయరు స్వామి వారు చెప్పగా వ్యాసనారాయణమెట్టకు విచ్చేసి ఆలయంలో ఉన్న మూర్తి వామన మూర్తిగా తెలియజేసారు. అక్కడ చేయవలసిన పద్ధతులను ఆలయ ఇ.ఓ. శ్రీమాన్ నగేష్‌గారికి, రామతీర్థం రమణగారికి తెలియజేసారు.

**శ్రీకాకుళం - ఆముదాలవలస**

ఆముదాలవలస వికాసతరంగిణి సభ్యులు సరుబుజ్జిలి మండలం షళంత్రి (కొత్తపేట ) జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. "ఆధ్యాత్మిక, నైతిక విలువలతోపాటు సేవా




కార్యక్రమాలు వికాస తరంగిణి కార్యకర్తలు నిర్వహిస్తున్నారు" అంటూ రాగోలు జెమ్స్ హాస్పిటల్ వైద్య బృందం అభినందించారు 407 మంది ఉచిత వైద్య సేవలు అందుకున్నారు. జెడ్పీటిసి సభ్యులు సూర్య నారాయణ, శ్రీకాకుళం జిల్లా సమన్వయకర్త చక్రవర్తి, కార్యదర్శి సంజీవరావు, దన్నాన శ్రీరామమూర్తి, వెంకట రమణ, పుల్లయ్య, రమణ, జనార్ధన్, తిరుపతిరావు, వెంకటరత్నం నాయుడు, చిన్నబాబు, డా. ప్రదీప్ సేవలు అందించారు.

# మహిళా ఆరోగ్యవికాస్

శ్రీమతి మాధవీరవీంద్ర- విజయవాడ
9346405010,



15.02.2015 తేదీన గుంటూరు జిల్లా బొప్పూడి గ్రామంలోని జెట్.పి స్కూలు నందు బొప్పూడి యూత్ శ్రీమాన్ రవిగారు మిత్రబృందం ఏర్పాటుచేసి ఉచిత మహిళా వైద్యశిబిరంలో 153 మంది హాజరుకాగా 132 మంది వి.ఐ.ఎ పరీక్ష నిర్వహించడమైనది. ఇందులో నుండీ 15 మందికి రెండవ పరీక్ష నిర్వహించవలసి ఉండగా ఇద్దరికి క్రయోట్రీట్‌మెంట్ ఇవ్వటమైనది. ఈ శిబిరాన్ని ప్రకాశంజిల్లా ఆరోగ్యవికాస్ సమన్వయకర్త శ్రీమతి మాధవిగారు, శ్రీమతి శ్యామలగారు, శ్రీమతి మాధవీలతగారు తమ సహాయ సహకారాలను అందించారు. శ్రీమాన్ రవిగారి మిత్రబృందం ఈ శిబిరాన్ని ఏర్పాటుచేయటయే కాకుండా, శిబిరానికి అవసరమైన పరికరాలను ఉచితంగా అందించటం అభినందనీయం. శ్రీస్వామివారి ద్వారా జరిగే శిబిరాల గురించి ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీమాన్ శ్రీనివాస్‌గారు వివరాలను అడిగి తెలుసుకొని, శ్రీస్వామివారి ఆశయాన్ని మహిళలందరికీ చేరేలా చక్కటి వార్తను ప్రచురించారు. ఈ శిబిరాన్ని కేంద్ర సమన్వయకర్త శ్రీమతి మాధవీరవీంద్రగారు వారి టీమ్‌తో కలసి నిర్వహించారు.

19.02.2015 తేదీన నల్గొండ ఆరోగ్యవికాస్ సమన్వయకర్త శ్రీమతి సుజాతగారు, శ్రీమతి పద్మగారు ఏర్పాటుచేసిన ఉచిత మహిళా వైద్య శిబిరానికి 102 మంది హాజరుకాగా 53 మందికి వి.ఐ.ఎ పరీక్ష నిర్వహించటమైనది. 6 గురికి ఇతర పరీక్షలు నిర్వహించవలసి ఉండగా ఇందులో నుండీ ఇద్దరికి ఆపరేషన్ తప్పనిసరి అని డాక్టర్లు నిర్ధారించారు. ఈ శిబిరంలో ఆ గ్రామానికి సంబంధించిన సర్పంచ్ తను పరీక్ష చేయించుకొని మిగిలిన మహిళలందరినీ ఉత్సాహపరిచారు. ఈ శిబిరానికి నల్గొండ ఆరోగ్యవికాస్ సభ్యులు, మిర్యాలగూడ వారు, మల్లేపల్లి ఆరోగ్యవికాస్ కార్యకర్తలు మరియు విజయవాడ ఆరోగ్యవికాస్ కార్యకర్తల సమన్వయంతో చక్కగా నిర్వంచారు. నల్గొండజిల్లా సమన్వయకర్త శ్రీమతి జానకిగారు మరియు వికాస తరంగిణి పెద్దలైన శ్రీమాన్ రంగారావుగారు మొదలైన పెద్దలందరూ ఎంతో శ్రద్ధతో ఈ శిబిరాన్ని నిర్వహించడానికి కావలసిన ఏర్పాట్లను చేశారు. ఈ శిబిరాన్ని శ్రీమతి మాధవీరవీంద్రగారు దగ్గరుండి నిర్వహించారు.

22.02.2015 తేదీన విశాఖపట్నం సమన్వయకర్త శ్రీమతి శిరీషగారు, విజయనగరం ఆరోగ్యవికాస్ సమన్వయకర్త శ్రీమతి శకుంతలగారి పూర్తి సహాయ సహకారాలతో విశాఖలోని మధురవాడలో ఏర్పాటు చేసిన ఉచిత మహిళా వైద్య శిబిరంలో 70 మంది పాల్గొనగా 45 మందికి, డా॥ భవానీగారు మరియు డా॥ అంజలిగారు వి.ఐ.ఎ



పరీక్షను నిర్వహించారు. 25 మందికి రెండవసారి వి.ఐ.ఎ పరీక్ష నిర్వహించవలసి ఉండగా, 16 మంది కార్యకర్తలు తమ సహాయ సహకారాలను అందించారు.

24.02.2015 నుండి 28.02.2015 వరకు ముంబైలోని బాలాజీ కమిటీ శ్రీమాన్ స్వామిగారు, శ్రీమాన్ కృపేంద్రగారు ఏర్పాటుచేసిన ఉచిత మహిళా వైద్య శిబిరం మరియు శిక్షణా శిబిరంలో 6 గురు కార్యకర్తలు శిక్షణ తీసుకోవటం జరిగింది. రెండు రోజులపాటు జరిగిన చికిత్సా శిబిరంలో 132 మంది పాల్గొనగా 67 మందికి వి.ఐ.ఎ పరీక్ష నిర్వహించటమైనది. 6 గురికి తదుపరి పరీక్ష నిర్వహించి ఉండగా ఈ బాధ్యతను ముంబై ఆరోగ్యవికాస్ సమన్వయకర్త శ్రీమతి ఉజ్వలగారు తమ టీమ్‌తో కలసి చక్కగా నిర్వహించారు. శ్రీమతి సుజాతగారు కార్యకర్తగా రావటమే కాకుండా వారి అమ్మాయిని తీసుకురావటం, యూత్ విభాగంలో భాగంగా శ్రావణి రెండురోజులపాటు కంప్యూటర్‌ద్వారా రికార్డ్ చేసి, చక్కని సంహకారాన్ని అందించింది. ఉజ్వలతోపాటు, శ్రీమతి సుజాతగారు, శ్రీమతి జ్యోతిగారు, స్వప్న మరియు హేమలతగారు ఒక టీమ్‌గా చక్కటి సహకారాన్ని అందించారు. ముంబైలో పోయిన సంవత్సరం జరిగిని శిబిరంలో పాల్గొని ఉత్సాహం ఉన్నవారందరూ మళ్ళీసంవత్సరానికి ఒక టీమ్‌గా తయారవటం అభినందనీయం.

వికాస తరంగిణి లేని చోట ముంబైలో మొట్టమొదట ఆరోగ్యవికాస్ ప్రారంభం కావటానికి, ఇక్కడ శిబిరాన్ని ఏర్పాటు చేయటానికి కారకులు మన శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామివారు.



శ్రీస్వామివారి ప్రోత్సాహం, సహాయ సహకారాల వలననే ముంబైలో ఇంత కార్యక్రమం రూపుదిద్దుకోవడమే కాకుండా, ఈ టీమ్‌కి కావలసిన “కల్పోస్కోప్ (Colposcope)”ని శ్రీస్వామివారు సభాముఖంగా తెలియపరచి పిల్లలు, పెద్దలు అన్న తేడా లేకుండా అందరి ద్వారా దానికి కావలసిన మూలధనాన్ని ఏర్పాటు చేశారు. పసిపిల్లలు సైతం ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవటం అభినందనీయం. ఇంతమంచి కార్యక్రమాన్ని ప్రోత్సహించి, ప్రారంభం కావడానికి కారుకులైన శ్రీస్వామివారికి ఆరోగ్యవికాస్ అనేక దాసోహములను తెలుపుతోంది.

01.03.2015 తేదీన విజయనగరం ఆరోగ్యవికాస్ సమన్వయకర్త శ్రీమతి శకుంతలగారు బాడంగి మండలం, మల్లంపేటలో ఏర్పాటుచేసిన ఉచిత మహిళా వైద్య శిబిరంలో 150 మంది పాల్గొనగా, 35 మందికి

వి.ఐ.ఎ పరీక్ష శ్రీమతి డా॥ పి. రాజ్యలక్ష్మిగారు నిర్వహించారు. ఇందులో నుండి ఇద్దరికి బయాప్సీ చేయవలసిందిగా డా॥ రాజ్యలక్ష్మిగారు సూచించారు. మరొక 9 మందికి రెండవ వి.ఐ.ఎ చేయవలసిన ఉండగా, బాపు ట్రస్ట్ సభ్యులు ఈ శిబిరానికి కావలసిన ఏర్పాట్లను అందించారు. ఈ శిబిరానికి శ్రీమతి విజయగారు మరియు ఇతర ఆరోగ్యవికాస్ కార్యకర్తలు తమ సహాయ సహకారాలను అందించారు.

07.03.2015 తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా (08.03.2015) సూర్యాపేట ఆరోగ్యవికాస్‌వారు శ్రీమాన్ వేణుస్వామివారి ఆధ్వర్యంలో, దివ్య నర్సింగ్ హోమ్‌లో ఏర్పాటు చేసిన ఉచిత మహిళావైద్య శిబిరానికి 116 మందికి మహిళలు పాల్గొనగా, డా॥ శారదారమణగారు 107 మందికి వి.ఐ.ఎ పరీక్ష నిర్వహించారు. ఇందులో నుండి 38 మందికి రెండవసారి వి.ఐ.ఎ పరీక్ష చేయవలసినదిగా డా॥శారదగారు సూచించారు. ఈ పరీక్షలన్నీ డా॥ శారదగారు తనే దగ్గరుండి నిర్వహిస్తాననటమే కాకుండా సూర్యాపేట ఆరోగ్యవికాస్ వారికి ఒక కాల్పోస్కోప్‌ని, ఇటు హస్పటల్‌కు,



అటు ఆరోగ్యవికాస్ వారికి ఉపయోగపడేటట్లు ఇస్తామని మాట ఇచ్చారు. శ్రీమాన్ ఎం.సత్యనారాయణగారు ఆరోగ్యవికాస్‌కు కావలసిన అన్ని సదుపాయాలను సమకూర్చారు. మహిళాదినోత్సవం సందర్భంగా శ్రీమతి మంజులగారి నేతృత్వంలో వికాస తరంగిణి పెద్దలు అందరుకలసి డా॥ శారదారమణగారిని మరియు కేంద్ర ఆరోగ్యవికాస్ సమన్వయకర్త అయిన శ్రీమతి కె. మాధవీరవీంద్రగారిని, వారి టీమ్‌ని చక్కగా సన్మానించారు. శ్రీమాన్ వేణుస్వామివారు మాట్లాడుతూ సన్మానం అంటే దాని వెనుక ఎంత బాధ్యత ఉందో గుర్తుచేశారు. సూర్యాపేట ఆరోగ్యవికాస్ వారు శిబిరాన్ని నిర్వహించటమే కాకుండా, రెండవసారి పరీక్షలు నిర్వహించవలసిన వారందరికీ ఎంతో శ్రద్ధతో ఆ ఖర్చును కూడా వారే పెట్టుకుని నిర్వహించటం అభినందనీయం.

08.03.2015 తేదీన శ్రీమతి రుక్మిణిగారి నిర్వహణలో కృష్ణాజిల్లా, పెదపూడిలో సాయికోమల్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఉచిత మహిళా వైద్య శిబిరంలో 55 మందికి వి.ఐ.ఎ పరీక్ష డా॥ వి. శ్రీలతగారు మరియు శ్రీమతి ఉషాగారు నిర్వహించారు. 16 మందికి తదుపరి పరీక్షలు నిర్వహించవలసి ఉండగా 12 మంది ఆరోగ్యవికాస్ కార్యకర్తలు తమ సహకారాన్ని అందించారు.



10.03.2015 తేదీ నుండి రెండురోజులపాటు పండిత మహాసభలను పురస్కరించుకొని సీతానగరం ఆశ్రమంలో ఏర్పాటుచేసిన ఉచిత మహిళా వైద్య శిబిరానికి 92 మంది హాజరుకాగా 84 మందికి వి.ఐ.ఎ పరీక్ష నిర్వహించారు. డా॥ లక్ష్మీదేవిగారు వి.ఐ.ఎ పరీక్ష నిర్వహించటమే కాకుండా రెండవ పరీక్ష చేయవలసిన వారందరికీ తన నర్సింగ్‌హోమ్‌లో ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరాన్ని కేంద్రసమన్వయ కర్త శ్రీమతి మాధవీరవీంద్రగారు తమ టీమ్ సహకారంతో నిర్వహించారు.

15.03.2015 తేదీన శ్రీమతి మాధవీరవీంద్రగారి నిర్వహణలో మిర్యాలగూడ, శెట్టిపాలెంలోని గవర్నమెంట్ స్కూల్‌నందు నల్గొండ జిల్లా సమన్వయకర్త శ్రీమతి జానకిగారు ఏర్పాటుచేసిన ఉచిత మహిళా వైద్య శిబిరంలో 112 మంది మహిళలు పాల్గొనగా 64 మందికి వి.ఐ.ఎ పరీక్ష నిర్వహించటమైనది. 8 మందికి తదుపరి పరీక్షలు నిర్వహించవలసి ఉండగా ఈ శిబిరానికి డా॥ నాగేందర్‌గారు తమ సహకారాన్ని అందించటమే కాకుండా రెండవ పరీక్ష చేయవలసిన వారందరికీ ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరానికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించిన డా॥ గౌరీ వేంకటేశ్వర్లు–శోభ దంపతుల కుమారుడు డా॥ పవన్‌కుమార్–హసంతి దంపతులు ఆర్థోపెడిక్ విభాగంలో 200 మందికిపైగా ఉచితంగా సేవలు అందించటమే కాకుండా శ్రీస్వామివారి ద్వారా జరిగే శిబిరాలను చూసి చాలా అభినందించారు. తమవంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఆ గ్రామ జెట్.పి.టి.సి అయిన పద్మరమేష్, సర్పంచ్ శ్రీనివాస్‌లు ఈ గ్రామంలో శిబిరం ఏర్పాటుకు కావలసిన సహకారమందించారు. ఈ శిబిరానికి నల్గొండ ఆరోగ్యవికాస్ వారు, మల్లేపల్లి మరియు మిర్యాలగూడ ఆరోగ్యవికాస్ కార్యకర్తలు సమష్టిగా తమ సహకారాన్ని అందించారు.

18.03.2015 తేదీన హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి రామాలయంలో శ్రీమతి ఉషాకాంతిగారి నిర్వహణలో డా॥ విశ్వతేజగారు ఏర్పాటుచేసిన ఉచిత మహిళావైద్య శిబిరంలో 138 మంది మహిళలు హాజరుకాగా 67 మందికి వి.ఐ.ఎ పరీక్షను నిర్వహించటమైనది. 12 మందికి తదుపరి పరీక్షలు నిర్వహించవలసి ఉంది. ఈ శిబిరానికి కేంద్ర సమన్వయకర్త శ్రీమతి మాధవీరవీంద్రగారు వారిటీమ్‌తో కలసి సహకారాన్ని అందించారు. ఈ శిబిరానికి సేవలందించిన డా॥ తులసీఉష గారు మాట్లాడుతూ ఇలాంటి సేవలు అందించటం శ్రీస్వామివారు తనకిచ్చిన అవకాశంగా భావించారు. అవకాశం ఉన్నంతవరకూ తన సేవలను అందిస్తానన్నారు. శ్రీమతి ఉషారాణిగారు, వసుంధరగారు, కవితగారు, ఈశ్వరాబాయ్‌గారు, మనోరత్‌కళ గారు ఈ శిబిరానికి కావలసిన సహకారాన్ని అందించారు. డా॥ విశ్వతేజగారు, డా॥ తులసీ ఉషగారు కార్యక్రమాలకు క్రొత్తగా పరిచయమైనప్పటికీ సేవచేయటమే భాగ్యంగా భావించారు. సేవ చేయాలనుకునే వారికి సేవాదృక్పథం తప్ప పదవులతో, పేర్లతో పనిలేదని వారు నిరూపించారు. మంచి కార్యక్రమానికి ఎప్పుడూ శ్రీస్వామివారి మంగళాశాసనాలు తోడుంటాయి అనడానికి వీరి శిబిరమే ఒక ఉదాహరణ.



# పరమపదవార్తలు



కృష్ణాజిల్లా-గుడివాడ వాస్తవ్యులు శ్రీమతి **అన్నపూర్ణమ్మగారు** తేది 21.11.2013 పరమపదాన్ని అలంకరించారు. వీరి సంవత్సరీక సందర్భంగా భక్తినివేదనకి కైంకర్యం సమర్పించారు.



హైదరాబాద్-చందానగర్ వాస్తవ్యులు శ్రీమతి **బి.కళావతిగారు** తేది.18.01.2015 పరమపదాన్ని అలంకరించారు. వీరు పెద్దజీయర్ స్వామి వారికి సన్నిహితులై వారిని ఆచార్య నిష్ఠతో సేవించి అనేక కార్యక్రమాలలోను పాల్గొన్నారు. గోపాలచార్య స్వామి వారు, కవిగారు, అణ్ణంగరా చార్యస్వామి వార్లను సేవించి ఉజ్జీవించారు. వీరికి పరమపదంలో నిత్య కైంకర్యం లభించాలని ఆచార్యులు మంగళాశాసనాలు అనుగ్రహించారు.



ఆదిలాబాద్‌జిల్లా, హాజీపూర్ గ్రామవాస్తవ్యులు శ్రీమతి **యలగందు కమల** రామానుజదాసి 5.2.2015వ తేదీన పరమపదాన్ని అలంకరించారు. వీరు శ్రీస్వామివారి వద్దనే సమాశ్రయణాలను పొందినారు. వీరికి పరమపదనాథుని పద సన్నిధిలో నిత్యకైంకర్యం ప్రాప్తించాలని శ్రీస్వామివారు అనేక మంగళా శాసనాలు అందించారు.



విశాఖజిల్లా, అనకాపల్లి వాస్తవ్యులు, శ్రీపెద్ద జీయర్ స్వామివారి శిష్యులు శ్రీమతి **తాటికొండ మంగతాయారమ్మ** గారు. ది.25.12.2014న ఆచార్య తిరువడికి చేరినారు. పరమపదంలో కైంకర్యం లభించాలని ఆచార్యులు మంగళాశాసనాలు అనుగ్రహించారు



**నున్న సత్యనారాయణ గుప్తా**గారు వారి తల్లితండ్రులు **నున్న గోపాలక్రిష్ణ** గారు, **నున్న రత్నమాంబ**గార్ల స్మృత్యర్థం భక్తినివేదనకు కైంకర్యం సమర్పించారు.



హైదరాబాద్ నారాయణగూడ వాస్తవ్యులు శ్రీమాన్ **గాదె సూర్యప్రకాష్‌గారు** తేది.29.01.2015 పరమపదాన్ని అలంకరించారు. వీరు స్వామివారు నిర్వహించు అనేక కార్యక్రమాల్లో పాల్గొని ఇహలోకంలో తరించారు. పరమపదంలో కైంకర్యం లభించాలని ఆచార్యులు అనేక మంగళాశాసనాలు అనుగ్రహించారు



విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీమాన్ **ఎం. ఎ. గోపాల్‌గారు** ది. 8.2.2015న పరమపదాన్ని అలంకరించినారు. వీరు సదాచార సంపత్తికలవారు. వీరికి పరమపదంలో శాశ్వత కైంకర్యం లభించాలని ఆచార్యులు మంగళాశాసనాలు అనుగ్రహించారు



తూర్పు గోదావరిజిల్లా, ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామవాస్తవ్యులు శ్రీమాన్ కునాధరాజు రంగరాజుగారి సతీమణి శ్రీమతి **కునాధరాజు రాజ్యలక్ష్మిగారు,** ది.17-11-2014వ తేదిన ఆచార్య తిరువడిని చేరినారు. వీరు శ్రీశ్రీశ్రీ చిన్నజీయరు స్వామివారి వద్ద సమాశ్రయణాలు పొందియున్నారు. వీరికి పరమపదంలో నిత్య కైంకర్యం లభించాలని ఆచార్యులు మంగళాశాసనాలు అనుగ్రహించారు.



గుంటూరుజిల్లా, అత్తోటవాస్తవ్యులు శ్రీమాన్ పోలిశెట్టి గంగయ్యగారి సతీమణి శ్రీమతి **అంకమ్మగారు** 31.10.2014న పరమపదాన్ని అలంకరించారు. వీరు తిరుమల శ్రీవారి కైంకర్యం చేస్తూ, ఇహలోక వైకుంఠమైన శ్రీనివాసుని సన్నిధిలోనే పరమపదాన్ని పొందారు. వీరికి శ్రీస్వామివారు మంగళాశాసనాలు అనుగ్రహించారు.



కృష్ణాజిల్లా, గుడివాడ వాస్తవ్యులు పరమపదవాసులు శ్రీమాన్ కోగంటి బాపనయ్యగారి సతీమణి శ్రీమతి **శకుంతలాదేవిగారు** 26.9.2014న పరమపదాన్ని అలంకరించారు. వీరికి పరమాత్మ పదసన్నిధిలో నిత్యకైంకర్యం లభించాలని శ్రీస్వామివారు మంగళాశాసనాలు అనుగ్రహించారు.



కరీంనగర్‌జిల్లా, ఆర్నకొండవాస్తవ్యులు శ్రీమాన్ **దామెర ప్రతాపరెడ్డిగారు** 1.1.2015 (వైకుంఠ ఏకాదశి)న పరమపదాన్ని అలంకరించారు. వీరు గత 26సం॥లుగా శ్రీస్వామివారు నిర్వహించు అనేక కార్యక్రమాలలో తమవంతు సేవలందించి ముఖ్యకార్యకర్త. వీరికి శ్రీస్వామివారు మంగళాశాసనాలు అనుగ్రహించారు.

# మెదడుకి మేత!

భగవద్బంధువులారా! జిజ్ఞాసతో మీరంతా చదువుతూ ఆదరిస్తున్న 'భక్తినివేదన'లో మీకోసం ఈ శీర్షిక! **ఈ పత్రికలోని వ్యాసాలనుండే మీకు ప్రశ్నలిస్తున్నాం!** అయినా మరొక్కసారి జ్ఞాపకం చేసుకోవడం మనస్సుకి ఆనందమని మెదడుకీ చిన్నమేత! అన్నీ సరిగా వ్రాస్తే ఆకర్షణీయ బహుమతులు! ప్రతినెల 15వ తేదీలోపు మాకందిన సమాధానాలని మాత్రమే పరిశీలిస్తాం! ఆ పై దాటివచ్చినవి పరిశీలించము. దీనిపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు ఉండవు. శ్రద్ధతో మీరు పంపిన **మార్చి నెల సమాధానాలందాయి.** విజేత పేరు క్రింద ప్రకటించాము. బహుమతులు పంపిస్తాం! *గతనెల సమాధానాలు 23వ పేజీలో కలవు.*

**ప్రశ్నలు** **సమాధానాలు**

1. కాలం ఎవరి స్వరూపం?
2. కళ్యాణ శ్రీనివాస మందిరం ఎక్కడ ఉంది?
3. 'త్వదాశ్రితానాం' అనే శ్లోకం ఎక్కడిది?
4. 'పది' అంటే ఏమిటి?
5. కృష్ణునికి ధారకము ఏది?
6. 'అమ్మా మన్ను తినంగ' ఇత్యాది పద్యంలో సంభాషణం ఎవరిది?
7. భట్లరువారితో సంభాషించిన ఆచార్యులు ఎవరు?
8. భగవత్కటాక్ష సాధనకు భక్తి ప్రపత్తులు సాధనములా కావా?
9. సంపూర్ణ చంద్ర గ్రహణం ఎప్పుడు?
10. శ్రీరామాయణం దేనిని ప్రతిపాదిస్తున్నది?
11. 'మాఅన్' అంటే ఎవ్వరు?
12. జగన్నాథ పండితుని స్తోత్రం ఏది?
13. నాగులాపురం ఆలయం ఎత్తు ఎంత?
14. మాయాకేసరిగా ఎవ్వరిని భావింతురు?
15. ద్రౌపదికి-సహదేవునికి కలిగిన పుత్రుడు?
16. మనలోని ప్రాణస్ఫురణాన్ని ప్రేరించేవాడెవడు?
17. పాపనాశనం, ఆకాశగంగలతో పాటు స్వామికి ఏ తీర్థాన్ని వినియోగిస్తారు?

సరియైన సమాధానాలు వ్రాసినవారు. యం. జైహింద్ - హైదరాబాద్, చారుగుండ్ల దీప్తి - ఖమ్మం, శారద - ఆముదాలవలస, యం.కె.వి. భాస్కరాచారి - హైదరాబాద్, కె.వి.ఎస్. రంగా - హైదరాబాద్, ఆండాళమ్మ - ద్వారకాతిరుమల, నూలి పద్మలత - పెనుగొండ.

శతాధికంగా పంపిన మెదడుకు మేత సమాధానాలలో లాటరీ ద్వారా విజేతల పేర్లు:

నూలి పద్మలత, W/o ఎన్.వి.ఆర్. సూర్యనారాయణ, ఇం.నెం. 30-29, చెరుకువాడ, పెనుగొండ.

చారుగుండ్ల దీప్తి, ఇం.నెం.9-11/105, కమాన్‌బజార్, వేంకటేశ్వరస్వామి గుడివద్ద, ఖమ్మం.

మీ చిరునామా
.......................................................
.......................................................
.......................................................
.......................................................

*సూచన:* సమాధానాలు ఈ పత్రంలోనే నింపి, 15వ తేదీలోపు అందేట్టు ఈ క్రింది చిరునామాకి పంపగలరు.

భక్తినివేదన సీతానగరం-522 501, తాడేపల్లి పోస్ట్, గుంటూరు జిల్లా. ఆంధ్రప్రదేశ్. 08645 272929